సోమవారం
28 జనవరి
2019

పేజీలు 12
సంపుటి 1, సంచిక 309

www.vijayakranthinews.com

విజయక్రాంతి

సచిత్ర సకుటుంబ దినపత్రిక

హైదరాబాద్ | PUBLISHED SIMULTANEOUSLY FROM HYDERABAD, NIZAMABAD, KHAMMAM | VIJAYAKRANTHINEWS | రూ. 3.00



అభినవ సీత 10

హామీలు నెరవేర్చని నేతలకు..

గుణపాఠం తప్పదు

- ప్రజలు బాగా బుద్ధి చెబుతారు
- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సంచలన వ్యాఖ్యలు



విజయక్రాంతి, న్యూఢిల్లీ: కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చని నేతలకు ప్రజలు గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు. లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఆయన చేసిన వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయి. ఆదివారం ఓ కార్యక్రమంలో పాల్గొన్న నితిన్ గడ్కరీ మాట్లాడుతూ.. ' తమకు కలలు కల్పించే నాయకులను ప్రజలు ఎంతో ఆదరిస్తారు. అయితే వాటిని నెరవేర్చని పక్షంలో వారికి తమ తడాఖా చూపిస్తారు. అందుకే అమలు చేసే హామీలనే ఇవ్వాలి. నెరవేర్చలేని ఎలాంటి వాగ్దానాలు నేను చేయను. నేను చేయగలిగిందే చెబుతాను.' అని ఆయన అన్నారు. గత ఏడాది కూడా నితిన్ గడ్కరీ ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. 'బీజేపీలోని కొందరు తక్కువ మాట్లాడితే మంచిది. ముఖ్యంగా మీడియా ముందు మాట్లాడే రాజకీయ నేతలు ఎంత తక్కువ మాట్లాడితే అంత మేలు' అంటూ తమ పార్టీ నేతలకు చురకలు వేశారు. అంతేకాదు.. 2014 ఎన్నికలప్పుడు బీజేపీ ఉద్దేశపూర్వకంగానే తప్పుడు హామీలు (తరువాయి 4లో)

'కలాంశాట్' గర్వకారణం

- ఉన్నత శిఖరాలను యువత అధిరోహించాలి
- మన్ కీ బాత్‌లో ప్రధాని మోదీ
- 29న పరీక్షలపై విద్యార్థులతో చర్చ



విజయక్రాంతి, ఢిల్లీ: దేశ ప్రజలు గర్వించే రీతిలో యువత ప్రతిభ చూపుతోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. అంతరిక్షంలో పరిశోధనలు చేసే స్థాయికి యువకులు చేరుకున్నారని ఆయన ప్రశంసించారు. మన దేశ విద్యార్థులు అంతరిక్షానికి ఉపగ్రహాలు పంపే స్థాయికి చేరుకోవడం మనకు గర్వకారణమన్నారు. మనం గర్వించే విధంగా 'కలాం శాట్'ను మన విద్యార్థులే ప్రారంభించారని మోదీ తెలిపారు. ఈస్థాయికి చేరుకున్న యువతను మనం మరింత ప్రోత్సహించాలన్నారు. ఇంతకంటే ఉన్నత శిఖరాలకు యువత చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఆదివారం 'మన్ కీ బాత్' 52వ ఎపిసోడ్‌లో ప్రధాని మోదీ దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ముందుగా ఆయన నేతాజీ సుభాష్ చంద్ర బోస్, ఇటీవల శివైక్యం పొందిన శివకుమార స్వామికి నివాళులర్పించారు. స్వాతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించిన సుభాష్ చంద్ర బోస్‌ను ఆయన ప్రస్తుతించారు. యువతకు స్ఫూర్తి కల్గించారని, అటువంటి మహనీయుడు మన దేశంలో జన్మించడం ప్రజల అదృష్టమన్నారు.

ఇటీవల శివైక్యం పొందిన స్వామి శివకుమార సమాజానికి చేసిన సేవలను మోదీ గుర్తు చేసుకున్నారు. బసవేశ్వర స్వామి భక్తుడైన స్వామి తన జీవిత కాలంలో సమాజం కోసమే జీవించారని తెలిపారు. బలహీన వర్గాలకు ఉచితంగా విద్య, వైద్యం అందించారని, వారి ఆర్థిక సమస్యలను తీర్చారని చెప్పారు. అనేకసార్లు తనకు స్వామీజీ ఆశీస్సులు తీసుకునే అవకాశం కలిగిందని ప్రధాని పేర్కొన్నారు. 2007లో శివకుమార స్వామీజీ శత జయంతి ఉత్సవాలకు నాటి రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాంతో కలిసి తూమకూరులో ఆయనను దర్శించుకున్నానని గుర్తుచేసుకున్నారు. ఆ రోజును ఎన్నటికీ మర్చిపోలేనని, స్వామి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

'మన్ కీ బాత్'.. రాజకీయ ఉపన్యాసాలకు కాదు

'మన్ కీ బాత్' కార్యక్రమం ఏర్పాటు చేసింది రాజకీయ ఉపన్యాసాలు ఇవ్వడానికి కాదని మోదీ అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతినెల మీతో (దేశ ప్రజలు) కొద్దిసేపు మాట్లాడే అదృష్టం కలిగిందన్నారు. ప్రతి నెలా ఈ కార్యక్రమాన్ని వినే వారి సంఖ్య పెరుగుతోందని మోదీ చెప్పారు. అన్ని మాధ్యమాల కంటే రేడియో మాధ్యమం ప్రభావవంతంగా పనిచేస్తుందనేది తన నమ్మకమన్నారు. ఇంటర్‌నెట్ కొన్ని పట్టణ ప్రాంతాలు, కొన్ని గ్రామాల వరకే పరిమితంగా ఉందని, అదే రేడియో అయితే మారుమూల పల్లెల్లో కూడా విస్తరించిందని మోదీ అన్నారు. మన్‌కీ బాత్‌ను వింటున్న వారిలో అనేకమంది ఫోన్లు, ఈమెయిళ్లు, సందేశాల ద్వారా తనకు సలహాలు, సూచనలు అందిస్తున్నారని ఆయన తెలిపారు. దేశ యువత ఓటు హక్కు వినియోగించుకోవాలని మోదీ పిలుపునిచ్చారు. ఇందుకోసం అర్హత కలిగిన వారందరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా భారత ఎన్నికల కమిషన్‌పై మోదీ ప్రశంసలు కురిపించారు. దేశ ప్రజాస్వామ్యాన్ని ఎన్నికల కమిషన్ బలోపేతం చేస్తోందన్నారు.

29న పరీక్షా పే చర్చా

పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ నెల 29న పరీక్షా పే చర్చా కార్యక్రమం ద్వారా విద్యార్థులతో నేరుగా మాట్లాడనున్నట్లు మోదీ తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా పరీక్షలను ఎదుర్కొనే అంశంపై ప్రధాని చర్చించనున్నారు.

4న కుంభమేళాలో..

ప్రియాంక పుణ్యస్నానం!

- ఆపై రాజకీయ అరంగేట్రం



న్యూఢిల్లీ: కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ సోదరి ప్రియాంక ప్రత్యక్ష రాజకీయ ప్రవేశానికి ముహూర్తం ఖరారైంది. ఫిబ్రవరి 4న మౌని అమావాస్య సందర్భంగా రాహుల్, ప్రియాంక కుంభమేళాలో పాల్గొని పవిత్ర పుణ్య స్నానాలు ఆచరిస్తారని విశ్వసనీయ వర్గాల సమాచారం. అదే రోజు ఆమె తూర్పు ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించనున్నారు. అనంతరం సోదరుడు రాహుల్‌తో కలిసి లక్నోలో మీడియా సమావేశంలో పాల్గొంటారు. ఒకవేళ ఫిబ్రవరి 4వ తేదీన వీలుకాకుంటే 10వ తేదీన వసంత పంచమి రోజు కుంభమేళాకు వెళతారని, ఆ రోజున ప్రియాంక బాధ్యతలు చేపడతారని సమాచారం. కాగా వీరిద్దరు గంగ, యమున, అంతర్వాహిని సరస్వతీ సంగమంలో పవిత్ర స్నానాలు చేయనుండటం ఇదే ప్రథమం. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్‌లో కీలకంగా వ్యవహరించేందుకు సోదరి ప్రియాంకకు రాహుల్ ఇటీవల బాధ్యతలు అప్పగిస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. హిందుత్వ భావనపై కాంగ్రెస్ పార్టీ మెతక వైఖరి అవలంబిస్తోందనే అపవాదును తొలగించుకునేందుకే రాహుల్, ప్రియాంక కుంభమేళాలో పుణ్యస్నానం ఆచరించాలన్న నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కాగా 2001లో అప్పటి కాంగ్రెస్ అధినేత్రి, రాహుల్ తల్లి సోనియా గాంధీ కుంభమేళాలో పాల్గొని పవిత్ర గంగా నదిలో పుణ్యస్నానమాచరించారు. అయితే ప్రస్తుతం అమెరికాలో ఉన్న ప్రియాంక ఈ నెలాఖరుకు ఢిల్లీకి తిరిగిరానున్నారు. ఆమెకు యూపీతో పాటు దేశ వ్యాప్త ప్రచార బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందని తెలుస్తోంది.

31 నుంచి పార్లమెంటు

సమావేశాలు

- ఫిబ్రవరి 1న ఓటాన్ అకౌంట్ బడ్జెట్



విజయక్రాంతి, హైదరాబాద్: పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల ఈనెల 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు సమావేశాలు జరగనున్నాయి. ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వానికి ఇవే చివరి పార్లమెంటు సమావేశాలు కానున్నాయి. ఫిబ్రవరి 1వ తేదీన ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు.

పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఈనెల 30న అఖిలపక్ష సమావేశం నిర్వహించనున్నట్లు రాజ్యసభ ఛైర్మన్ వెంకయ్యనాయుడు తెలిపారు. కేంద్ర ఆర్థికశాఖ మంత్రి అరుణ్‌జైట్లీ అనారోగ్యంతో అమెరికాలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో తాత్కాలికంగా ఆ శాఖ బాధ్యతలను కేంద్ర మంత్రి పీయూష్ గోయాల్ అప్పగించారు. ఫిబ్రవరి 1న పీయూష్ గోయల్ లోకసభలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు.

తెలుగుతేజానికి పద్మశ్రీ

- టీకొట్టు డబ్బులతో సేవ
- నిరుపేదలకు విద్యాదానం
- అవసరార్థులకు రక్తదానం
- నాలుగు దశాబ్దాల ప్రకాశరావు జీవితం ఆదర్శప్రాయం



విజయక్రాంతి, హైదరాబాద్: జీవితంలో ఎదురయ్యే సంఘటనల నుంచి కొంత మంది లక్ష్యాలను నిర్దేశించుకుంటారు. మరి కొందరు జరిగిన సంఘటనలను మరిచిపోయి తమదైన జీవితాన్ని యధావిధిగా సాగిస్తారు. లక్ష్యాన్ని నిర్దేశించుకునే వారు అలాంటి సంఘటనలు జరగడానికి కారణాలను అన్వేషిస్తారు. బాధాకరమైన సంఘటనలకు మూలాలను వెతికి తాము కోలుకున్నాక అలాంటి పరిస్థితుల్లో ఉన్న వారిని ఆదుకోవడానికి కార్యాచరణ మొదలు పెడతారు. తాము ఎంచుకున్న లక్ష్యం ఎంత దూరమైనా, ఎంత సంక్లిష్టమైనా, ఎంత కాలమైనా ముందుకెళ్తారు. అలాంటి వారిలో ప్రకాశరావు ఒకరు. దశాబ్దాలుగా ఆయన సాగించిన సేవా ప్రయాణాన్ని కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీని బహుకరించి సత్కరించింది. ఈ నేపథ్యంలో ఆదర్శప్రాయుడు, మార్గదర్శకుడు, సేవా తత్పరుడు ప్రకాశ్‌రావు గురించి ప్రత్యేక కథనమినిది. నేటి తరానికి స్ఫూర్తిదాయకం ప్రకాశరావు జీవితం.

ప్రకాశరావు నేపథ్యం

పకాశరావు ముత్తాత దేవర పల్లి అప్పాలస్వామి. 1888 ప్రాంతంలో కుటుంబంతో నడుచుకుంటూ తూర్పు దేశ యాత్ర ప్రారంభించారు. చివరకు వాళ్ల ఒరిస్సా కటక్ సమీపంలో ఉన్న ఒక ప్రాంతంలో మకాం వేశారు. ప్రస్తుతం ఆ ప్రాంతం తెలంగపెంటగా మారింది. తాత మంచి వంటగాడు కావడంతో బ్రిటిష్ వాళ్ల దగ్గిర కొలువు కుదిరాడు. బెంగాల్ అస్సాం తిరిగి చివరకు తెలంగపెంట కే వచ్చాడు. ప్రకాశరావు తండ్రి కృష్ణ మూర్తి రెండో ప్రపంచ యుద్ధకాంలో సైన్యంలో బర్మాలో పని చేసి తిరిగొచ్చాడు. కొద్ది రోజులు ఒక ప్రయివేటు కంపెనీలో అర్క్ వెల్డర్ గా పనిచేశాడు. 1960లో టీ స్టాల్ తెరిచాడు. అయితే తండ్రి చనిపోవడంతో ప్రకాశ్ రావు చదువు మానేసి టీస్టాల్ బాధ్యత తీసుకున్నాడు.

జీవిత గమనాన్ని నిర్దేశించిన సంఘటన

నలభై సంవత్సరాల క్రితం ఆసుపత్రిలో చికిత్స కోసం చేరిన ఆయనకు శస్త్రచికిత్స తప్పనిసరి అని వైద్యులు నిర్ణయించారు.

శస్త్రచికిత్స సమయంలో అత్యవసరంగా రక్తం అవసరమైంది. ఆ సమయంలో ఒక అపరిచితుడు చేసిన రక్తదానంతో ప్రకాశరావు ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడ్డారు. ఇలాంటి పరిస్థితి చాలా మందిలో ఎదురౌతూనే ఉంటుంది. ఆసుపత్రి నుంచి బయటికి వచ్చాక అంతకు ముందు మాదిరిగానే జీవితాన్ని కొనసాగిస్తుంటారు. అయితే ప్రకాశరావు అందరిలా కాకుండా తాను బ్రతకడానికి అపరిచుతుడు ఇచ్చిన రక్తదానం ఏ విధంగా తనకు సహాయపడింతో అదే విధంగా తాను ఇతరులకు రక్తదానం చేయాలనుకున్నారు.

అలుపెరగని రక్తదాత

నాటి నుండి 210 సార్లు రక్తదానం, 17 సార్లు ప్లేట్‌లెట్స్ దానం చేశారు. ఆయన (తరువాయి 4లో)

రిటైర్మెంట్ 61కి పెంపు

- రాష్ట్ర ఉద్యోగులకు శుభవార్త
- ఏప్రిల్ ఒకటి నుంచి అమలు
- త్వరలోనే ప్రభుత్వ నిర్ణయం



విజయక్రాంతి, హైదరాబాద్: రాష్ట్రంలో ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు పెంపు పై రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.ఉద్యోగుల పదవీవిరమణ వయసును 61 సంవత్సరాలకు పెంచుతామని ఎన్నికల సందర్భం గా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి అమలులోకి వచ్చే అవకాశం ఉండటం తో దినికి సంబంధించిన మార్గ దర్శకాలను రూపొందిచటంలో అధికారులు నిమగ్నమై ఉన్నారు. రెండో సారి అధికారంలోనికి వచ్చిన వెంటనే దీనిపై నిర్ణయం తీసుకోని జనవరి ఒకటవ తేదీనుంచి అమలు చేస్తారని ఉద్యోగులు భావించినా కొత్త ఆర్థిక సంవత్సరం నుంచి అమలు చేయాలని సూత్రప్రాయంగా నిర్ణయించినట్లు విశ్వసనీయంగా తెలిసింది.ఉద్యోగులకు ఈ పథకాన్ని వర్తింపచెయ్యటానికి రెండు ప్రతిపాదనలు చర్చకు వస్తున్నాయి. ప్రస్తుతం అమలులో ఉన్న 58సంవత్సరాల పదవి విరమణ వయసును 61 సంవత్సరాలు గా పొడిగించటం కాగా సర్వీసు కాలాన్ని 33 సంవత్సరాలుగా పరిగణించటం అనే ప్రతిపాదన వచ్చినట్లు తెలిసింది. అయితే 33 సంవత్సరాల సర్వీసు పూర్తి అయినవారిని రిటైర్ చేసే ప్రతిపాదనను ఉద్యోగ సంఘాలు వ్యతిరేకిస్తుండటంతో 61 సంవత్సరాలు పొడిగింపునకే ముఖ్యమంత్రి మొగ్గు చూపుతున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.రాష్ట్రంలో పూర్తి స్థాయి మంత్రివర్గం ఏర్పాటు అయిన వెంటనే ఈ అంశంపై విధాన నిర్ణయం తీసుకుంటారని ఉన్నతాధికారి ఒకరు తెలియచేసారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థిని దృష్టిలో పెట్టుకొని కూడా ఈ నిర్ణయాన్ని త్వరగా అమలు చేసే వీలుందని ఉద్యోగ సంఘాల నాయుకులు అభిప్రాయపడుతున్నారు.మార్చి నెల అంతానికి రాష్ట్రంలో సుమారు వెయ్యి మంది ఉద్యోగులు పదవీ విరమణ చేస్తున్నారని, వీరందరికి ప్రభుత్వ నుంచి వివిధ అలవెన్సుల కింద సుమారు 300 కోట్ల రూపాయలను చెల్లించాల్సి ఉందని,అదే జూన్ నెల వరకు అయితే సుమారు ఆరు వేలమంది రిటైరు అవుతారని వారందరికీ చెల్లించాల్సిన మొత్తం సుమారు రెండువేల కోట్ల రూపాయల వరకూ ఉంటుందని ప్రస్తుతం ఉన్న,ఆర్థిక పరిస్థితి తో పాటు ఎన్నికల మేనిఫెస్టో లో ప్రకటించిన ఇతర హామీలను అమలు చెయ్యటానికి నిధులు కేటాయించాల్సి ఉన్నందున ఏప్రిల్ మొదటి తేదీనుంచి ఉద్యోగుల పదవి విరమణ వయస్సును పెంచటం మేలని ఆర్థిక శాఖ అధికారులు అభిప్రాయం పడినట్లు తెలిసింది. అదేవిధంగా ఏప్రిల్ నుంచి అమలు చేయటంవల్ల ఖాజా నా పై పడే ఆర్థిక భారం కేవలం 60 కోట్ల రూపాయల వరకూ ఉంటుందని అధికారులు సూచినట్లు తెలిసింది.

న్యాయ సలహా కోరిన సర్కార్

ఉద్యోగుల పదవీవిరమణ వయస్సు పెంపును 61 సంవత్సరాలకు పెంచే అంశంపై (తరువాయి 4లో)

దిమాక్ ఖరాబ్



వర్షాలతో అతలాకుతలం

- హైదరాబాద్‌లో రోడ్లు జలమయం
- తడిసిన ధాన్యం
- ఆందోళనలో రైతాంగం

విజయక్రాంతి, హైదరాబాద్: మహారాష్ట్రలో ఏర్పడిన ఉపరితల ద్రోణి ప్రభావంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. శనివారం రాత్రి నుంచి రాష్ట్రంలో అక్కడక్కడ వర్షాలు కురిశాయి. చిరుజల్లుల నుంచి భారీ వర్షాలు కూడా పడ్డాయి. మరో 24 గంటల పాటు అక్కడక్కడా (తరువాయి 4లో)





సీబీఐ అధికారిపై

బదిలీ వేటు

- చందా కొచ్చర్‌పై ఎఫ్ఐఆర్ నమోదు ఫలితం 4

నేడు దక్షిణాది రాష్ట్రాల

కిసాన్ కాంగ్రెస్ సదస్సు

- ఎం.కోదండరెడ్డి

విజయక్రాంతి, హైదరాబాద్: దక్షిణాది రాష్ట్రాల కిసాన్ కాంగ్రెస్ సదస్సు ఈ నెల 29న గాంధీభవన్ ఆవరణలో జరగనుందని కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షులు కోదండరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు అన్వేశ్ రెడ్డిలు తెలిపారు. గాంధీభవన్‌లో ఆదివారం జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ, సదస్సులో దేశంలో వ్యవసాయ సంక్షోభం, రైతు ఆత్మహత్యల నేపథ్యంలో వ్యవసాయ అభివృద్ధి, రైతు సంక్షేమం విషయంలో అనుసరించాల్సిన అంశాలపైన కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తు వ్యవసాయ విధానాలపైన చర్చిస్తామన్నారు. దేశంలోని వ్యవసాయ సంక్షోభం, రైతు ఆత్మహత్యలపై సుధీర్ఘంగా చర్చించడం జరుగుతుందని, ఒక రోజు మొత్తం జరిగే ఈ సదస్సులో వ్యవసాయ అభివృద్ధి, రైతు సంక్షేమానికి తీసుకోవాల్సిన అంశాలపై ప్రతిపాదనలు, వ్యవసాయ నిపుణులతో చర్చలు ఉంటాయని వారు వివరించారు. సదస్సుకు ఏఐసీసీ కిసాన్ కాంగ్రెస్ ఛైర్మన్ నానా పటోలేతోపాటు కర్ణాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్, పాండిచ్చేరి, తమిళనాడు రాష్ట్రాల కిసాన్ కాంగ్రెస్ ప్రనిధులు పెద్ద ఎత్తున హాజరు అవుతారని వివరించారు. ఈ సదస్సులో కాంగ్రెస్ పార్టీ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో తీసుకోవాల్సిన వ్యవసాయ విధానాలు, ప్రతిపాదనలపై కూడా చర్చ ఉంటుందని తెలిపారు. టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఏపీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డిలతోపాటు కార్య నిర్వాహక అధ్యక్షులు, ఎం.ఎల్.ఏలు, ఎం.ఎల్.సిలు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొంటారని వారు తెలిపారు.






శుభోదయం

ఓం శ్రీ గురుభ్యోనమః

శ్రీ విళంబి నామ సంవత్సరం
ఉత్తరాయణం
హేమంత ఋతువు
పుష్య మాసం

సూర్యోదయం	: ఉ. 06:49	యోగం	: శూల 07:41
సూర్యాస్తమయం	: సా. 06:09	కరణం	: కౌలవ 14:29 తైతుల 26:29
పక్షము	: కృష్ణ పక్షం	రాహుకాలం	: ఉ. 8:16, 09:40
తిథి	: అష్టమి 14:29	యమగండం	: ఉ. 11:04, 12:29
నక్షత్రం	: స్వాతి 14:28	వర్జ్యం	: సా. 08:15, 09:54
		అమృతకాలం	: ఉ. 06:10, 07:49



సూక్తి సుధ

భగవంతుడు విగ్రహాల్లో ఉండడు. మీ భావాలే భగవత్ స్వరూపం. మీ మనసే దేవాలయం

–చాణక్యుడు

ఆర్యభటుడు 2

వేద విజ్ఞానం

ఆర్యభటుడు – 2 బెరూనీ కంటే ముందు కాలాలనాటి వాడని ఇంతకు ముందు పేర్కొన్నబడింది.

భాగం-86

పృథుస్వామి

పృథూదకుడు ఒక ఖగోళశాస్త్ర గ్రంథానికి గ్రంథకర్త అని, ఆ గ్రంథం పేరు తనకు తెలియదని బెరూని పేర్కొన్నాడు. దీనిని బట్టి, పృథూదకస్వామి రాసిన వ్యాఖ్యాన గ్రంథాలు బెరూనీ కాలంలో, కనీసం సింధు ప్రాంతంలో, ప్రసిద్ధిలో లేవని తెలుస్తోంది. కుసుమ పురానికి చెందిన ఆర్యభటుని గ్రంథం నుండి బెరూనీ ఒక వచనాన్ని ఉదహరించాడు. దాని ప్రకారం, ఉజ్జయినికి కురుక్షేత్రానికి మధ్య దూరం 120 యోజనాలు అనే విషయాన్ని పృథూదకుడు తీసుకున్నాడని చెప్పడం జరిగింది. ఇద్దరు ఆర్యభటుల గ్రంథాలలోను పృథూదక స్వామి పేరు ప్రస్తావించబడకపోవడం వల్ల, ఈ వచనం ఆర్యభట గ్రంథంపై వచ్చిన ఒకానొక వ్యాఖ్యాన గ్రంథం నుండి గ్రహించినట్లు భావించవలసి వస్తుంది. వ్యాఖ్యానాలలోని విషయం మూలగ్రంథానికి చెందినదిగా బెరూని నమ్మినట్లు తెలుస్తోంది. ఈ వ్యాఖ్యానం బెరూనికి పూర్వమే ఉండేది. పృథూదకస్వామి ఆ వ్యాఖ్యానానికి ముందు కాలంలో ఉన్నట్లు, ఇతడు శక.850 నుండి 900 మధ్యకాలానికి చెందినవాడని తెలుస్తోంది.

భటోత్పలుడు

భటోత్పలుని రచనలను ఇంతకు ముందు పుటలలో చెప్పిన గ్రంథాల కంటే, అదనంగా మరికొన్ని గ్రంథాలను బెరూని పేర్కొన్నాడు. అవి 'రాహున్నరకరణం', 'కరణపాతం' బృహన్మానసంపై వ్యాఖ్యానం. ఈ కరణ గ్రంథాల పేర్లు ఆసక్తికరంగా కనిపిస్తున్నాయి. రెండు కరణ గ్రంథాలు ఒకరిచేతనే సామాన్యంగా సంకలనం చేయబడవు. ఈ విషయంలో అల్‌బెరూని తప్పుగా అర్థం చేసుకొని ఉంటాడు. ఉత్పలుడు "శ్రూధవ" అనే పేరుతో మరో గ్రంథాన్ని సంకలనం చేసినట్లు బెరూని రాశాడు. ఈ గ్రంథం యొక్క పేరులో ఏదో తప్పు ఉన్నట్లు అనిపిస్తోంది. వీటి ఆధారంగా కాలగణన వివరాలను పేర్కొన్నాడు. ఈ గ్రంథాలలోని విషయాలను గూర్చి బెరూని కొంత తెలియచేశాడు. దీనిని బట్టి ఆ గ్రంథాలు శకున శాస్త్రానికి, జాతక భాగానికి చెందిన విషయాలను చర్చించి ఉండవచ్చని తెలుస్తోంది.

విజయానంది – కరణతిలకం (శక.888)

బెరూనీ అందించిన వివరాలను బట్టి, విజయానంది అనే పేరుగల ఒక వ్యాఖ్యానకర్త వారణాసిలో నివాసం ఉండేవాడని, ఇతను 'కరణ తిలకం' అనే గ్రంథాన్ని రాసినట్లు తెలుస్తోంది. ఈ గ్రంథంలో ఇచ్చిన అహర్గణ సాధన పద్ధతులను, మధ్యగ్రహసాధన, గ్రహణ సాధనలో సూర్య చంద్ర బింబాలు, మహాపాత గణన పద్ధతులను బెరూని తెలియచేశాడు. గ్రహలాఘవంలో వివరించిన విషయాల వంటివే ఈ గ్రంథంలో కూడా ఉన్నాయి. గ్రహ గణితం శక.888కి చూపబడింది. ఇందులోని అహర్గణ సాధన పులిశ సిద్ధాంత పద్ధతిని పోలి ఉందని డా.సేహరామ్ పేర్కొన్నాడు. ధనిష్ఠ, ఉత్తరాభాద్ర నక్షత్రాలు సూర్యునికి సమీపంలో ఉన్నా అవి అస్తమించవని విజయానంది చెప్పడం జరిగింది. అఫ్రేచ్ కేటలాగులో ఈ గ్రంథం గురించిన ప్రస్తావన లేదు. దీన్నిబట్టి ఇది ఎక్కడా లభించడం లేదని తెలుస్తోంది. వరాహమిహిరుడు పేర్కొన్న విజయానంది ఈ విజయానందికంటే చాలా ప్రాచీనుడని తెలుస్తోంది.

–డా॥ రేమెళ్ల అవధానులు

పవిత్రతలన్నింటిలోనూ ధన పవిత్రత శ్రేష్ఠం



చాణక్యం

శ్లో॥ వాచః శౌచం చ మనసః శౌచమింద్రియ నిగ్రహః।
సర్వభూతే దయా శౌచం ఏతచ్ఛౌచం పరార్థినామ్॥

వాక్కు పవిత్రంగా, మనస్సు శుద్ధిగా, ఇంద్రియాలను వశంనందు ఉంచుకొని, సర్వ ప్రాణులపై దయను కలిగి ఉండటం ధనం యొక్క పవిత్రత ఇదియే. పరోపకారులకు లేక మోక్షం కోరువానికి శుద్ధిలేకున్నా పవిత్రతమగునని చాణుక్యుడు ఈ విధంగా చెప్పుతున్నాడు. కర్మ చేయటంలో అతి ముఖ్యమైనది వాక్ కర్మ. ఈ కర్మ ద్వారా కొన్ని జీవితాలను నిలబెట్టవచ్చు, పడదోయవచ్చు. ఏదైనా జబ్బు చేస్తే ఆ జబ్బుకు కారణం తెలుసుకుని ఔషధంతో నయం చేయవచ్చు. మాటలతో మనసికంగా బాధపడే వారి మానసిక దుర్బలత నయం చేయటం అంత తేలికైన విషయం కాదు. అందుకే ఏదైన మాట అనే ముందు చాలా జాగ్రత్తగా, నోటిని అదుపులో పెట్టుకొని మాట్లాడాలి అంటారు పెద్దలు. మనస్సు శుద్ధిగా ఉన్నప్పుడు వాడ వాక్ ఎదుటివారిని నొప్పించదు. ఇంద్రియాలను తన ఆధీనంలో ఉండాలే గాని, ఇంద్రియాలకు లొంగితే తన జీవితం తన చేతిలో ఉండదు సరికదా మరలా మరలా జన్మలు తీసుకుంటూనే ఉండాలి.

బ్రహ్మచర్యం తపః క్షాంతి ర్మధుమాంసస్య వర్జనమ్।
మర్యాదాయాం స్థితిశ్చైవ శమః శౌచస్యలక్షణమ్॥

బ్రహ్మచర్యం, తపస్సు, క్షమ, మద్యమాంసాలను విడుచుట, మర్యాదగా ఉండుట, మనస్సును వశంనందుంచుకొనుట, ఇవన్ని శౌచం (పవిత్రత) లక్షణాలు, వ్యాసమహర్షి అందులోనే శుద్ధిని అయిదు విధాలుగాను, అందులో మనస్సు శుద్ధి, వాక్ శుద్ధి వివరించిరి..

మనఃశౌచం కర్మశౌచం కులశౌచం చ భారత।
శరీర శౌచం వాక్ శౌచం శౌచం పంచవిధం స్మృతమ్॥

మనశ్శుద్ధి, కర్మశుద్ధి, కులశుద్ధి, శరీరశుద్ధి, వాక్‌శుద్ధి అను ఈ అయిదు శుద్ధిగా చెప్పబడుచున్నవి, అక్కడే

పంచస్వేతేషు శౌచేషు హృదిశౌచం విశిష్యతే।
హృదయస్యతు శౌచేన స్వర్గం గచ్ఛన్తి మానవాః॥

ఈ అయిదు శుద్ధులలో హృదయశుద్ధి సర్వశ్రేష్టమైనది. మనస్సు యొక్క పవిత్రతవల్ల మానవులు స్వర్గాన్ని(సుఖమును) పొందుతారని. అర్థం యొక్క పవిత్రతను గూర్చి సర్వోత్తమంగా మనుమహర్షి పేర్కొన్నారు. పవిత్రతలన్నింటిలో మానవులకు కలియైనది ధనం. ఈ ధనం కోసం విచక్షణా రహితంగా ఏమి చేయటానికైన వెనకాడరు. ఈ విధంగా ధనపవిత్రతను బ్రహ్మపట్టినున్నాడు. ధన సంబంధంలో పవిత్రంగా ఉన్నవో అన్యాయంగా నితరుల ధనం తీసికొనడు అదియే పవిత్రం, మట్టితో తోమి నీళ్లతో కడుగటం పవిత్రం కాదు.

ధర్మ సందేహాలకు సమాధానాలు

చండీశుడెవరు? అతని ప్రాముఖ్యం ఏమిటి?

ఒక సద్బ్రాహ్మణుని కుమారుని పేరు విచారశర్మ. ఆయన వేదవేదాంగ పారంగతుడేకాక గొప్ప శివభక్తుడు. ఆయన ఒక రోజు సమిధల కోసం అడవికి వెళ్లింది, మధ్యలో పశువుల కాపరులు ఆవులను బాధించడం చూసి, ఉత్యకో లేక తానే పశువుల్ని మేపుతానని ఒప్పుకున్నాడు. గోవులు కూడా విచారశర్మ పరిరక్షణలో బలిష్టమై కడవల నిండుగా పాలివ్వడం మొదలుపెట్టాయి. విచారశర్మను చూడగానే గోసంతతి చాలా ఆనందపడేవి. శర్మ ఆశ్చర్యపోయి సెలయేటి ఒడ్డున ఒక పార్థివలింగాన్ని చేసి గోక్షీరంతో శివాభిషేకం చేసేవాడు. ఇది గమనించిన పశువుల కాపరులు పాలను వృథా చేస్తున్నాడని విచారశర్మ తండ్రికి తెలియచేశారు. మరుసటి రోజు పొదల చాటుగా నుండి వచ్చిన విచారశర్మ తండ్రి గోక్షీర శివాభిషేకం చూసి ఆగ్రహోదగ్రుడై 'ఇతరుల నిన్ను నమ్మి గోసంరక్షకుడిగా నియమిస్తే నీవు ఇలా చేస్తావా? ఇది ధర్మమేనా' అని కుమారుణ్ణి కర్రతో విచక్షణారహితంగా కొట్టాడు. శివాభిషేక ధ్యాన నిమగ్నుడై ఉన్న విచారశర్మ చలించలేదు. తండ్రి కోపం పట్టలేక పాల కుండను కాలితో తన్నాడు. పాలు ఒలికిపోవడంతో శివాభిషేకానికి భంగం కలిగింది. 'శివార్చనకు భంగం కలిగించిన నీవు శిక్షార్హుడవు' – అని పక్కనే ఉన్న గొడ్డలితో తండ్రి కాళ్లను నరికాడు విచారశర్మ. పార్థివలింగం నుండి సాంబ పరమేశ్వరుడు ఉమామహేశ్వరులు ప్రత్యక్షమై 'నాయనా! విచారశర్మా! అకుంఠితమైన శివభక్తితో నాకోసం తండ్రి కాళ్లనే నరకడానికి సాహసించే ప్రచండ కార్యక్రమం చేసిన నిన్ను నేటి నుండి 'చండీశుడు' అని పిలుస్తారు, నీవు వినాయకునితో సమానమని, నా నిర్మాల్యంపై నీకు పూర్ణ అధికారమిస్తున్నాను. నీ పితృదేవుడు ధర్మం కోసం నిన్ను మందలించినందువల్ల ఆయనతో పాటు నీ కుటుంబమంతా కైలాస నివాసానికి అర్హులని శివపార్వతులు వరమిచ్చారు. చండీశ్వరుడు, చండీశుడు, చండేశ్వరుడు అని కూడా ఈయన్ని పిలుస్తారు.



శివలింగానికి ఉత్తరంగాలలో చండీశుణ్ణి ప్రతిష్ఠ చేస్తారు. శివనిర్మాల్యమంతా (భూమి, బంగారం, ఆవు, రత్నం, రాగి, వెండి, వస్త్రం కాక తక్కినవి) చండీశునికే చెందుతుంది. అన్నం, తాంబూలం, పానీయం, గంధపుష్పాలు, శివభుక్తమైన నిర్మాల్యాన్ని చండీశునకు ఇవ్వాలి. చండీశుని అనుమతి లేకుండా శివ నిర్మాల్యాన్ని ముట్టరాదు. చండుని ఆజ్ఞ అతిక్రమిస్తే జపం, ప్రాయశ్చిత్తం చేసుకోవాలి. స్వయంభూలింగం, బాణలింగం, రత్న లింగం, రసలింగం, సిద్ధప్రతిష్టిత లింగాలపై చండునికి అధికారం లేదు. శివాలయాలకు వెళ్లినప్పుడు చండీశుని ఎదుట నిలబడి (విగ్రహం లేకున్నా ఉత్తరం వైపు చూసి) చప్పట్లు చరచి 'స్వామి! నేను శివనిర్మాల్యాన్ని తీసుకెళ్లడం లేదు, ప్రసాదాన్ని కోర్తిగా గ్రహించాను' చెప్పి వెళ్లాలి.

డా॥ పి. భాస్కర యోగి

పురాణ క్విజ్

తెలిసినవేంటో తెల్చుకోండి!
తెలియనివన్నీ తెలుసుకోండి..

1. అశ్వమేధ యాగాన్ని ఏ వంశానికి చెందిన వారు మాత్రమే చేయాలి?
2. శ్రీకృష్ణార్జునుల పూర్వజన్మ?
3. బృహద్రథుడు ఏ దేశపు రాజు?
4. ఉత్తాను పాద, సురిచుల కుమారుడు?
5. సుమతి సోదరుడు ఎవరు?
6. సర్పాల తల్లి?
7. ధృవుడు జపించిన మంత్రమేమి?
8. కోరినప్పుడు జలం దొరుకుతుందని నలునికి ఎవరు వరమిచ్చారు?
9. జనకుని రాజ్యం పేరు?
10. ఎవరి వరంతో గాంధారి రణభూమిలోని దృశ్యాన్ని చూసింది?

సమాధానాలు

1. రాజ వంశం
2. నరనారయణులు
3. మగధ దేశపు రాజు
4. ఉత్తముడు
5. గరుక్మంతుడు
6. కద్రువ
7. వాసుదేవ ద్వాదశాక్షరి
8. వరుణుడు
9. విదేహ
10. వ్యాసుడు



భయరహితం – అఘోర

(అరవింద్ రీసెర్చ్)

అసలు అఘోరా అంటే అర్థం ఏమిటి ?

అఘోరా అంటేనే భయరహిత అని అర్థం.

అపూర్వ శక్తి సమన్వితులా! ?

సజీవ రహస్యాలు ఈ అఘోరాలా! ?

మనం సహజంగా ఏమి చెప్పుకుంటూ ఉంటాం. అంతా శివ మయం, నీలో నాలో ఉన్నాడు పర్మేశ్వరుడు అని చెప్పుకుంటాము. అదే అద్వైతమ్.

మరి మనం అలా జీవిస్తున్నామా?

శునకాన్ని, శునక మాంసాన్ని తినే వారిని ఒకేలా చూస్తున్నామా?

వారిలో శివుడిని చూడగలుగు తున్నామా?

శుద్ధమైన పదార్థాన్ని లేదా అశుద్దాన్ని ఒకేలాగా చూడగలమా ?

మందాకిని నదిని, మూత్రాన్ని ఒకలా చూడగలమా ?

లేదు.. చెప్పగలం.. వినగలం ... ఆ స్థాయికి మాత్రం ఎదగలేం!

ఇది సత్యం ఇది మాత్రమే సత్యం.. సత్యం. ఆ స్థాయికి ఎదగాలంటే ఇంకా ఎన్ని జన్మలు తీసుకోవాలి. కానీ ఆ స్థితిలో మనసా వాచా కర్మాణా జీవిస్తున్న వారు అఘోరాలు.. ఇది సత్యం. "అరవింద్ అని జర్నలిస్ట్ 20 సంవత్సరాలు జర్నలిస్ట్‌గా పనిచేసి అఘోరాలపై ఎన్నో రీసెర్చ్ చేసి కాశీ వెళ్ళి వారిని





కలుసుకుని", వారితో మాట్లాడి వారితో ఇంటర్వ్యూ అయిపోయిన తరువాత అతనికి సత్యం భోదపడి 'అసలు నేను ఎవరిని' ఎందుకు వచ్చాను? నేను వచ్చిన పని ఏమిటి? ఇన్ని ప్రశ్నలతో తానుకూడా ఓ గురువు ద్వారా అఘోరా దీక్షా తీసుకున్న ఒకే ఒక్క తెలుగువారు వీరు. వారు అఘోరాలు గురించి తెలిపిన విషయాలు ఎంతో ఆలోచింప చేసే విధంగా ఉన్నాయి. అఘోరాలు సత్య యుగం నుండి కూడా ఉన్నారట

ఈ అఘోరా అన్న పదం నమకాల్లో కూడా ప్రస్తావించబడి యున్నదట.

అసలు అఘోరాల సందేశం ఏమిటి? వీరి గురువు ఎవరు ?

ఇంకెవరు "ఆదియోగి" ఆ పరమేశ్వరుడే వీరి గురువు. కంటికి కనిపించే ఈ ప్రకృతి అంతా జగన్మాత అందులో నిండి ఉన్న చైతన్యమే ఈశ్వరుడు. యావత్ సృష్టిలో ప్రతి ప్రాణిలో ఈశ్వరుడే

ఆత్మ ఈ దేహాన్ని ఎంచుకున్నది కనుక లోపల దాగిన పరమేశ్వరునికే ఈ జీవితం అంకితం అనేది వీరి జీవిత "లక్ష్యం". దేహంపై ఏవిధమైన భ్రాంతి లేదు భయం అంటే తెలియదు "తెలిసింది ఒక్కటే నిర్భయమ్". రేపటి గురించి ఆశాలేదు "వీరు నిర్వహించే కపాలి పూజ కేవలం లోక కళ్యాణం కోసం లోకా సమస్తా సుఖినోభవంతు అని నిరంతరం సంకల్పం చేస్తూ ఉంటారట. రోజు మొత్తంలో రెండు న్నర గంటలు మాత్రమే నిద్రపోతారట మిగతా సమయం సాధనలో గడుపుతారట. శివుయ్య శ్మశాన నివాసి అందుకే వీరికి శ్మశానం అంటే దేవాలయం. కాష్టంలో కట్టెలతో పూజ నిర్వహిస్తారు. పంచ భూతాలు అందరికి ఒక్కటే " నింగి నేల నిప్పు నీరు గాలి అన్నీ ఇక ఆ నిప్పుకు, ఈ నిప్పుకు భేధం ఏమిటి అంటారు? వండిన పదార్థంకు జీవం లేదు. పోయిన ప్రాణిలో జీవం లేదు. రెండింటిలో ప్రాణం లేనప్పుడు ఏది తింటే ఏముంది?

"కంటికి కనిపించేవి రెండే రెండు 1. జీవం 2. నిర్జీవం. జీవం ఉన్న ప్రతి ప్రాణిలో ఈశ్వరుని చూస్తాము. ఇక నిర్జీవం అయిన ఈ ప్రాణి అయినా ఒక్కటే. ధునిలో విభూది నీకు పవిత్రం

ఈ దేహం అనే దేవాలయంలో సాక్షాత్తు పరమేశ్వరునితో వసించిన ఈ దేహం కాలిపోతే ఆ విభూది మాకు అతి పవిత్రం అంటారు. దొరికితే ఆహారం దొరకకపోతే నిరాహారమ్ "అది రోజులా నెలలా అన్నది తెలియదు". సాధన ద్వారా విశ్వం నుండి తీసుకున్న ప్రాణశక్తి మాకు ఆహారం అంటారు అదే సత్యం అందుకే వారు 500 ఏళ్ళు బతికేస్తారు. మనం 50 ఏళ్ళు బ్రతికేస్తాము. దేహభ్రాంతి లేదు. ఎండా వాన మంచు చలి అంతా ఒక్కటే సత్వ తమో రజో గుణం ఏది లేదు ఉన్నది ఒక్కటే నిర్గుణం. అదే 'శివ తత్వం'.

ఓం నమఃశివాయ.

– బాలుశర్మ పన్నాల, వేదపండితులు

తేనెటీగ

ఒక తేనెటీగ ఓ తామర పూవు పై, దాని మకరందాన్ని గ్రోలుతూ, కూర్చొని ఉంది. సూర్యుడు అస్తమించే కొలదీ, ఆ పూవు రెక్కలు మూసుకోసాగాయి. కానీ, ఆ తేనెటీగ తన ఇంద్రియ సుఖాలను అనుభవించటం లో ఎంత అనురాగంతో ఉందంటే అది ఎగిరిపోవటానికి నిరాకరించిది. అది 'ఇంకా పువ్వు మూసుకుపోవటానికి సమయం ఉంది. ఇంకొంచం మకరందం ఆస్వాదించనీ అని అనుకుంది. అదే విధంగా, మరణానికి ఖచ్చితమైన సూచికగా ముసలితనం వచ్చినా, మనం ప్రాపంచిక భోగాలను అనుభవించటంలోనే నిమగ్నమయి ఉంటాము. ఈలోగా చీకటి అయింది, తామర పూవు పూర్తిగా మూసుకుపోయింది, అందులో ఆ తేనెటీగ చిక్కుకుపోయింది. అది ఇలా , 'పోనీలే! ఈ రాత్రికి ఈ నా ప్రియమైన పువ్వులోనే ఉంటాను, రేపు పొద్దున్న పూరేకులు విచ్చుకున్నప్పుడు, నేను ఎగిరిపోతాను' అనుకుంది. ఒక తేనెటీగకి చెక్కకొయ్య తొలిచే శక్తి ఉంటుంది. కానీ చూడండి! ఇంద్రియ విషయాలపై ఉన్న మమకారం చూడండి, చెక్కని కూడా తొలిచే సామర్థ్యం ఉన్న తేనెటీగ, ఈ సుకుమారమైన తామర రేకులలో చిక్కుకుపోయింది.' ఈ లోగా ఒక ఏనుగు వచ్చి తామరను



మీకు తెలుసా..?

కాండం నుండి తెంపి దాన్ని మింగేసింది.

తేనెటీగ ఆ తామరపువ్వు తో సహా కలిసి ఆ ఏనుగు కడుపు లోకి వెళ్ళిపోయింది. తేనెటీగ అనుకుంది, 'నా ప్రియమైన తామర ఎటో పోతోంది, దానితో పాటే పోవటం నాకు సంతోషమే' అని. కాసేపటి తరువాత అది చనిపోయింది.

ఇదే విధంగా, మనం మానవులం కూడా ఇంద్రియములను తృప్తి పరచటం లోనే నిమగ్నమై ఉండి, భగవంతుని భక్తి లో పాల్గొనమని సాధువులు చెప్పిన సందేశాన్నిపట్టించుకోము. చిట్టచివరికి, మరణ రూపంలో కాలమే మనలను కబళిస్తుంది. ఎవరైతే ఇంద్రియములను నిగ్రహించి భక్తితో ఉండరో వారిని త్రిగుణాత్మకమైన మాయ బాధిస్తూనే ఉంటుంది, అని ఇక్కడ శ్రీ కృష్ణుడు అంటున్నాడు.

భౌతిక వాంఛలు ఎక్జిమా దురద వంటివి, ఎంత తీర్చుకుంటే అంత తీక్ష్ణమవుతాయి. ఇటువంటి ప్రాపంచిక స్థితిలో నిజమైన ఆనందం తో ఎలా ఉండగలము ?

– శ్రీరామ్, హైదరాబాద్

త్రిపురసుందరీ దేవి



భౌతికమైన వెలుగే (కంటికి కనబడేది) కాకుండా 'అర్థం చేసుకోవడం' అనేది కూడా ఒక వెలుగే. దీనిని మానసిక ప్రకాశం అని కూడా అంటారు. ఇలా మనకు భౌతిక, మానసిక, ఆధ్యాత్మిక వెలుగులను వివరించారు. ఈ మూడింటికీ సూర్యుడే మూలం. ఈ మూడు రకాల వెలుగుల ఆధారంగానే అమ్మవారిని హృదయంలో ధ్యానించాలి.

శ్రీదేవి 'అగ్ని' వర్ణ అని శ్రుతి చెప్తున్నది. 'తామగ్ని వర్ణాం తపసాజ్వలంతీం', 'ఆదిత్యవర్ణా', 'అరుణాం కరుణా తరంగితాక్షీం' అని ధ్యాన శ్లోకం. 'కుంకుమ రాగశోణే' అని ధ్యాన శ్లోకం. శ్రీదేవి అరుణకాంతితో కలదని అగుపించు చున్నది. 'ఏన భాసా సర్వమిదం విభాతి' అనే శృతి పాఠంవల్ల సర్వాన్ని తనకాంతితో నింపుతున్నదని ప్రకటితమవుతున్నది. చిదగ్ని కుండ సంబూతయై, ఉద్యద్భాను సహస్రాభాయైన, పరమేశ్వరి అరుణిమ సహజమైంది(నిజారుణ). స్వతః స్సిద్ధమైంది. శ్రీదేవి విమర్శ రూపిణి. విమర్శ రక్తవర్ణం. ఇది స్వతఃసిద్ధం. ఆమె స్వయం ప్రకాశితం.

సూర్యోదయానికి ముందు సూర్యుని రథసారథి అయిన 'అనూరుడు' వస్తాడు. అతడిని 'అరుణుడు' అని కూడా అంటారు. ఆ సమయంలో ఆకాశమంతా ఎర్రని కాంతులతో నిండి ఉంటుంది. అవి అరుణకాంతులు.

జీవకోటికి పగలు జాగృదావస్థ, రాత్రులందు సుషుప్తి పగలు (జాగృదావస్థలో) మనోవృత్తి ఉంటుంది. తెల్లవారగానే మనోవృత్తులు ఉదా: స్నానం, దీపం, కర్తవ్యం, కర్మ, ఆహారం, ఉద్యోగం ఇలా. అందుకే సూర్యుడిని 'కర్మసాక్షి' అంటాం.

సూర్యమండల మధ్యస్థాం దేవీం త్రిపుర సుందరీం ।
పాశాంకుశ ధనుర్బాణాన్ దారయం తీం ప్రపూజయేత్ ॥

సూర్యమండలం మధ్యన తన నాలుగు చేతులతో పాశం, అంకుశం, ధనుస్సు, బాణాలు ధరించినటువంటి త్రిపురసుందరిని అర్చించాలని అన్నారు.

సూర్యుడు కేంద్రంగా ఉండి మిగిలిన గ్రహాలన్నీ తిరగడంతో కాలగమనం మొదలైంది. ఇది యుగయుగాలుగా కొనసాగుతోంది. సూర్యుని గమనాన్ని బట్టి కాలనిర్ణయం. ఉదా: రోజులు, వారాలు, నెలలు, సంవత్సరాలు, యుగాలు. సూర్యుని ప్రకాశంతోనే, గమనంతోనే గమనానికి అనుగుణంగా సర్వసృష్టి జీవ కార్యకలాపాలన్నింటినీ కొనసాగించడం జరుగుతుంది. ఎరుపు రంగు జ్ఞానోదయానికి, అనురాగానికి, సృష్టికి, జాగృదావస్థకు, చైతన్యానికి, శక్తికి గుర్తు. అందుకే అమ్మవారు రవి స్వరూపిణియై జ్ఞానరూపంలోను, మాతృరూపంలోను సకల జీవన వ్యవహారాల్లోను, చైతన్య స్వరూపంలోనూ అగుపిస్తుంది. సూర్యకుటుంబంలో గ్రహాలు చలించడానికి ప్రత్యేకమైన కక్ష్యలు ఉన్నాయి. ఇవన్నీ సూర్యుడి చలనం ఆధారంగా నిర్దేశింప బడ్డాయి. జ్యోతిషశాస్త్ర పరంగా చూసినపుడు స్వస్థానంలో, లగ్నంలో సూర్యుడి స్థానాన్ని లెక్కించి చెప్తారు.

త్రిగుణాత్మక స్వరూపిణి

ధ్యానం చేయడానికి ముందు కళ్ళు మూసుకుంటాం. తరువాత కళ్ళు తెరుస్తాం. కళ్ళు మూసుకున్న వెంటనే, కళ్ళు తెరిచిన వెంటనే ముందుగా అరుణవర్ణమే తెలుస్తుంది. కళ్ళు తెరవడానికి ముందు చీకటి ఉంది. కళ్ళు తెరచిన వెంటనే వెలుగు ఉంది. చీకటిలో నుండి వెలుగులోకి రావడమే సూర్యోదయం. అజ్ఞానం నుండి జ్ఞానస్థితికి రావడమే చైతన్యం. సూర్యుడికి ఇలాంటి లక్షణం ఉన్నది కాబట్టే 'చ, సూర్య, అజాయత' అని 'పురుష సూక్తంలో' చెప్పబడింది.



– సి. విజయలక్ష్మీ రాజు

విజయక్రాంతి
సోమవారం 28 జనవరి 2019
హైదరాబాద్

చైతన్యపర్చే కార్యక్రమాలు రూపొందించాలి

విజయక్రాంతి, మిర్యాలగూడ: ఉద్యోగులు సమాజాన్ని చైతన్యపర్చే కార్యక్రమాలు రూపొందించాలని డీఎస్పీ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం విద్యుత్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్, డైరీని ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మారం శ్రీనివాస్, టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాపోలు పరమేష్, టీఎన్‌జీఓ మిర్యాలగూడ అధ్యక్షులు సైదులు గంగపుత్ర, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ డివిజన్ కార్యదర్శి తన్నీరు పాండురంగా రావు, బీసీటీయూ డివిజన్ ఇన్‌చార్జి నల్లమేకల వెంకయ్య, లక్ష్మణ్, జానకిరాములు, ఎం. పాండురంగ, హరికిషన్, కార్టూనిస్ట్ వడ్డేపల్లి వెంకటేశ్వర్లు, సీతారాములు పాల్గొన్నారు.

తొర్రూర్ ఎంపీడీఓ సస్పెండ్

విజయక్రాంతి, మహబూబాబాద్: మహబూబాబాద్ జిల్లాలోని తొర్రూరు యంపీడీఓ, అసిస్టెంట్ జిల్లా ఎన్నికల అధికారి జి.బాబును సస్పెండ్ చేసినట్లు మహబూబాబాద్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సీహెచ్.శివలింగయ్య తెలిపారు. ఆదివారం కలెక్టర్ కార్యాలయం నుంచి ఒక ప్రకటన వెలువడింది. వివరాలలోకి వెళితే గ్రామపంచాయితి ఎన్నికల విధి నిర్వహణలో బాబు అలసత్వం వహించారని, బాధ్యతా రహితంగా ప్రవర్తించడం, క్రమశిక్షణారాహిత్యంతో ఇబ్బందిరకమైన, భిన్నమైన వైఖరి అవలంభించిన కారణంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు చట్టపరంగా విధుల నుంచి తొలగించామని కలెక్టర్ తెలిపారు.

ప్రభుత్వ భూములకు పట్టాలివ్వండి



విజయక్రాంతి, రామగుండం: గత 50 సంవత్సరాలుగా ప్రభుత్వ భూముల్లో నిరుపేదలు, దళితులు నిర్వహిస్తున్న వ్యవసాయ భూములకు పట్టాలు ఇవ్వాలని జనగామ ప్రజలు కోరారు. ఈ మేరకు ఆదివారం రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. గ్రామ శివారులోని 427 సర్వేలోని ప్రభుత్వ భూముల్లో సాగు చేసుకుంటునప్పటికి అందులో కొంత మందికి మాత్రమే నామమాత్రంగా పట్టాలిచ్చారన్నారు. మిగిలిన వారి పరిస్థితి అగమ్యగోచరంగా ఉందన్నారు. ఎన్నిసార్లు అడిగినా అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. మిగిలిన వారికి కూడా పట్టాలు ఇప్పించాలని ప్రజలు వినతిపత్రంలో కోరారు. ఈ రైతుల పట్ల అధికారులు నిర్లక్ష్యధోరణి వహిస్తున్నారన్నారు. ఈ సర్వే నెంబర్‌లో ఉన్న 64 ఎకరాలు మిగులు భూమిని అర్హులకు ఇవ్వాలని కోరారు. ఈ వినతిపై స్పందించిన ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అందరికి పట్టాలు వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మద్దెల దినేష్, రమేశ్‌కుమార్, చంద్రశేఖర్, శ్రీనివాస్, రాంచందర్, నర్సయ్య, నరేశ్, వెంకటేశ్, పోచయ్య, రాజం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

30న పోలింగ్‌కు విస్తృత ఏర్పాట్లు



విజయక్రాంతి, పెద్దపల్లి: ఈ నెల 30న జరిగే మూడో విడత ఎన్నికలతో గ్రామపంచాయతీ ఎన్నికల పర్వం ముగియనుంది. ఇందుకోసం అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. తుది విడత పోరులో పెద్దపల్లి నియోజకవర్గానికి సంబంధించి సుల్తానాబాద్, ఎలిగేడ్, జూలపల్లి మండలాలు ఉన్నాయి. కాగా పంచాయతీ ఎన్నికలలో తమ అధృష్టాన్ని పరీక్షించుకోనేందుకు సర్పంచ్, వార్డు సభ్యుల పదవులకు పోటీ చేస్తున్న అభ్యర్థులు విచ్చలవిడిగా డబ్బు, మద్యం పంపిణీ చేస్తున్నారు. ఈ నెల 21న మొదటి దశ, 25న రెండవ దశ ఎన్నికలు ముగియగా, చివరి విడత జరుగుతున్న ఎన్నికలకు అభ్యర్థులకు ఖర్చు తడిసి మోపెడవుతోంది. నోటిఫికేషన్ వెలువడినప్పటి నుండి ఓటర్లను ఆకట్టుకునేందుకు అభ్యర్థులు పడరాని పాట్లు పడుతూ వస్తున్నారు. మూడో విడతలో జరిగే 81 గ్రామపంచాయతీ సర్పంచ్ పదవులకు, 756 వార్డు సభ్యుల పదవులకు పోటీ జరుగుతోంది. మూడో విడతలో గర్రెపల్లి, రేగడి మద్దికుంట, గట్టెపల్లి, కాట్నపల్లి, కదంబాపూర్, నీరుకుల్ల, సుద్దాల గ్రామాలలో హోరాహోరిగా పోటీ జరుగుతోంది. అలాగే జూలపల్లి, ఎలిగేడ్ మండలాల్లోను అభ్యర్థులు నువ్వానేనా అనే రీతిలో తలపడుతున్నారు. పలు గ్రామాల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలుపించుకునేందుకు నియోజకవర్గస్థాయి నాయకులు కూడా రంగంలోకి దిగి ప్రచారం నిర్వహిస్తున్నారు. మొత్తం మీద పలు గ్రామాల్లో పోటీ రసవత్తరంగా మారింది. కాగా పంచాయితీ ఎన్నికల ప్రచారం సాధారణ ఎన్నికలను తలపించే విధంగా సాగుతోంది. గ్రామాల్లో ర్యాలీలు, ప్రచార రధాల హోరు, గుర్తులతో ఇంటింటికి ప్రచారం వంటి కార్యక్రమాలతో గ్రామాలు హోరెత్తుతున్నాయి. మండలస్థాయి నాయకులకు తమ స్వగ్రామాల్లో అభ్యర్థులను గెలుపించుకోవడం సవాలుగా మారింది. అందరి దృష్టి ఆయా నాయకుల స్వగ్రామాలపైనే పడింది. నియోజకవర్గ స్థాయి నాయకులు సైతం ద్వితీయ శ్రేణి నాయకులకు లక్ష్యాలను నిర్దేశించి క్షేత్రస్థాయిలో ఫలితాల కోసం ఎదురుచూస్తున్నారు. పార్టీలకు అతీతంగా ఎన్నికలు జరుగుతున్నప్పటికి గ్రామాల్లో మాత్రం పార్టీల జోక్యం ఎక్కువగా కనిపిస్తోంది. ఇదిలా ఉండగా పంచాయతీ ఎన్నికలలో ఒక్కో అభ్యర్థి ఇప్పటికే రూపాయలు 5 లక్షల నుండి 10 లక్షల వరకు ఖర్చు చేసిన పరిస్థితి కనబడుతోంది. పోలింగ్ కంటే ముందు రోజున నేరుగా ఓటుకు నోటు పంపిణీ చేసే కార్యక్రమాన్ని అమలుచేసేందుకు అభ్యర్థులు వ్యూహరచన చేస్తున్నారు.

పంచాయతీల భవితవ్యం 30న



విజయక్రాంతి, మహబూబాబాద్: జిల్లాలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో తొలి, మలి విడతలలో ఉత్సాహంగా ఉన్న టీఆర్ఎస్ తుది విడతలో కూడా అదే జోష్‌తో అధిక సర్పంచ్‌లను తమ ఖాతాలో వేసుకోవడానికి ఉరకలు వేస్తుంది. చివరి విడతలో పూర్తి స్థాయి మహబూబాబాద్ నియోజకవర్గం ఉండటంతో స్థానిక శాసన సభ్యులు బానోత్ శంకర్ నాయక్, గ్రామాల్లో సుడిగాలి పర్యటనలు చేస్తూ తాము బలపర్చిన అభ్యర్థులను గెలిపించుకునే దిశలో ప్రచారం కొనసాగిస్తున్నారు. మహబూబాబాద్, నెల్లికుదురు, కేసముద్రం, గూడూరు మండలాలలోని గ్రామాలలో చివరి దశ ఎన్నికలు ఈ నెల 30వ తేదీన జరుగనున్నాయి. టీఆర్ఎస్ రెబల్ అభ్యర్థులే అధికంగా ప్రత్యర్థులుగా బరిలో నిలవడం గమనార్హం. వారిపై క్రమశిక్షణా చర్య తీసుకోవాలని అధిష్టానానికి నివేదిక పంపారు. జిల్లాలో మొత్తం 461 గ్రామపంచాయితీలు, 4030 వార్డులకు గాను 458 పంచాయతీలు, 4002 వార్డులకు 3 దశలలో ఎన్నికల నిర్వహణకు షెడ్యూలు ఖరారైన సంగతి తెలిసిందే. తొలి విడతలో 156 గ్రామ పంచాయితీలలో 96 స్థానాలు, మలివిడతలో 147 పంచాయితీలలో 80 స్థానాలు టీఆర్ఎస్ తన ఖాతాలో వేసుకుంది. తుది దశ ఎన్నికలలో 157 పంచాయతీలు, 1360 వార్డులలో ఎన్నికలు జరగాల్సి ఉంది. ఇప్పటి వరకు 38 పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. అదే జోరుతో అధిక సంఖ్యలో సర్పంచ్‌లను గెలువాలని స్థానిక ఎమ్మెల్యే ప్రచార జోరు పెంచారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఉండటమే కాకుండా స్థానిక శాసన సభ్యులు టీఆర్ఎస్ కావడంతో పల్లెలు ఎక్కువశాతం టీఆర్ఎస్‌కు జై కొడుతున్నాయి. 30వ తేదీన అభ్యర్థుల భవితవ్యం తేలనుంది.

సమస్యలతో నెట్టుకొస్తున్న అంగన్‌వాడీలు

- క్షేత్రస్థాయిలో కానరాని తనిఖీలు
- అధ్వానంగా సెంటర్లలో పౌష్టికాహార పంపిణీ
- అంగన్‌వాడీ కేంద్రాల్లో సమయపాలన మిథ్యే
- చోద్యం చూస్తున్న సూపర్‌వైజర్లు, సీడీపీఓటు



విజయక్రాంతి, జనగామ: నిరుపేద పిల్లలకు, బాలింతలకు, గర్భవతులకు నాణ్యమైన పౌష్టికాహం అందిచాలనే సదుద్దేశ్యంతో ప్రభుత్వం అంగన్‌వాడీ సెంటర్లను పటిష్టం చేసేందుకు చర్యలు తీసుకొంటూ, అంగన్‌వాడీ సెంటర్లను ప్రీస్కూల్‌గా మారుస్తూ, అంగన్‌వాడీ వర్కర్లను టీచర్లుగా మార్చి, నెల జీతం పెంచి యుద్ధప్రాతిపదికన దిశ మారుస్తాం అని ప్రభుత్వం ప్రకటించింది. కానీ ఇప్పటికీ అంగన్‌వాడి ప్రీస్కూల్స్‌లో ఎటువంటి మార్పులు చోటు చేసుకోవడం లేదు. జనగామ జిల్లాలోని ఐసీడీఎస్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా విద్యార్థులకు, బాలింతలకు అందాల్సిన పౌష్టికాహారం పక్కదారి పడుతున్న నిరంతరం పర్యవేక్షన చేపట్టాల్సిన సూపర్‌వైజర్లు, సీడీపీవోలు చోద్యం చూస్తుండటంతో ప్రభుత్వ ఆశయం వృథాగా పోతుంది.

కానరాని సమయపాలన

అంగన్‌వాడీ సెంటర్లలో సమయపాలన మచ్చుకైన కనిపించడం లేదు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు సెంటర్లను నిర్వహించాల్సి వుంది. కాని అంగన్‌వాడీ వర్కర్లు వారు వచ్చిందే సమయంగా ప్రవర్తిస్తున్నారు. దాదాపు చాలా వరకు సెంటర్లలో మధ్యాహ్నానికే పిల్లలు ఇళ్లకు వెళ్లిపోతున్నారు. అదేమంటే వారి తల్లులు తీసుకెళ్లిపోతున్నారని సమాధానం చెబుతున్నారు. అంతేకాక కొన్నిచోట్ల రెండు అంగన్‌వాడీ సెంటర్లు ఒకే గదిలో నిర్వహిస్తుండటంతో అంగన్‌వాడీ టీచర్లు సమయానికి రాకపోగా ఒక సెంటర్ టీచర్ రోజు తప్పించి రోజు ఒక్కొక్కరు విధులు నిర్వహిస్తూ ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగారుస్తున్నారు. సెంటర్లలో సమయపాలన లేదని సమాచారం వున్నా అధికారులు స్పందించకపోవడం గమనార్హం.

అధ్వానంగా పౌష్టికాహారం

పలు సెంటర్లలో నాసిరకంగా పౌష్టికాహారం సరఫరా అవుతున్న కుళ్లిన గుడ్లు, పాలు, ముక్క బియ్యంతో నీళ్ల చారు, ముతక అన్నం వడ్డిస్తుండటంతో బాలింతలు, విద్యార్థులు అంగన్‌వాడీ సెంటర్లలో భోజనం చేయటానికి అయిష్టం చూపుతున్నారు. ఇదే అదునుగా అంగన్‌వాడీ వర్కర్లు పౌష్టికాహారాన్ని పక్కదారీ పట్టిస్తున్నారు. అయితే పలుమార్లుపై అధికారులకు సమాచారం ఇస్తున్నప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో అధికారులు, అంగన్‌వాడీ టీచర్లతో చేతులు కలపారని విమర్శలు వినబడుతున్నాయి. ఇంత జరుగుతున్న ఐసీడీఎస్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తుండటంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన మారిం ది అంగన్‌వాడీల పరిస్థితి. ఇప్పటికైనా జిల్లా యం త్రాంగం ప్రత్యేక దృష్టి సారిస్తే తప్ప జిల్లాలో అంగన్‌వాడీ సెంటర్లు గాడిన పడవని పలువురు సూచిస్తున్నారు. ఇప్పటికైనా అంగన్‌వాడీలపై దృష్టి సారించి ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకోవాలంటున్నారు.

అకాల వర్షంతో రైతన్నకు నష్టం



విజయక్రాంతి, సంగారెడ్డి: ఉపరితల ద్రోణి ప్రభావంతో కర్నాటక రాష్ట్రం మీదుగా తెలంగాణలో రాగల 24 గంటల్లో వర్షాలు పడే సూచనలు కనిపిస్తున్నట్లు భారత వాతావరణ శాఖ హైదరాబాద్ విభాగం వారు ఆదివారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. దీని ఫలితంగా ఉమ్మడి మెదక్ జిల్లాలో సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాలో గత రాత్రి నుంచి చెదురు మదురు కురిసిన జల్లులతో రైతన్నలు కొంత ఇబ్బందులు పడ్డారు. కారణం మామిడి పంట పూత దశలో ఉన్నందున ఈ అకాల వర్షాలు మామిడిరైతుకు నష్టం చేకూర్చిందని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఇటీవల వరి పంటలు కోసి ధాన్యాన్ని ఒక చోట నిలువ చేసి తేమ శాతం తగ్గించాలనే ఆలోచనతో రైతన్నలు కల్లాల వద్ద ఆరబెట్టిన వరి ధాన్యం అకాల వర్షానికి తడిసి ముద్ద అయింది. దీంతో రైతన్నకు తీవ్ర నష్టం జరిగింది. అదే విధంగా మిర్చి పంటకు కూడా భారీ ఎత్తున నష్టం వాటిల్లింది. పంట నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలంటూ రైతు సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా సంగారెడ్డి జిల్లా పరిధిలోని పటాన్‌చెరు, జిన్నారం, రామచంద్రాపురం, హత్నూర, మండలాల్లో అధిక వర్షం నమోదైనట్లు జిల్లా అధికారులు పేర్కొన్నారు. వాతావరణం ఫలితంగా చల్లటి గాలులు వీస్తున్నందున వయస్సుపై బడిన వారు, చిన్నారులు తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలంటూ వైద్యులు సూచిస్తున్నారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా వాటిని ఎదురుకునేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని కలెక్టర్ కార్యాలయ వర్గాలు తెలిపాయి.

మానవీయతతో సామాజిక మార్పు



విజయక్రాంతి, రామగుండం: మానవీయత సామాజిక మార్పుకు దోహదపడుతుందని పలువురు పేర్కొన్నారు. ఆదివారం రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో పలు ప క్షాలు స్వచ్ఛంద కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సేవా సంకల్పం సంఘ జీవనంలో మంచిని నెలకొల్పుతుందన్నారు. ఇతరులకు సహాయం చేయాలనే ఆలోచన స్ఫూర్తిదాయకంగా ఉంటుందన్నారు. గోదావరిఖని కార్మిక ప్రాంతంలో తెలంగాణ వెలుగు స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు చేపట్టిన 'తలా పిడికెడు బియ్యం' కార్యక్రమ వాల్‌పోస్టర్‌ను ధర్మపురి ఎమ్మెల్యే కొప్పుల ఈశ్వర్, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆవిష్కరించారు. కార్యనిర్వాహకులను వారు అభినందించారు. సంఘ అధ్యక్షులు గడ్డం శ్యాంకుమార్ గౌడ్, కార్యదర్శి జెట్టి రాము, పలు పక్షాల బాధ్యులు పెంట రాజేష్, కుంట సాయి, అడప శ్రీనివాస్, కోరండ్ల సాయి, మెతుకు దేవరాజు, అడ్డాల గట్టయ్య, చెలకలపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కాగా, చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ట్రేడ్ నిర్వహణలో నగర వ్యాపార కూడళ్లలో ప్రతి రోజు నిర్వహిస్తున్న నిత్య జనగణమన గీతాలాపనలో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌తో పాటు పలు స్వచ్ఛంద సంఘాల బాధ్యులు గౌరవ వందనం అందించారు. ఈ తరహా కార్యక్రమాలు ప్రజల్లో దేశభక్తిని ఎంతగానో పెంపొందిస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ సూర్యనారాయణ, ఎఎస్ఐ రవీందర్, పలు పక్షాల నాయకులు పాతపెల్లి ఎల్లయ్య, జంపయ్య, తిరుపతి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా గోదావరిఖనిలోని కాకతీయ జూనియర్ కళాశాల డైరెక్టర్ మెంగని సంపత్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా, ఆయన కుటుంబ సభ్యులు సంపత్ అవయవాల దానాన్ని చేశారు. ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ బాధ్యులు కుటుంబ సభ్యులను అభినందిస్తూ సంపత్ తల్లిదండ్రులు రాధ, శంకరయ్య, భార్య సంధ్యారాణిలకు అభినందన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ బాధ్యులు లింగమూర్తి, అనంతరాములు, కవిత, అన్నపూర్ణ తదితరులు ఉన్నారు.

సింగరేణిలో షరతులు లేని వారసత్వమివ్వాలి

విజయక్రాంతి, రామగుండం: సింగరేణిలో షరతులు లేని వారసత్వ ఉద్యోగాలను కార్మిక కుటుంబాలకు ఇవ్వాలని ఐఎన్‌టియూసి నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం మీడియాతో మాట్లాడారు. సంఘ ప్రధానకార్యదర్శి బి.జనక్‌ప్రసాద్ మాట్లాడుతూ.. సర్వీస్‌తో సంబంధం లేకుండా ఈ వారసత్వ ఉద్యోగాలను ఇవ్వాలన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఈ వారసత్వ ఉద్యోగాలపై ఇచ్చిన హామీలను మంటగలిపిందన్నారు. గుర్తింపు ఎన్నికల సమయంలో కానీ, ఎమ్మెల్యే ఎన్నికల్లో కానీ టీఆర్ఎస్ ఇచ్చిన వాగ్దానం నెరవేర్చలేకపోయిందన్నారు. ఈ నెల 21న సింగరేణి యాజమాన్యం ఇచ్చిన సర్క్యులర్ వాగ్దానాలకు విరుద్ధంగా ఉందన్నారు. ఈ ఉద్యోగాలను సర్వీస్‌తో ముడిపెట్టారన్నారు. హక్కులను పొందకుండా సమస్యలను ఎదుర్కొంటున్న కార్మిక వర్గాన్ని ఎన్నో రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా కార్మిక సంఘాలు కలిసికట్టుగా పోరాటాన్ని నిర్వహించాల్సిన అవసరముందన్నారు. సమావేశంలో నా యకులు పి.ధర్మపురి, విజయమోహన్ దాసు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కార్డన్‌సెర్చ్‌లో 34ద్విచక్ర, 23ఆటోల స్వాధీనం

విజయక్రాంతి, ఆదిలాబాద్: పట్టణ శివారులోని బంగారుగూడ కాలనీలో ఆదివారం పోలీసులు కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ విష్ణు ఎస్.వారియర్ ఆదేశాల మేరకు వేకువజామున 5గంటలకు కాలనీకి చేరుకున్న 60మంది పోలీసులు, 20మంది మహిళపోలీసులు బృందాలుగా విడిపోయి కాలనీలో తనిఖీలు చేపట్టారు. ఇంటింటికి వెళ్లీ సోదాలు చేశారు. ఈ క్రమంలో ఎలాంటి ధృవీకరణపత్రాలు లేనటువంటి 34ద్విచక్ర వాహనాలు, 24 ఆటోలు, ఒక ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ కె.నర్సింహరెడ్డి మాట్లాడుతూ పట్టణంలో శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా ఉండేందుకు ముందస్తుగా పట్టణ శివారులోని కాలనీలో ఆకస్మిక తనిఖీలను నిర్వహిస్తున్నామన్నారు. ఎవరైనా అనుమానితులు నివాసం ఉన్న ముందస్తుగా తెలుసుకుని తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పట్టణ ప్రజలు గుర్తుతెలియని వ్యక్తులు, అనుమానస్పదంగా ఉన్నవారికి ఇళ్లను అద్దెకివ్వవద్దని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణకు కార్డన్‌సెర్చ్‌లు ఎంతో తోడ్పడుతున్నాయని ఇందుకు ప్రజలు కూడా స్వచ్ఛందంగా సహకరిస్తున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీఐలు సురేష్, నాగారాజు, ప్రదీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్‌రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

- పోలీసుల అదుపులో ఇద్దరు నిందితులు
- పరారీలో మరో ముగ్గురు
- వెండి, బంగారు ఆభరణలు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ షాకీర్‌హుస్సేన్

విజయక్రాంతి, జోగుళాంబ గద్వాల: గత నెలలో జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఓ అపార్ట్‌మెంట్‌లో చోరీకి యత్నించి విఫలమైన చెడ్డీగ్యాంగ్ దొంగలు ఎట్టకేలకు పట్టుబడ్డారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను స్థానిక డీఎస్పీ కార్యాలయంలో ఆదివారం డీఎస్పీ షాకీర్‌హుస్సేన్ వెల్లడించారు. గుజరాత్ రాష్ట్రం దోహద్ జిల్లాకు చెందిన వీర్‌సింగ్‌భాయ్, మఖోడియా ఖనీఫ్ భాయ్, కమల్, రాజు, సోముసింగ్ అనే వ్యక్తులు జల్సాలకు అలవాటు పడి జులాయిలుగా తిరిగేవారు. ఈ క్రమంలో కుటుంబ అవసరాల కోసం దొంగల ముఠాగా ఏర్పడ్డారు. వీరందరూ కలిసి తెలంగాణ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ఉదయం సమయంలో రెక్కీ నిర్వహిస్తూ రాత్రివేళల్లో దొంగతనాలు చేయడం ప్రారంభించారు. ఈ ముఠాసభ్యులు 5 జనవరి 2019న రాయచూర్ నుంచి గద్వాలకు రైలులో వచ్చి పలుచోట్ల రెక్కీ నిర్వహించారు. అదేరోజు రాత్రి వేణు అపార్ట్‌మెంట్‌లో దొంగతనానికి యత్నించి విఫలం చెందారు. తర్వాత మళ్లీ రాయచూర్ రాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన ఎరిగెరలో రెక్కీ నిర్వహించి రాత్రి ఓ బంగారు దుకాణంలో చోరీకి పాల్పడ్డారు. అక్కడి నుంచి గుజరాత్‌కు పారిపోయారు. గద్వాల పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసుకున్న పోలీసులు వేణు అపార్ట్‌మెంట్‌లో రికార్డయిన నిందితుల చిత్రాల ఆధారంగా సైబరాబాద్ పోలీసుల సహకారంతో దర్యాప్తు ప్రారంభించారు. టౌన్ ఎస్సైలు సత్యనారాయణ, బాల వెంకటరమణ, పోలీసుల బృందం గుజరాత్‌కు చేరుకొని అక్కడి పోలీసుల సహకారంతో నిందితులను పట్టుకున్నారు. వీరిలో వీర్‌సింగ్‌భాయ్, మఖోడియా ఖనీఫ్ భాయ్‌లను అదుపులోకి తీసుకోగా, మరో ముగ్గురు పరారీలో ఉన్నారు. పట్టుబడిన నిందితుల వివరాలను ఆదివారం వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గద్వాల సీఐ హనుమంతు, ఎస్సైలు సత్యనారాయణ, బాల వెంకటరమణ, కానిస్టేబుళ్లు జగదీష్‌కుమార్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షంతో ఆపార నష్టం.. దిక్కుతోచని స్థితిలో రైతన్న

విజయక్రాంతి, నాగర్‌కర్నూల్: ఉపరితల ద్రోణి ప్రభావంతో ఆదివారం నాడు కురిసిన ఆకాల వర్షంతో జిల్లాలో ఆపార నష్టం చోటు చేసుకుంది . ఆదివారం ఉదయం నుంచి తుంపరతో ప్రారంభం అయిన ఒక మోస్తరు వర్షం రెండు గంటల పాటు భారీగా కురియడంతో 3.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయ్యింది. మరో రెండు రోజుల పాటు వాతావరణంలో ఎలాంటి మార్పు ఉండదని అధికారులు ప్రకటించారు. దీంతో కారుమబ్బులు, వర్షాలు కురియనుండడంతో వ్యవసాయ మార్కెట్లలో విక్రయానికి తరలించిన ధాన్యం తడిసి ముద్దయ్యింది . దీంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డుతో పాటు తెల్కపల్లి, కొల్లాపూర్ అచ్చంపేట ప్రాంతాలలో ధాన్యం తడిసింది. ఒక వైపు వర్షం, మరో వైపు ఈదురు గాలులు వీయడంతో పలువురు అస్వస్థతకు గురి అయ్యారు. సాధారణంగా జనవరి మాసంలో వర్షాలు కురవవు అని భావించిన అధికారులు కూడా అకాల వర్షంతో రైతులకు భరోసా కల్పించడం లేదు. సముద్రంలో ఏర్పడిన వాయుగుండం వల్ల జిల్లాలో వాతావరణం ఒక్కసారిగా మార్పుకు గురయ్యింది. రైతులు తరలించిన ధాన్యానికి అధికారులు కవర్లను కూడా అందించలేని పరిస్థితి నెలకొనడంతో ఒక వైపు రైతులు తరలించిన ధాన్యాన్ని వ్యాపారస్తులు కొనుగోలు చేయడం లేదు. మరో వైపు పంట పొలాల్లో చేతికి వచ్చిన పంటకు కూడా నష్టం వాటిల్లింది. ఎడతెరిపి లేని వర్షం వల్ల పంటలకు నష్టం వాటిల్లింది. రైతులు తరలించిన ధాన్యానికి షెడ్డులు లేకపోవడం వల్ల వర్షానికి తడిసినట్లు, మరో వైపు ఆదివారం కావడం వల్ల సంబంధిత అధికారులు అందుబాటులో లేకపోవడంతో రైతులకు అపారనష్టం వాటిల్లింది.

చేతికి వచ్చిన పంటలు.. తీరని నష్టం

జిల్లాలో కురిసిన వర్షాలతో రైతులకు మేలు కంటే కీడే అధికంగా జరిగిందని పలువురు రైతులు వాపోయారు. రబీలో వేసుకున్న పంటలకు తీవ్ర నష్టం జరిగిందని, కల్లాలో ఉన్న ధాన్యం కూడా తడిసి ముద్దయ్యిందని రైతులు వాపోయారు. ఇటీవల పత్తి, వేరుశనగ పంటలకు గిట్టుబాటు ధరలు అందించకపోవడంతో రైతులు పొలాలలో ఉంచుకున్న ధాన్యం నేటి వర్షంతో తడిసి ముద్దయ్యింది. దీంతో రైతులకు నష్టం వాటిల్లినట్లు తెలిపారు.

రైతు రుణాలను మాఫీ చేయాలి

తెలంగాణాలో కేసీఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం ఏర్పడి 48 రోజులు కావస్తున్నా ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు సిద్ధంగా లేకపోవడం దారుణమని సీపీఐ నాయకులు కొమ్ము భరత్ విమర్శించారు. ఆదివారం నాడు నియోజకవర్గంలోని తాడూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. రెండో విడుత రైతుబంధు డబ్బులు కూడా పూర్తిగా రైతులకు అందడం లేదని ఆరోపించారు. గతంలో మాదిరిగా కాకుండా రైతు రుణాలను వెంటనే మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు బీమయ్య, లక్ష్మన్, కృష్ణయ్య, ఆంజనేయులు, శ్రీను, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికలకు సిద్ధం కావాలి

విజయక్రాంతి, కామారెడ్డి: రాబోయే ఎంపిటిసి, జడ్పిటిసి ఎనికలకు సిద్ధం కావాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కాటిపల్లి వెంకట రమణారెడ్డి కార్యకర్తలకు సూచించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని రాజారెడ్డి గార్డెన్‌లో కామారెడ్డి నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్, వార్డు సభ్యులను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కాటిపల్లి వెంకట రమణారెడ్డి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్పంచ్ అన్ని గ్రామాల నుంచి కింది స్థాయిలో క్యాడర్‌ను బలోపేతం చేసుకునే దిశగా ముందుకు వెళ్ళాలనిఅన్నారు. త్వరలో జరగబోయే ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల్లో అత్యధిక స్థానాలు కైవసం చేసుకునేలా శ్రమించాలన్నారు. గ్రామ స్థాయిలో నాయకత్వ లోపాన్ని సరిదిద్దుకోవాలన్నారు. బీజేపీ పట్ల ప్రజలు ఆకర్శితులవుతున్నారని దానిని ఉపయోగించుకోవాలని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో 58 ఎంపిటిసి, 5 జడ్పిటిసి, 33 మున్సిపల్ కౌన్సిలర్ స్థానాలకు పోటీ చేయడానికి సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ తేలు శ్రీనివాస్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పుల్లూరి జ్యోతి, నాయకులు లక్ష్మారెడ్డి, మహేశ్ గుప్తా, వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ఎస్పీ జన్మదిన వేడుకలు



విజయక్రాంతి, సిరిసిల్ల: రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఎస్పీ క్యాంపు కార్యాలయంలో పోలీస్ ఉన్నతాధికారులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో తనకు అండగా నిలిచిన సహోద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. స్నేహపూర్వక వాతావరణంలో తన పుట్టిన రోజు జరపడం సంతోషంగా ఉందన్నారు. కుటుంబ సభ్యులు అందుబాటులో లేకున్నా పోలీస్ కుటుంబం అంతా అండగా ఉండటం ఆనందాన్ని కలిగిస్తుందన్నారు. అనంతరం పోలీసులు కేక్ తినిపించి ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల డీఎస్పీ వెంకటరమణ, టౌన్ సిఐ శ్రీనివాస్ చౌదరి, ఎల్లారెడ్డిపేట, ఇల్లంతకుంట, ముస్తాబాద్ మండలాల ఎస్ఐలు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల కోసం కోటి రూపాయలు కేటాయిస్తాం



విజయక్రాంతి, కరీంనగర్: నగరంలో ప్రతీ ఒక్కరికి సంక్షేమంతో పాటు రక్షణ చాలా అవసరం అని, స్మార్ట్‌సిటిలో భాగంగా కరీంనగర్‌లో నగరపాలక సంస్థ నుంచి సీసీ కెమెరాల కోసం కోటి రూపాయలు కేటాయించి ఏర్పాటు చేస్తామని కరీంనగర్ మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్ అన్నారు. కరీంనగర్‌లోని 49వ డివిజన్ విద్యానగర్‌లో పోలీసులు ఆదివారం నేనుసైతం కార్యక్రమం ఏర్పాటు చేయగా నగరపోలీస్ కమిషనర్ కమలాసన్‌రెడ్డి, మేయర్ రవీందర్‌సింగ్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కాలనీలో నూతనంగా 64 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయగా రిబ్బన్‌కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా నేరాలను నియంత్రించవచ్చని, గత మూడు సంవత్సరాల కాలంలో ఈ కెమెరాల ఏర్పాటు ద్వారా నేరాల రేటు తగ్గిందని అన్నారు. నగరపాలక సంస్థ తరపున నగరంలో సిగ్నల్స్‌తో పాటు కమాండ్ కంట్రోల్‌ను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. నగరంలోని ప్రతీ వీధిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కెమెరాలు లేని డివిజన్ లేకుండా చేస్తామని అన్నారు. నగరంలోని ప్రతీ ఒక్క వాహనాదారులు వాహనాలు నడిపే ముందు ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమదాల నుండి రక్షణ పొందాలని అన్నారు. కార్యక్రమంలో కార్పోరేటర్ బత్తుల భాగ్యలక్ష్మి, ఎసీపీ అశోక్‌కుమార్, సీఐ మహేష్‌గౌడ్, శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మన్‌కి బాత్ అద్భుతం: లక్ష్మణ్

విజయక్రాంతి, ముషీరాబాద్: ప్రధానమంత్రి మోదీ ఈ సంవత్సరంలో మొదటి 52వ మన్‌కి బాత్ కార్యక్రమం అద్భుతంగా జరిగిందని డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. ఆదివారం హైదరాబాద్ ముషీరాబాద్ నియోజకవర్గంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన్‌కి బాత్ కార్యక్రమంలో లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడిన విషయాలను తెలియజేస్తూ అన్ని వర్గాలు ప్రజలను విద్యావంతులను చేస్తే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. విద్యార్థులు పరీక్షలకు మానసికంగా సన్నద్ధం చేసిన తీరు బాగుందన్నారు. ప్రధాని సామాజిక అసమానతలు లేకుండా కులతత్వం లేకుండా అంబేద్కర్ ఆశయాలు నూతన సమాజ నిర్మాణానికి కృషి చేస్తున్నారన్నారు. ఇస్రోకు అధిక ప్రాధాన్యత ను ఇస్తున్నారని కొనియాడారు. ప్రతి కుటుంబానికి మరుగుదొడ్ల నిర్మాణం తప్పనిసరి అని ప్రధాని పిలుపునివ్వడం విప్లవించారు. విద్యార్థులు, మహిళలు విద్యకు అధిక ప్రాధాన్యత ను ఇస్తే దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని ప్రధాని అన్నారని గుర్తు చేశారు.

రిటైర్మెంట్ 61కి పెంపు

(మొదటిపేజీ తరువాయి) ప్రభుత్వం న్యాయ సలహా తీసుకున్నట్లు తెలిసింది. 61సంవత్సరాలకు పెంచటం వల్ల ఏమైనా న్యాయపరమైన చిక్కులు వస్తే దానిని 60 సంవత్సరాలుగా చేయాలనే ప్రతిపాదన అధికారులు పరిశీలించారు. కొన్ని రాష్ట్రాలలో 60 సంవత్సరాలుగా ఉన్నందున 61 సంవత్సరాలకు పెంచితే నిరుద్యోగ సంఘాలు న్యాయ స్థానాన్ని ఆశ్రయించే అవకాశం ఉందని,అందువల్ల ఇక్కడ కూడా 60కి పెంచితే సరిపోతుందని,తేడా ఒక్క సంవత్సరం అయినందున ఉద్యోగ సంఘాలను కూడా ఒప్పించవచ్చు అని అధికారులు ప్రతిపాదించారు.అయితే ఎన్నికల మేనిఫెస్టోలో 61 సంవత్సరాలకు పెంచుతామని హామీ ఇచ్చినందున దానికే కట్టుబడి ఉండాలని సీఎం స్పష్టం చేసినట్టు తెలిసింది.ఉద్యోగుల్లో 33 సంవత్సరాలు సర్వీసు పూర్తిచేసినవారిని రిటైరు చేయాలనే ప్రతిపాదన పై కూడా అధికార వర్గాల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తం అయినట్లు తెలిసింది.ప్రస్తుతం 21 సంవత్సరాలు లోపే కొంతమంది ఉద్యోగులు చేరుతున్నారని వారికి నష్టం జరుగుతుందని,అదేవిధంగా కారుణ్య నియామకం కింద ఉద్యోగం పొందినవారికి కూడా ఈ ప్రతిపాదన నష్టం కలిగిస్తుందని సీనియర్ అధికారులు అభిప్రాయం పడినట్టు తెలిసింది.

ఉద్యోగులకు నష్టం

పదవీవిరమణ కు వయస్సును మాత్రమే పరిగణలోనికి తీసుకోవాలని,సర్వీసు నిబంధన ఉద్యోగులకు నష్టం కలుగ చేస్తుందని తెలంగాణ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షుడు సి.సాయిసంపత్ కుమార్ స్వామి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వం ఉద్యోగులకు నష్టం కలుగ చేయదని తద్వారా పదవి విరమణ వయసు పెంపుకు నిర్ణయం తీసుకుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.



కార్మికులను అక్రమంగా తొలగించడం సరికాదు

- వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

విజయక్రాంతి, సిద్దిపేట: దుబ్బాక సమీపంలో ఉన్న సోలార్ ప్లాంట్‌లో పని చేస్తున్న కార్మికులను తొలగించడం సరైంది కాదని సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి గొడ్డుబర్ల భాస్కర్ అన్నారు. ఆదివారం తొలగించిన వారిని విధులోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోలార్ ప్లాంట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సోలార్ ప్లాంట్‌లో కార్మికులను యాజమాన్యం అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. విధుల్లోంచి తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస సౌకార్యలు కల్పించి నెలకు కార్మికులకు రూ.18వేల కనీస వేతనం ఇవ్వాలని అన్నారు. సోలార్ ప్లాంట్ పని చేస్తున్న కార్మికులను యాజమాన్యం ఒత్తిడి తీసుకొచ్చిలే కొంత మంది ఆత్మహత్యలు చేసుకున్నారని ఆయన గుర్తు చేశారు. కార్మిక చట్టం ప్రకారం లేబర్ అలెవెన్సు కూడా ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు నాగరాజు, యాదగిరి, మహేందర్, ప్రవీణ్, రాజు, విజయ్, నరేష్, ప్రసాద్, స్వామి, వేణు, రవి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్‌కు గాయాలు

విజయక్రాంతి, సిద్దిపేట: విధులు నిర్వహించుకొని వాహనంపై వస్తున్న ఇద్దరు కానిస్టేబుల్‌లను లారీ ఢీకొని గాయాలపాలైన సంఘటన సిద్దిపేట జిల్లా కుకునూర్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాలు ఇలాగ ఉన్నాయి. దుబ్బాక సర్కిల్ పరిధిలోని భూంపల్లి పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పని చేస్తున్న రాజు, రవీందర్‌లు కొమురవెళ్లి దేవస్థానం వద్ద బందోబస్తుకు వెళ్లి తిరిగి బైక్‌పై వస్తున్న క్రమంలో కొమురవెళ్లి కమాన్ వద్ద ఏపీ07ఎవై2731 నంబర్ గల లారీ ఢీకొనడంతో వారికి తీవ్ర గాయాలు అయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం సిద్దిపేటలోని సుర్య ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో వారిని హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిని కమిషనర్ జోయల్ డేవిస్, అడిషనల్ డీసీపీ నర్సింహారెడ్డి, ఏసీపీ రామేశ్వర్ పరామర్శించారు.

హామీలు నెరవేర్చని నేతలకు.. గుణపాఠం తప్పదు

(మొదటిపేజీ తరువాయి) ఇచ్చిందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ' మేము ఎప్పటికి అధికారంలోకి రాలేమని అప్పుడు చాలా బలంగా నమ్మాము. అందుకే ఆ ఎన్నికల్లో తీర్చలేని హామీలు గుప్పించాము. అయితే ప్రస్తుతం మేం అధికారంలో ఉన్నాం. నాటి హామీలు ఏమయ్యాయని ప్రజలు గుర్తు చేస్తున్నారు. అయితే దీనిపై మేము నవ్వుకుంటూ పక్కకు వెళ్లిపోతున్నాం' అంటూ కుండబద్ధలు కొట్టారు. అయితే నాడు ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు అధికార పార్టీకి చాలా ఇబ్బంది కల్గించాయి. కాగా ప్రస్తుతం లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో హామీలపై నితిన్ గడ్కరీ తన సహచర నేతలను మరోసారి పరోక్షంగా హెచ్చరించారు. అమలు చేయలేని హామీలు ఎంత మాత్రం ఇవ్వకూడదన్నారు.

విద్యావ్యవస్థను బలోపేతం చేయాలి

- ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



ఢిల్లీ: భారత విద్యావ్యవస్థను ప్రక్షాళించాల్సిన అవసరం ఉందని, బలోపేతం చేయాలని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అభిప్రాయపడ్డారు. పీజీడీఏవీ కళాశాల వార్షికోత్సవంలో పాల్గొన్న ఆయన భారతదేశ చరిత్ర, సంస్కృతి, ఆచార వ్యవహారాలు, విలువలతో విద్యావ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. స్వాతంత్ర్య సమరయోధులతో పాటు ఇతర గొప్ప నాయకుల త్యాగాలు, జీవిత చరిత్రలు పాఠ్యాంశాల్లో చేర్చాలని సూచించారు. విద్యాలయాలు జ్ఞానమందిరాలుగా విలసిల్లాలన్నారు. శాంతి, అభివృద్ధికి కేంద్రాలుగా మారాలన్నారు. చదువుతో సంబంధంలేని కార్యక్రమాలను విశ్వవిద్యాలయ ప్రాంగణాల్లో నిర్వహించొద్దని సూచించారు. విద్యార్థుల్లో మంచిగుణాలు, మంచి ప్రవర్తన నింపడమే విద్యాధర్మంగా గుర్తించాలన్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్, ఎన్‌సీసీ లాంటి కార్యక్రమాల్లో పిల్లలు కచ్చితంగా భాగం కావాలన్నారు. వీటి వల్ల వారిలో క్రమశిక్షణ, సేవాగుణం అలవడుతాయన్నారు. వ్యక్తి సమగ్ర వ్యక్తిత్వ నిర్మాణంలో విద్య కీలక పాత్ర పోషించాలన్నారు. చదువుతో పాటు ఆటలు, యోగా వంటి అలవాట్లను సాధన చేయాలని సూచించారు. రోజు రోజుకీ పుట్టుకొస్తున్న సమస్యల్ని సమయస్ఫూర్తితో పరిష్కరించాలని కోరారు. అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. జీవనశైలి వ్యాధులు, మారుతున్న ఆహారపు అలవాట్లు, పెరుగుతున్న ఒత్తిడి పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వీటిని ఎదుర్కొనేలా జాగ్రత్త వహించాలన్నారు. యువతలో అంతర్జాలం పట్ల పెరుగుతున్న మోజును నియంత్రించాల్సిన అవసరం ఉందన్నారు. సాంకేతికత వల్ల తలెత్తే ప్రతికూలతలను అధిగమించడంలో పిల్లలకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సహకరించాలని కోరారు.

ప్రొ.కేశవరావ్ జాదవ్‌కు నివాళి

విజయక్రాంతి, హైదరాబాద్: తెలంగాణ విముక్తి కోసం అహర్నిశలు కష్టపడి ఉద్యమమే ఊపిరిగా తెలంగాణ విముక్తి పోరాటాన్ని, పోరాట స్ఫూర్తిని ప్రొఫెసర్ కేశవ్ రావ్ జాదవ్ రగిల్చారని తెలంగాణ ఇంటి పార్టీ అధ్యక్షులు డా. చెరుకు సుధాకర్ అన్నారు. జాదవ్ జయంతిని పురస్కరించుకొని ఆయనకు తెలంగాణ ఇంటి పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చెరుకు సుధాకర్ మాట్లాడుతూ, తెలంగాణ కోసం 1969 నుండి 2014 వరకు ఎంతోమంది మహానుభావులు ఎన్నో త్యాగాలు చేశారన్నారు. వారి త్యాగాల ఫలితంగా స్వరాష్ట్రంలో ఉన్నామన్నారు. ట్యాంక్ బండ్ పైన జాదవ్ గారి విగ్రహాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరముందన్నారు. కార్యక్రమంలో యువజన విభాగం అధ్యక్షులు సందీప్ చమార్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగుతేజానికి పద్మశ్రీ



(మొదటిపేజీ తరువాయి) రక్తదానం నాలుగు దశాబ్దాలు పూర్తి చేసుకుంది. అంతటితో ఆగకుండా తాను ఎంత సహాయం చేయగలనో అంత మేరకు చేయాలని నిర్ణయించుకున్నారు. , పేద రోగులకు ఆసుప్రతిలో వేడి నీళ్లు, పాలు, బ్రెడ్‌తో పాటు వీలయితే పళ్లు కూడా అందించడం రోజువారీ ప్రక్రియగా పాటిస్తారు. ప్రకాశ్‌రావు చేస్తున్న సేవ పలువురికి స్ఫూర్తినిచ్చింది. ఆయన చేస్తున్న సేవకు తమ వంతుగా ఒకరు గీజర్ ఇస్తే, మరొకరు అంబులెన్స్ ఇచ్చి ప్రోత్సహించారు. అధికారులు ఏకంగా ఆసుపత్రిలో ఒక గదిని కేటాయించారు.

పిల్లల పరిస్థితి చూసి చలించి... విద్యదాతగా

ఆ బస్తీలో పిల్లలు చదువులకు వెళ్లడం లేదు. ఈ మాట చెప్పడం కన్నా పిల్లలు చదువుకోవడం కన్నా పనులకు వెళితే కొంత డబ్బును సంపాదించడమే మేలని భావించిన తల్లిదండ్రులు వారిని బడికి పంపించకుండా మధ్యలోనే నిలిపివేశారు. కొంత మంది పాఠశాలకే పంపించడం లేదు. ఈ పరిస్థితిని చూసి ప్రకాశ్‌రావు చలించిపోయారు. తన స్వంత డబ్బుతో పాఠశాల ప్రారంభించారు. కాని పాఠశాలను నడపడమంటే ఆషామాషీ విషయం కాదు.తన రెండుగదుల ఇంటిలో ఒక గదిని స్కూలుగా మార్చేశాడు. పిల్లలని ఒప్పించి ఇంటికి తీసుకువచ్చి, పుస్తకాలు కొనిపించి చదువు చెప్పడం మొదలుపెట్టాడు. ' ఎలా నడుపుతున్నారని ప్రకాశ్‌రావును అడిగితే....ఇదంతా నా సొంత డబ్బే. టీ స్టాల్ లో బన్ బిస్కట్ లతో పాటు వడలు కూడా ఉంటాయి. రోజూ అన్ని ఖర్చులు పోను రు. 600 దాకా మిగులుతుంది. అందులో స్కూల్ కోసం రు. 300 ఇస్తాను. నాకుటుంబానికైనా తగ్గిస్తాను, బడి ఖర్చు తగ్గించను. అది జీవితధ్యేయం. చిన్నపుడు డాక్టర్ కావాలని నాకు కల ఉండేది.పేదరికం, అనారోగ్యం వల్ల సాధ్యం కాలేదు. అందువల్ల ఈ పిల్లలను చదివిస్తున్నాను. కొంత మంది మెట్రిక్ లేషన్ పాస్ అయ్యారు కూడా,' అని స్కూల్ ప్రగతి గురించి వివరించారు. అయితే పాఠశాలను నడపడం అంత సులభం కాలేదు. పిల్లలను స్కూల్‌కు పంపించేందుకు తల్లిదండ్రులు నిరాకరించారు. దీనితో వారికి ఉచిత భోజనం కూడా ప్రారంభించి తల్లిదండ్రులను ఒప్పించారు. ప్రస్తుతం 70 మంది విద్యార్థులు, అయిదు గురు టీచర్లున్నారు. టీచర్ కు రు. 1500 ఇస్తాను. అందరికి భోజనం ఉచితంగా ఇస్తున్నారు. 'మధ్యాహ్న బోజనానినికి రోజూ రు. 8 కావాలి, అయితే, అంత లేదు. అందువల్ల ఉన్నంతలో చేస్తున్నాను. ఈ మధ్య కలెక్టర్ వచ్చి అభినందించారు. మధ్యహ్నం భోజనం పథకాన్ని మాస్కూల్ కు పొడిగించాలని కోరాను. అయితే, రూల్స్ ప్రకారం ప్రయివేటు స్కూళ్లకు పథకం వర్తించదని చెప్పారు,' అని అంటూ దీనితో తాను నిరుత్సాహ పడటం లేదు అని అన్నాడు.పొద్దున పూటంతా చాయ్ దుకాణం నడిపి, మధ్యాహ్నం టీచర్ అవతారం ఎత్తుతాడు ప్రకాశరావు. తెలుగు, ఒడియా, ఇంగ్లీష్, హిందీ భాషలు మాట్లాడే ప్రకాశరావు మినీ ఇండియాను తలపిస్తారు.

చరిత్రకెక్కిన బక్సిబజార్

దేవరపల్లి ప్రకాశ్ రావు చేసిన సేవలతో ఒరిస్సాలోని కటక్‌లో బక్సీ బజార్ బస్తీ చరిత్రకెక్కింది. తన టీ స్టాల్ తో ఆయన విప్లవం తీసుకువచ్చారు. తెలుగువాడైన ప్రకాశరావు ఒడిషాలో బతుకు పోరాటం సాగించి చేసిన సేవలకు పద్మశ్రీ దక్కింది. నేడు వార్తలకెక్కిన ఆ మురికివాడకు అంతర్జాతీయ విలేకరులు, సీనియర్ ప్రభుత్వాధికారులు, అంతర్జాతీయ ఎన్జీవోల ప్రతినిధులు బారులు కట్టారు.

అంతర్జాతీయ అవార్డు

ఈ మధ్య బిసెంట్ సెల్ఫ్ లెస్ సర్వీస్ అవార్డు 2016కి ఆయన ఎంపిక అయ్యారు. ఆయనకు గతంలో చాలా అవార్డులొచ్చాయి. ఇప్పుడాయన కీర్తి అంతర్జాతీయస్థాయికి చేరుకుంది. ఇపుడాయన వయస్సు 59 సంవత్సారాలు. అలసటలేదు, విశ్రాంతి లేదు. ఈ సేవ ఇలాగే కొనసాగుతుందని ఉత్సాహంగా చెబుతారు. నీకింత ఉత్సాహం ఎలా వచ్చిందంటే 'ఇద్దరు కూతుర్లున్న తండ్రికి కొంచెం గర్వం ఉండాలి. నాకు ఇద్దరు కూతుర్లు. బాగా చదువుకున్నారు. స్థిరపడ్డారు. అదే నా ఉత్సా హానికి అసలు కారణం. నాస్కూళ్లో కూడా అడపిల్లలకు ప్రాధాన్యం.' అని చెబుతారు. కటక్ ఒకసారి రండి, మా స్కూలు పిల్లలను చూడాలి అని ఆహ్వానిస్తారు.

వర్షాలతో అతలాకుతలం



(మొదటిపేజీ తరువాయి) వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. విదర్భ తూర్పు ప్రాంతంలో 1500 మీటర్ల ఎత్తున ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. దీని నుంచి తెలంగాణ మీదుగా కర్ణాటక వరకూ మరో ఉపరితల ద్రోణి ఏర్పడింది. దీంతో తెలంగాణతో పాటు కోస్తాంధ్రలో వర్షాలు కురుస్తున్నాయి. ఆకాశం మేఘావృతమై ఉంది. సోమవారం కూడా దక్షిణ తెలంగాణలో అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు ప్రకటించారు. ఉపరితల ద్రోణి ప్రభావంతో శనివారం రాత్రి హైదరాబాద్‌లో భారీ వర్షం కురిసింది. ఈ వర్షాల వల్ల పలు ప్రాంతాల్లో రహదారులన్నీ జలమయమైనాయి. దెబ్బతిన్న రోడ్లను వెంటనే పునరుద్ధరించాలని జీహెచ్ఎంసీ కమిషనర్ దాన కిషోర్ అధికారులను ఆదివారం ఆదేశించారు. జోనల్, డిప్యూటీ కమిషనర్లు క్షేత్ర స్థాయిలో పర్యటించి రోడ్ల మరమ్మతులు, పునరుద్దరణ పనులను వెంటనే చేపట్టాలని సూచించారు.

శనివారం రాత్రి కురిసిన వర్షాలతో పలు జిల్లాల్లో తీవ్రంగా పంట నష్టం వాటిల్లింది. పండించిన పంటను కల్లాల్లో ఆరబోసి మార్కెటుకు తీసుకెళ్లే సమయంలో వర్షాలు కురవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. వరి, మిర్చి, మొక్కజొన్న పంటలు తడిసి ముద్దవుతున్నాయి. వరంగల్ జిల్లాలో కల్లాల్లో పోసిన మిర్చిని కుప్ప చేసేందుకు రైతులు ప్రయత్నం చేస్తుండగానే పది నిమిషాలలో మిర్చి కల్లాలు నీటిగుంటల్లా మారిపోయాయి. వరదనీరు పెద్ద ఎత్తున వచ్చి చేరడంతో కల్లాల్లో పోసిన మిర్చి నీటిపై తేలుతుంటే మరోపక్క రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రాష్ట్రంలో ఈ ఏడాది గత ఏడాదికంటే రికార్డు స్థాయిలో వరి దిగుబడి పెరిగింది. వీటిని మార్కెట్‌కు తరలిస్తున్న తరుణంలోనే వర్షాలు రావడంతో రైతులు దిగులు చెందుతున్నారు. ఒకపక్కా రైతులు పండించిన పంటకు మద్ధతు ధర లేక నష్టాల పాలవుతున్న రైతన్నలకు అకాల వర్షాలతో ఈ ఏడాది కూడా గుదిబండగా మారే పరిస్థితి తలెత్తింది.

రాష్ట్రస్థాయి పోటీలను విజయవంతం చేయండి



విజయక్రాంతి, మిర్యాలగూడ: ఫిబ్రవరి 1 నుంచి మిర్యాలగూడలో జరిగే రాష్ట్రస్థాయి పద్య, సాంఘిక నాటిక పోటీలను విజయవంతం చేయాలని మిర్యాలగూడ సాంస్కృతిక కళాకేంద్రం వ్యవస్థాపకులు తడకమళ్ల రాంచందర్‌రావు, అధ్యక్షులు బి. భుజంగరావు, ప్రధాన కార్యదర్శి పులి కృష్ణమూర్తి కోరారు. ఆదివారం కళాకేంద్రం వద్ద నాటిక పోటీల పోస్టరావిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, సినిమా, టీవీ, నాటిక అభివృద్ధి సంస్థ, మిర్యాలగూడ సాంస్కృతిక కళాకేంద్రం సంయుక్త నిర్వహణలో ఈ పోటీలు నిర్వహించనున్నామన్నారు. ప్రతిరోజూ సాయంత్రం 6 నుంచి హౌజింగ్‌బోర్డు వెంకటేశ్వరస్వామి దేవాలయంలో పోటీలు ఉంటాయన్నారు. 1న ప్రారంభసభ, గణపతి మహత్యం పద్యనాటిక, 2న అశ్వద్దామ అపాండవ ప్రతిజ్ఞ పద్యనాటిక, ప్రేమకు పరాకాష్ట సాంఘిక నాటిక, బాలవర్ధి పద్యనాటిక, 3న జీవనవేదం, వైద్యో నారాయణోహరి సాంఘిక నాటికలు, భక్తకుచేల, భక్త పుండరీక పద్యనాటికలు, 4న 498(ఎ), ఐదో దిక్కు, శుభలగ్నం, అనుబంధం, పంజరం సాంఘిక నాటికలు, కలినలీయం, శ్రీ మహిషాసురమర్దిని పద్యనాటికలు, 6న ధర్మశాస్త్ర పద్యనాటిక, అనంతరం ముగింపు సభ, బహుమతుల ప్రదానం ఉంటుందన్నారు. కళాకారులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సోమిరెడ్డి, బసవయ్య, శ్రీనివాసశర్మ, శ్రీనివాసరావు, మామిడాల ఉపేందర్, రామావతారం, లక్ష్మినారాయణశర్మ, శేషయ్య, నాగేశ్వర్‌రావు, జానకిరామశర్మ, జగన్నాధరావు పాల్గొన్నారు.



విజయపురిసౌత్, నాగార్జునసాగర్ ఏపీఆర్‌జేసీ పూర్వ విద్యార్థులు, తమ బ్యాచ్‌కి చెందిన ఐపీఎస్ ఆఫీసర్ వివి రావుకు కీర్తిచక్ర (మరణానంతరం) వచ్చిన సందర్భంగా నివాళులర్పిస్తున్న దృశ్యం



సీబీఐ అధికారిపై బదిలీ వేటు

న్యూఢిల్లీ: ఐసీఐసీఐ బ్యాంక్ మాజీ సీఈవో చందా కొచ్చర్, ఆమె భర్త దీపక్ కొచ్చర్, వీడియోకాన్ అధినేత వేణుగోపాల్ ధూత్‌లపై ఎఫ్ఐఆర్ నమోదు చేసిన సీబీఐ అధికారి బదిలీ అయ్యారు. ఈ ముగ్గురిపై సీబీఐ కేసు నమోదు చేసిన మరుసటి రోజే ఈ పరిణామం జరగడం గమనార్హం. సుధాన్షు ధార్ మిశ్రా సీబీఐలో బ్యాంకింగ్, సెక్యూరిటీస్ ఫ్రాడ్ విభాగంలో ఎస్పీ హోదాలో బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. వీడియోకాన్, ఐసీఐసీఐ బ్యాంక్ రుణం కేసులో ఆ బ్యాంక్ మాజీ ఎండీ, సీఈవో చందా కొచ్చర్, ఆమె భర్త దీపక్ కొచ్చర్, వీడియోకాన్ అధినేత వేణుగోపాల్ ధూత్‌లపై నమోదైన ఎఫ్ఐఆర్‌పై ఈ నెల 22న ఆయన సంతకం చేయగా 24న సీబీఐ కేసు నమోదు చేసింది. అయితే ఈ ఎఫ్ఐఆర్‌పై సంతకం చేసిన మరుసటి రోజే ఈ కేసును పర్యవేక్షిస్తున్న ఎస్పీ సుధాన్షు దార్ మిశ్రాను జార్ఖండ్ రాజధాని రాంచీలోని సీబీఐ ఆర్థిక నేరాల విభాగానికి బదిలీ చేస్తున్నట్లు సీబీఐ ఉత్తర్వులు జారీ చేయడం చర్చనీయాంశంగా మారింది. వీడియోకాన్‌కు రూ. 3,250 కోట్ల రుణం మంజూరు చేయడంలో అవకతవకలు జరిగాయని ఆరోపణలు రావడంతో గతేడాది అక్టోబర్‌లో ఐసీఐసీఐ బ్యాంక్ సీఈవో, మేనేజింగ్ డైరెక్టర్ పదవి నుంచి చందా కొచ్చర్ తప్పుకున్న సంగతి తెలిసిందే. వీడియోకాన్ గ్రూపునకు రూ. 1875 కోట్ల విలువైన ఆరు రుణాలను మంజూరులో కొచ్చర్ దంపతులు క్విడ్‌ప్రోకోకు పాల్పడినట్టు సీబీఐ ఆరోపిస్తోంది. రుణాలు మంజూరైన తర్వాత వీడియోకాన్ గ్రూప్ చందా కొచ్చర్ భర్త దీపక్ కొచ్చర్‌కు చెందిన న్యూపవర్లో పెట్టుబడులు పెట్టడం సీబీఐ దర్యాప్తు చేస్తోంది. చందా కొచ్చర్ అధ్యక్షతన గల కమిటీ వీడియోకాన్ ఇంటర్నేషనల్ ఎలక్ట్రానిక్స్‌కు 2009లో రూ.300 కోట్లు, 2011లో రూ.750 కోట్లు రుణంగా మంజూరు చేసిందని, ఈ విషయంలో నిబంధనలు పాటించలేదని సీబీఐ పేర్కొంది. ఇచ్చిన రుణాల్లో చాలా వరకు తిరిగి వసూలు కాకపోవడంతో బ్యాంకుకు రూ.1,730 కోట్లు నష్టం వచ్చినట్టు ఆరోపించింది. రుణాలు మంజూరుకు ప్రతిఫలంగా వీడియోకాన్ వ్యవస్థాపకుడు వేణుగోపాల్ ధూత్ సూపర్ ఎనర్జీ పేరుతో చందా కొచ్చర్ భర్త దీపక్ కొచ్చర్‌కు చెందిన నూపవర్ కంపెనీలో రూ.64 కోట్లు పెట్టుబడి పెట్టారని, ఇది అవినీతి కిందికే వస్తుందని ఆరోపిస్తూ సీబీఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది.

అందని ద్రాక్షగా అన్నపూర్ణ పథకం!

- దుబ్బాకలో రూ. 5లకు అన్నం పెట్టరా?



విజయక్రాంతి, సిద్దిపేట: రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన అన్నపూర్ణ పథకం దుబ్బాక నియోజకవర్గనికి అందని ద్రాక్షగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం జిల్లా కేంద్రాలే పరిమితం చేసింది తప్పా నియోజకవర్గ కేంద్రాలకు అమలు చేయాదా అని ప్రజలు, కార్మికులు ప్రశ్నిస్తున్నారు. పేద కార్మికులు పొట్ట చేతబట్టుకోని పని కోసం నిద్ర లేవగానే వచ్చే కార్మికుల కోసం ప్రభుత్వం మధ్యాహ్నం ఐదు రూపాయలకు కడుపునిండా కార్మికుల తినాలనే ఉద్దేశ్యంతో అన్నపూర్ణ పథకాన్ని ప్రారంభించింది. కానీ పథకం కొన్ని జిల్లాలాకే పరిమితమైంది. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం జిల్లాలాకేనా? నియోజకవర్గ కేంద్రాలకు కూడానా అని కార్మికులు ప్రశ్నిస్తున్నారు. కార్మికుల కడుపుకొట్టే ప్రభుత్వం టీఆర్ఎస్ ప్రభుత్వమని కార్మికులు అట్టున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గతంలో కేంద్ర కార్మిక సహాయ మంత్రిగా కూడా చేశారు. రాష్ట్రంలో టీఆర్ఎస్, కేంద్రంలో బీజేపి ప్రభుత్వాలు కార్మికుల కడుపు కొట్టే విధంగా పని చేస్తున్నాయి. కార్మికులు లేకపోతే దేశంలో, రాష్ట్రంలో ఏ పనైనా జరగదు. కార్మికుల కడుపు మాడ్చితే ఏ ప్రభుత్వాలకైనా కాలం చెల్లినట్లే. ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి పని కోసం వచ్చే కార్మికుల కడుపు నిపాలని కార్మికులు కోరుతున్నారు.

కాంట్రాక్టర్ల కడుపులే నిండుతున్నాయి

–ఏఐటీయుసీ జిల్లా జిల్లా కార్యదర్శి శ్రీనివాస్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలకు కార్మికులాంటే అలుసైపోయిందని, కార్మికుల పొట్టకొట్టడమే ధ్యేయంగా పని చేస్తున్నాయని ఏఐటీయూసి జిల్లా కార్యదర్శి మచ్చ శ్రీనివాస్ అన్నారు. కార్మికుల పొట్టకొట్టే ప్రభుత్వాలు ముందుకు ఇంత వరకు ముందుకు సాగలేదని అన్నారు. ప్రభుత్వాలకు కార్మికులంటే అలుసా అని ప్రశ్నించారు. దుబ్బాకకు రోజు వందల మంది కార్మికులు వచ్చి వారి వారి పనులను చేసుకుంటారని అన్నారు. ఉదయం 6గంటలకు వచ్చిన కార్మికులు పొద్దంతా పని చేసి ఆకలితో రాత్రి ఇంటికి వెళుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం స్పందించి రాజకీయ నాయకుల కోసం కాకుండా, పొద్దంతా కష్టపడే కార్మికుల ఆకలి తీర్చేందుకు దుబ్బాక నియోజకవర్గ కేంద్రంలో అన్నపూర్ణ పథకం కిందం ఏర్పాటు చేసిన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.



క్రీడా సౌకర్యాల కోసం నిరీక్షణ

విజయక్రాంతి, పటాన్‌చెరు: పటాన్‌చెరు, రామచంద్రాపురం పట్టణ, మండలాలలో క్రీడా మైదానాలు క్రీడాకారులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఆటలకు దూరం కాలేక శ్మశానవాటికల్లో, చెట్ల పుట్టల్లో క్రీడలు ఆడుతున్నారు. గత కొంత కాలంగా పట్టణ, మండల వాసులు క్రీడా మైదానం కావాలని మొర పెట్టుకుంటున్న నేతలు మాత్రం పట్టించుకున్న పాపానపోవడం లేదు. పటాన్‌చెరు పట్టణంలో క్రీడాకారులకు అందుబాటులో ఉన్న మైత్రి మైదానంలో కనీస వసతులు లేవని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుమారు ఎనిమిదేళ్ల క్రితం జాతీయ రహదారిని అనుకొని బీరంగూడ సమీపంలో ఉన్న ప్రభుత్వ స్థలంలో మినీ స్టేడియాన్ని ఏర్పాటు చేస్తామని ప్రజాప్రతినిధులు హామీ ఇచ్చారు. కానీ ఆ స్థలాన్ని ప్రభుత్వం రెవెన్యూ అసోసియేషన్‌కు కేటాయించడంతో నాయకులు వెనక్కి తగ్గారు. చేసేదేమిలేక నాయకులు ఈ అంశాన్ని పక్కన పడేశారు. తెల్లాపూర్ గ్రామంలో సైతం మినీ స్టేడియాన్ని ఏర్పాట చేస్తామని అదే సమయంలో ప్రజాప్రతినిధులు, అధికారులు హడావిడి చేశారు. కానీ నాయకులు మారిన అక్కడ మాత్రం మినీ స్టేడియాన్ని ఏర్పాటు చేయలేదు. దానితో క్రీడాకారులు, యువకులు చెట్ల మధ్యలో శ్మాశానాల్లో ఆడుకుంటున్నారు. ఆటల సమయంలో వారికి ఏమన్నా జరిగితే ఎవరూ బాధ్యులని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. మండలాల పరిధిలోని గ్రామాల్లో అయిన కొంత భూమిని కేటాయించి క్రీడా మైదానాలను అభివృద్ధి పరిస్తే క్రీడాకారులకు చేయూతనిచ్చిన వారు అవుతారని స్దానికులు క్రీడా మైదానం లేకపోవడంతో చిన్నారులు సైతం క్రీడలకు దూరమవుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు స్పందించి దీనిపై ప్రత్యేక దృష్టి సారిస్తే తప్ప సమస్య పరిష్కారం కాదని పలువురు పేర్కొంటున్నారు.

ఉపరితల ద్రోణి కారణంగా నేడు తెలంగాణలో పలుచోట్ల వర్షాలు

విజయక్రాంతి, హైదరాబాద్: ఉపరితల ద్రోణి కారణంగా హైదరాబాద్‌లో నేడు అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. విదర్భ తూర్పు ప్రాంతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడిందని, తెలంగాణ మీదుగా కర్ణాటక వరకు మరో ఉపరితల ద్రోణి ఏర్పడిందని తెలిపారు. ఈ ద్రోణి కారణంగా హైదరాబాద్‌లో, తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపారు.



బోడుప్పల్ అభివృద్ధికి తోడ్పడాలి

- మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

విజయక్రాంతి, బోడుప్పల్: బోడుప్పల్ పట్టణ అభివృద్ధిలో ప్రజలందరూ బాగస్వాములు అయినప్పుడే బోడుప్పల్ లో అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందని మేడ్చల్ శాసన సభ్యులు చామకూర మల్లారెడ్డి అన్నారు. ఆదివారం బోడుప్పల్ లోని ఎస్ఎస్ఎస్ గార్డేన్‌లో జరిగిన బోడుప్పల్ కాలనీ ప్రతినిధుల సర్వసభ్య సమావేశంలో ముఖ్యఅతిధిగా హజరైన ఎమ్మెల్యే కాలనీ వాసులు చెప్పిన సమస్యలపై వివరణ ఇచ్చారు.

పెద్ద పట్టణంగా ఉన్న బోడుప్పల్‌లో త్వరలోనే డీగ్రి, జూనియర్ మరియు పాలిటెక్నిక్ కళశాల ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటానని అదే విధంగా సూమారు లక్షకు పైగా జనాభా కలిగిన బోడుప్పల్‌లో ప్రభుత్వ అసుపత్రి ఏర్పాటు చేసేలా అధికారులతో మాట్లాడుతానని అన్నారు. అదే విధంగా బోడుప్పల్ లోని ప్రజలకు అహ్లాదం పంచేలా ఉండేందుకు గాను పార్కులను అభివృద్ధి చేస్తానని హమీ ఇచ్చారు. పార్కు స్థలాలను పరిరక్షించాలని కోరుతూ విజయక్రాంతిలో వచ్చిన కథనంతో టెలిఫోన్ నగర్ కాలనీ వాసులు ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేయగా సదరు విషయంపై లోతుగా విచారణ జరిపించాలని కమీషనర్ కు అదేశాలు జారీ చేశారు. ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు గాను వచ్చే నెల 15 తర్వాత ప్రతి కాలనీలోకి పర్యటించి సమస్యలు తెలుసుకుని సమస్యల పరిష్కారానికి సూచనలు, సలహాలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ కమీషనర్ ఆర్.ఉపేందర్ రెడ్డి, ఘట్కేసర్ జడ్పీటీసీ మంద సంజీవ రెడ్డి, విధ్యుత్ ఏఈ నాయక్, వాటర్ బోర్డు అధికారి బ్రహ్మానంద రెడ్డి, ఎంపీటీసీలు శారద, శోభారాణి, నీలిమా, విజయ్ యాదవ్, జయమ్మ, కొత్త దుర్గమ్మ, టీఆర్ఎస్ పట్టణ శాఖ అద్యక్షులు చెర్ల అంజనేయులు యాదవ్, కార్యదర్శి పులకండ్ల జంగారెడ్డి, బోమ్మక్ నర్సింగ్ రావు, రాసాల వెంకటేష్ యాదవ్, మారుతి నగర్ కాలనీ గౌరవ సలహాదారు కల్యాణి రాములు, నాయకులు మీసాల కృష్ణలు పాల్గొన్నారు.



కాలనీల్లో కనీస వసతుల కరువు

- ఇబ్బందుల్లో కొండాపూర్ ప్రేమ్‌నగర్ వాసులు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

విజయక్రాంతి, శేరిలింగంపల్లి: హైదరాబాద్ నగరాన్ని సుందర నగరంగా చేస్తామని, అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని అనేక సందర్భాల్లో ప్రజా ప్రతినిధులు, సాక్షాత్తు మంత్రులు చేసిన ప్రకటనలు ప్రకటనలుగానే మిగిలిపోతున్నాయి. గత ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక వాగ్దానాలు చేసిన ప్రజా ప్రతినిధులు, ప్రజలకు కనీస వసతులు కూడా కల్పించడంలో విఫలమౌతున్నారు. అందుకు ఉదాహరణగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని తీసుకోవచ్చు. హైటెక్ సిటీకి కూతవేటు దూరంలో ఉన్న కొండాపూర్ డివిజన్ ప్రేమ్‌నగర్ ప్రజలు కనీస వసతులకు నోచుకోలేక పోతున్నారు. ఇక్కడి బస్తీ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లు, డ్రైనేజీ, నీటి వసతి లేక నానా అవస్థలు పడుతున్నారు. ఈ విషయాలను స్థానికులు అనేక మార్లు అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్ళినా చర్యలు తీసుకోలేదని స్థానికులు వాపోతున్నారు.



ఇక్కడి బస్తీలో మురుగునీటి కాలువలు లేక ఇళ్ళల్లో నుంచి వచ్చే మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తున్నాయి. దీంతో బస్తీలో దుర్వాసన వెదజల్లుతోంది. అసలే మట్టి రోడ్లు, వాహనాల రాకపోకలతో రోడ్లు కాస్తా గోతులమయం కావడంతో ప్రజల రాకపోకలకు అనేక ఇబ్బందులు పడుతున్నారు.

వర్షం పడితే ఇక్కడి బస్తీలోని రోడ్లు అన్నీ చిత్తడి చిత్తడిగా మారిపోతున్నాయి. బయటికి వేళ్ళాలంటేనే బయపడాల్సి వస్తుందని ఇక్కడి ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యలను స్థానిక కార్పొరేటర్, ఎమ్మెల్యే, జీహెచ్ఎంసీ అధికారులకు విన్నవించినా ఫలితంలేదని ఆరోపించారు.

ప్రేమ్‌నగర్ సమస్యలు పరిష్కరిస్తాం: కార్పొరేటర్ అమీద్‌పటేల్

కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్‌నగర్‌లో నెలకొన్ని సమస్యలన్నిటిని పరిష్కరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని, త్వరలో అన్ని సౌకర్యాలు కల్పిస్తామని స్థానిక కార్పొరేటర్ అమీద్ పటేల్ తెలిపారు. బస్తీలోని రెండు ప్రధాన రహదారులు వేసేందుకు ప్రణాళికలు వేశామని, అందుకు నిధులు కూడా మంజూరు అయ్యాయని, త్వరలో పనులు ప్రారంబిస్తామని తెలిపారు. త్వరలో తాగునీటి సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు.

బలోపేతంపై టీఆర్ఎస్ దృష్టి

- ఫిబ్రవరిలో విస్తృతంగా సభ్యత్వ నమోదు
- కొత్త సర్పంచులకు బాధ్యతలు
- త్వరలో గ్రామ, మండల, జిల్లా కమిటీల ఏర్పాటు
- క్యాడర్‌లో జోష్ నింపేందుకు కేటీఆర్ ప్రయత్నాలు



విజయక్రాంతి, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) ని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కే తారకరామారావు దృష్టి కేంద్రీకరించారు. అసెంబ్లీ ఎన్నికల్లో భారీ విజయం సాధించిన టీఆర్ఎస్‌ను అదే ఊపుతో సంస్థాగతంగా పటిష్టం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. కేటీఆర్ కార్యనిర్వాహక అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత పార్టీని అన్ని వర్గాలకు చేరువ చేసే పనిలో పడ్డారు. ఇంతలోనే గ్రామ పంచాయతీ ఎన్నికలు రావడంతో ఆయా నియోజకవర్గాల్లోని టీఆర్ఎస్ శ్రేణులకు దిశా నిర్దేశం చేయడంలో కేటీఆర్ సఫలీకృతమయ్యారు. గ్రామ పంచాయతీల్లో సర్పంచులను ఏకగ్రీవం చేస్తే పారితోషికాన్ని మరో రూ.15 లక్షలు పెంచుతామని ప్రకటించారు. అంతేకాకుండా ఏకగ్రీవం చేసేందుకు ఆయా ఎమ్మెల్యేలు విధిగా చొరవ తీసుకోవాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా తొలి, మలి విడత పంచాయతీ ఎన్నికల్లో 1300లకు పైగా పంచాయతీలు ఏకగ్రీవం కాగా, 63 శాతం మేరకు గ్రామ పంచాయతీలను టీఆర్ఎస్ మద్ధతుదారులు కైవసం చేసుకున్నారు. దీన్నిబట్టి కేటీఆర్ ఏ మేరకు దృష్టి పెట్టారో తెలుస్తోంది. ఈనెల 30న జరగనున్న తుది విడత ఎన్నికల్లో కూడా టీఆర్ఎస్ మద్ధతుదారులకే గెలుపు అవకాశాలు మెండుగా ఉన్నట్లు కనిపిస్తోంది. పంచాయతీ ఎన్నికలను ప్లాట్‌ఫారమ్‌గా మార్చుకొని టీఆర్ఎస్‌ను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లేందుకు కేటీఆర్ యత్నించినట్లు తెలుస్తోంది. ఇదే ఊపుతో మరింత బలోపేతం చేసేందుకు పక్కా ప్రణాళికను రూపొందిస్తున్నారు.

పార్టీ సభ్యత్వంపై ప్రధాన దృష్టి

టీఆర్ఎస్‌ను సంస్థాగతంగా పటిష్టం చేసేందుకు పార్టీ సభ్యత్వంపై ప్రధాన దృష్టి కేంద్రీకరించాలని కేటీఆర్ యోచిస్తున్నారు. దీంట్లో భాగంగానే ఫిబ్రవరి నెలలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలని ఆ పార్టీ భావిస్తోంది. పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన సర్పంచులకు ఆయా గ్రామాల్లో సభ్యత్వ కార్యక్రమాలను అప్పగించనున్నట్లు తెలిసింది. దీనివల్ల భారీగా సభ్యత్వ నమోదు కానున్నట్లు పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ఫిబ్రవరి నెలాఖరులోగా పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ రానున్న నేపథ్యంలో ఆ ఎన్నికలకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేసేందుకు ప్రణాళికను రూపొందిస్తున్నది. రాష్ట్రంలోని 17 పార్లమెంటు స్థానాల్లో 18 సీట్లను కైవసం చేసుకునే దిశగా పార్టీ శ్రేణులను సమాయత్తం చేయాలని ఆయా ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంఛార్జీలకు బాధ్యతలను అప్పగించాలని కేటీఆర్ యోచిస్తున్నట్లు సమాచారం. దీని కోసం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో తమ ప్రభుత్వం గతంలో చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను కూడా ప్రచారం చేయాలని క్యాడర్‌కు సూచించనున్నట్లు తెలిసింది. దీంతో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో టీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్ పెంచేందుకు ఆ పార్టీ పన్నాగం పన్నుతున్నది.

సంస్థాగత పదవుల భర్తీకి కసరత్తు

టీఆర్ఎస్ పార్టీలో గడిచిన ఐదేళ్ల నుంచి సంస్థాగత పదవులను భర్తీ చేయలేదు. ఉమ్మడి జిల్లా అధ్యక్షులను మాత్రమే ఎన్నుకొని కార్యవర్గాన్ని ఎన్నుకోలేదు. దీంతో కిందిస్థాయి క్యాడర్ నిరాశతో ఉన్నారు. వీటిని దృష్టిలో పెట్టుకొని సంస్థాగతంగా అన్ని పదవులను పార్టీలో కష్ట పడిన వారికి ఇవ్వాలని పార్టీ అధిష్ఠానం యోచిస్తున్నది. దీంతో పార్లమెంటు ఎన్నికల్లోపు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో సంస్థాగత పదవులకు ముహుర్తం ఖరారు చేసే పనిలో కేటీఆర్ ఉన్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. మరో వారం, పదిరోజుల్లో మంత్రివర్గ విస్తరణ, కార్పొరేషన్ పదవులను కట్టబెట్టాలని ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు యోచిస్తున్నారు. దీంతో ప్రభుత్వం, పార్టీ సమన్వయంతో ప్రజల్లో పనిచేస్తేనే మంచి ఫలితాలు వస్తాయని ఆ పార్టీ వర్గాలు భావిస్తున్నారు. వీటిని వీలైనంత త్వరగా అమలు చేసేందుకు కేటీఆర్ సన్నద్ధమౌతున్నట్లు తెలిసింది.

ఐటీ ఉద్యోగులకు వారానికి 4 రోజులే విధులు

- దావోస్‌లో చర్చ

విజయక్రాంతి, హైదరాబాద్: ఐటీ ఉద్యోగులకు వారానికి 4 రోజులకు పనిదినాలను కుదించాలని ఉద్యోగులు చేస్తున్న డిమాండ్‌ను ఐటీ కంపెనీల పారిశ్రామికవేత్తలు యోచిస్తున్నట్లు తెలిసింది. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచవాణిజ్య సదస్సులో ఐటీ ఉద్యోగులు గత కొంత కాలం చేస్తున్న డిమాండ్‌పై చర్చించారు. ఐటీ ఉద్యోగులకు పని ఒత్తిడిని తగ్గించాలని, వారాంతపు సెలవులను మూడు రోజులు ఇవ్వాలని ప్రతిపాదన కొంత కాలం నుంచి ఉన్నప్పటికీ కంపెనీలు పెద్దగా పట్టించుకోలేదు. మారుతున్న టెక్నాలజీని దృష్టిలో ఉంచుకొని పని గంటలపై కూడా యోచించాలని అయా కంపెనీలు చర్చించినట్లు తెలిసింది. దావోస్ జరిగిన సదస్సులో పాల్గొన్న కంపెనీలు పనిగంటలపై కూడా సుదీర్ఘంగా చర్చించాయి. ప్రస్తుతం రోజుకు 8గంటల పనిదినాలను 10గంటలకు మార్చి మూడు రోజులు సెలవులు ఇవ్వాలని కొన్ని కంపెనీల పారిశ్రామికవేత్తలు సూచించారు. కానీ పని ఒత్తిడి పెరిగి అసలుకే మోసం జరుగుతుందని, పని గంటలను పెంచడం సరైంది కాదని వాదన కూడా వచ్చింది. దీంతో నాలుగు రోజుల పనిదినాలపై ఇప్పటికిప్పుడే నిర్ణయం తీసుకోలేమని అయా వాణిజ్య కంపెనీలు స్పష్టం చేశాయి. ఐటీ కంపెనీల్లో ప్రస్తుతం వారానికి 5 రోజులు పనిదినాలున్న విషయం తెలిసిందే. ప్రతి వారం శని, ఆదివారాల్లో ఐటీ ఉద్యోగులకు వారాంతపు సెలవులుగా అయా కంపెనీలు ఇస్తున్నాయి.



ప్రజా సమస్యల పరిష్కారంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

- ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణం కోసం సహాయ సహకారాలు అందిస్తా..
- ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి

విజయక్రాంతి, ఉప్పల్: ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదిగా ఉంటూ నిస్వార్ధంగా కష్టపడి పని చేస్తున్న పాత్రికేయులకు అండగా ఉంటామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి, సమస్యల పరిష్కారంలో భాగస్వాములుగా నిలుస్తున్న జర్నలిస్టుల పాత్ర మరవలేనిదన్నారు. ప్రజలలో చైతన్యం తీసుకరావడంలో జర్నలిస్టులు ముఖ్య భూమిక పోషించాలన్నారు. ఉప్పల్లో ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తా నని, జర్నలిస్టులకు డబుల్ బెడ్‌రూమ్‌ల ఇండ్ల ప్లాట్లు కేటాయింపు విషయమై సీయం దృష్టికి తీసికెళ్లి త్వరితగతిన పరిష్కారానికి కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఉప్పల్ ప్రెస్ క్లబ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉప్పల్లోని మేకల భారతిగార్డెన్‌లో ప్రెస్‌క్లబ్ నూతన సంవత్సర 2019 డైరీ ఆవిష్కరణకు ముఖ్య అతిధులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, ఎంబీసి చైర్మన్ తాడూరి శ్రీనివాస్, కార్పొరేటర్లు మేకల అనల హనుమంతరెడ్డి, బేతి స్వప్నారెడ్డి, గందం జ్యోష్ణ నాగేశ్వరావు , నాయకులు మేకల శివారెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి , కంది ఆగిరెడ్డి, పసుల ప్రభాకర్‌రెడ్డి, శామీర్‌పేట ధర్మారెడ్డి లు పాల్గొన్నారు. సమిష్టిగా ప్రజలకోసం పనిచేయాలని పేర్కొన్నారు. . ఉప్పల్ ప్రెస్‌క్లబ్ మార్గదర్శంకంగా నిలిచేందుకు అన్నివర్గాల మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మేకల హన్మంతరెడ్డి, గంధం నాగేశ్వరావు,గోనె అర్జున్‌రెడ్డి, మేకల మధుసూధన్‌రెడ్డి,వేణుగోపాలశర్మ, ఉప్పల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షకార్యదర్శులు పల్లా మహేందర్‌రెడ్డి,దూపాటి సురేష్,మాదిరాజు సురేష్‌కుమార్, సీనియర్ జర్నలిస్టులు చంద్రమౌళి, వెంకట్రామిరెడ్డి, తిరుపతిరెడ్డి, కె.శ్రీనివాస్, శ్రీహరి, నరోత్తమరెడ్డి, శ్రీధర్‌రావు, గార్లపాటి శ్రీనివాసరావు, పారెపల్లి సాగర్, శ్రీనివాస్, శ్రీశైలం, శివాజి, అశోక్, యాదగిరి, రాజు, శేఖర్, వెంకట్, ముత్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శునకాలతో.. ప్రయాణికుల పరేషాన్

- కుక్క కాటుకు గురవుతున్న స్థానికులు..



విజయక్రాంతి, రాజేంద్రనగర్: అక్కడ శునకాలతో జనం పరేషాన్ అవుతున్నారు. రాత్రివేళల్లో అయితే పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది. రాజేంద్రనగర్ పరిధిలోని కాటేదాన్ స్వప్నా థియేటర్ పక్క సందు నుంచి వెళితే అమ్మా గార్డెన్ పక్కనే విశాలమైన ఖాళీ స్థలం ఉంది. చికెన్ షాపు నిర్వాహకులు ఆ ఖాళీ స్థలంలో మిగిలిపోయిన వ్యర్థాలను పడవేస్తున్నారు. దీనికి తోడు ఆ ప్రాంతమంతా చెత్తాచెదారం బండరాళ్లతో నిండి ఉంటుంది. దీంతో రాత్రి వేళల్లో కుక్కలు గుంపులుగా అక్కడికి చేరి ఈ ప్రాంతంలో తిష్టవేస్తున్నాయి. రోడ్డువెంట వెళ్లే ప్రయాణికుల వెంట పడతాయి. ఇలా పలుమార్లు వాహనదారులను కరిచిన సందర్భాలు ఉన్నాయి. మరికొందరైతే శునకాల భయంతో స్పీడ్ పెంచడంతో వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు కూడా గురైన సందర్భాలు అనేకం ఉన్నాయి. పలుమార్లు ఈ విషయం గురించి స్థానికులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోవడం లేదన్న ఆరోపణలున్నాయి. ఈ ప్రాంతంలో ఎక్కువగా ఫ్యాక్టరీలు ఉండడంతో అందులో పనిచేసే కార్మికులు, బీద, మధ్య తరగతి ప్రజలే ఎక్కువగా నివాసం ఉంటుంటారు. పలువురు పనులకు వెళుతూ తమ పిల్లలను ఇంటివద్దే విడిచి వెళతారు. పిల్లలు మధ్యాహ్నం సమయంలో ఏవైనా తినుబండారాలు చేతిలో పట్టుకొని వస్తుంటే కూడా భయపడాల్సిన పరిస్థితులున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. ఇటీవలే ఇదే ప్రాంతంలో శునకాలు ఓ చిన్న బాబును మిట్టమధ్యాహ్నామే కరిచాయి. ఇక రాత్రివేళల్లో గుంపులు గుంపులుగా శునకాలు ఇక్కడే తిష్టవేస్తాయి. దారివెంట వచ్చే ప్రతీ వాహనం వెంటపడుతూంటాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

బీజేవైఎం ఆధ్వర్యంలో కపిల్ సిబాల్ దిష్టిబొమ్మ దహనం

విజయక్రాంతి, అంబర్‌పేట్: బీజేవైఎం అంబర్‌పేట్ నియోజకవర్గ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే జి.కిషన్‌రెడ్డిపై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ 11 మందిని హత్య చేసినట్లుగా నిందలు వేసిన కాంగ్రెస్ నాయకుడు కపిల్ సిబాల్ దిష్టిబొమ్మను ఛే నెంబర్ చౌరస్తాలో దహనం చేశారు. అనంతరం జాతీయ చైల్డ్ లెబర్ వెల్ఫేర్ చైర్మన్ బి.వెంకటరెడ్డి మాట్లాడుతూ సయ్యద్ సుజా అనే వ్యక్తి, నేషనల్ హెరార్డ్ పత్రికతో సంబందం ఉన్న వ్యక్తి భారతదేశం బయట లండన్‌లో ప్రెస్‌మీట్ పెట్టి ముసుగు దరించి ఇటువంటి ఆరోపణలు చేస్తుంటే, కేంద్రమంత్రిగా భాద్యతలు నిర్వర్తించిన కపిల్ సిబాల్ వత్తాసు పలకడం దారుణమని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో

బీజేవైఎం నాయకులు మూల రవిందర్‌గౌడ్, పి.నాగరాజుచారి, గోవింద్ అర్జున్, యశ్వంత్, సందీప్ యాదవ్, రాజేష్, పప్పి, ఈ.బాలు, ఎస్.శ్రీధర్‌గౌడ్, పృధ్విగౌడ్, ఎం.సుధాకర్, సునీల్, మణించందర్‌గౌడ్, ఏ.మహేష్, సాయిఠాకూర్, బాలకృష్ణగౌడ్, గణేష్, రఘుచారి, రాజు, శ్రీకాంత్, సూరజ్, శ్రీనివాస్, మల్లిఖార్జున్, సాయి, బీజేపీ నాయకులు ఎన్.గౌతంరావు, ఈ.అజయ్ కుమార్, ఎన్.సాంబశివగౌడ్, చుక్కజగన్, సి.కృష్ణగౌడ్, ఎం.శ్యాంరాజ్, బి.నర్సింగరావుయాదవ్, డి.నాగభూషణంచారి, బాలరాజు, సదానంద్‌చారి, మల్లేష్, శేఖర్, శ్రీహరి, వాసు తదితరులు పాల్గొన్నారు.



నిర్వహణా ఇబ్బందులతో పలు రైళ్ల రద్దు..

విజయక్రాంతి, హైదరాబాదు: నిర్వహణలో ఇబ్బందుల కారణంగా పలు రైళ్లను పూర్తిగా, పాక్షికంగా రద్దు చేస్తున్నట్టు దక్షిణ మధ్య రైల్వే ఒక ప్రకటనలో తెలిపింది. ఫిబ్రవరి 1వ తేదీ నుంచి15వ తేదీ వరకు గుంటూరు – డోన్ ప్యాసెంజర్, ఫిబ్రవరి 2వ తేదీ నుంచి 16వ తేదీ వరకు డోన్ – గుంటూరు ప్యాసెంజర్‌ను పూర్తిగా రద్దు చేశారు. గుంటూరు – కాచిగూడ మెమనును ఫిబ్రవరి 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు పాక్షికంగా గుంటూరు – డోన్ మధ్య, కాచిగూడ – గుంటూరు మెమును డోన్ – గుంటూరు మధ్య రద్దు చేశారు.

రజక సంఘం ధరల పట్టిక అవిష్కరణ

విజయక్రాంతి, బోడుప్పల్: పెరిగిన ధరలకు అనుగుణంగా ఇస్త్రీ చేసే బట్టలకు కూడా ధరలు పెంచాలనీ బోడుప్పల్ రజక సంఘం అద్యక్షులు మునిగొండ భిక్షపతి కోరారు.ఆదివారం బోడుప్పల్ లో జరిగిన సంఘం సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుతం అన్ని రకాల ధరలు పెరిగిపోయాయని అందుకే ఇస్త్రీ ధరలు కూడా పెంచుతున్నామని అన్నారు. పెరిగిన ధరలు నేటి నుండి అమల్లోకి వస్తాయని దీనికి బోడుప్పల్ పట్టణ ప్రజలు కూడా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం ప్రతినిధులు కల్యారి రాములు, ముదిగొండ యాదిగిరి, కల్యారి ఎల్లయ్య, ముత్యాలు, శ్రీరాములు, అశోక్‌లు పాల్గొన్నారు.

రెండు గదుల ఇళ్లను పరిశీలించిన జడ్పీటీసీ సంజీవ రెడ్డి

విజయక్రాంతి, బోడుప్పల్: బోడుప్పల్ మున్సిపల్ లో పరిధిలో నిర్మాణంలో ఉన్న రెండు గదుల ఇళ్లను ఘట్కేసర్ జడ్పీటీసీ మంద సంజీవ రెడ్డి ఆదివారం పరిశీలించారు.ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ బోడుప్పల్ మున్సిపల్ పరిధిలో తెలంగాణ సర్కార్ ఆమలు చేసిన రెండు గదుల ఇళ్లను నిర్మాణంలో బాగంగా 74 ఇళ్లను నిర్మించినట్లు తెలిపారు. వీటిని త్వరలోనే అర్హులైన వారిని లాటరి ద్వారా ఎంపిక చేసి అందచేస్తామని తెలిపారు. రెండు గదుల ఇళ్లను పరిశీలించిన వారిలో టీఆర్ఎస్ పట్టణ అద్యక్షులు చెర్ల అంజనేయులు యాదవ్, మీసాల కృష్ణ, జడిగే రమేష్, రాపోలు వీరారెడ్డిలు ఉన్నారు.



వివేకానంద కళాశాలలో ముగిసిన టాస్క్ శిక్షణ

విజయక్రాంతి, కరీంనగర్: స్థానిక వివేకానంద డిగ్రీ & పీ.జీ. కళాశాలలో టాస్క్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహేంద్ర ప్రైడ్ క్లాస్ రూమ్ వారం రోజుల శిక్షణ కార్యక్రమం ఆదివారం నాడు ముగిసిందని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ॥ సిహెచ్.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణలో భాగంగా ఇది నేనే, నేను ప్రత్యేకం, శుభాకాంక్షలు, చిన్న చర్చలు, మార్గనిర్దేశిత విచారణ, ఆదేశాలు, పరిశుభ్రత, వస్త్రధారణ, సమయ నిర్వహణ ఆ కొణవలో విలువలు & ప్రవర్తన, లింగ సున్నితత్వం, జట్టు పని, PPT's సృష్టించడం, స్కిట్ తయారీ మరియు ప్రదర్శన, ప్రక్రియ వివరణ, అంతరంగిక ప్రసంగం, డబ్బు నిర్వహణ, దయాగుణ బూమేరాంగ్, బృంద చర్చ, మౌఖిక పరీక్షలకు సిద్ధం అవడం వంటి అంశాలలో శిక్షణ ఇవ్వడంతోపాటు టాస్క్ శిక్షకుడు రామ్‌టెంకి ఓమాజీ శిక్షణ అభ్యర్ధులకు మాక్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ముగింపు సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ॥ సిహెచ్.శ్రీనివాస్ మాట్లాడుతూ ట్రైనింగ్‌లో నేర్పించిన అంశాలను జీవితంలో ఉపయోగించుకొని ఉన్నత స్థానాలని చేరుకోవాలని ఆకాంక్షించారు. ట్రైనర్ రామ్‌టెంకి ఓమాజీ మాట్లాడుతూ పుస్తకం మరియు అంతర్జాలతో నేర్చుకున్న విషయాలను జ్ఞానంగా మార్చుకోవాలని సూచించారు. కళాశాల ప్లేస్‌మెంట్ అధికారి ఆర్.కిరణ్‌కుమార్ మాట్లాడుతూ భారతంలో అర్జునుడు వలే స్పష్టమైన జీవిత లక్ష్యాన్ని ఎంచుకొని దానిని చేరుకోవడానికి కష్టపడాలన్నారు. ఉత్తమ మహిళా ట్రైనీగా ఆర్.చంద్రహాస (BLBC) మరియు ఉత్తమ పురుష ట్రైనీగా ఆకాష్ (M.Sc (Cs)ని ప్రకటించారు.

ఈ సమావేంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ॥ సిహెచ్.శ్రీనివాస్, ట్రైనర్ రామ్‌టెంకి ఓమాజీ, A.C.O. బి.సంపత్ కుమార్, A.O.B. శ్రవణ్‌కుమార్, లైబ్రెరియన్ Dr. MD.అలీఖాన్, ప్లేస్‌మెంట్ అధికారి ఆర్.కిరణ్‌కుమార్, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



స్వయం ఉపాధికి ప్రభుత్వం చేయూత

- ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

విజయక్రాంతి, అంబర్‌పేట్: స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకునే వారికి ప్రభుత్వం చేయూత అందిస్తుందని అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. ఆదివారం గోల్నాక డివిజన్‌లో కామ్‌ఘూరినగర్‌లో నూతనంగా ఏర్పాటైన శరణ్య కమ్యూనికేషన్ డిటిపి, జిరాక్స్, స్టేషనరి సెంటర్ షాపును ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు శరణ్య కమ్యూనికేషన్స్ నిర్వహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు బుచ్చిరెడ్డి, శ్రీనివాస్, సింగితం సాయిప్రసాద్, శరణ్య కమ్యూనికేషన్ నిర్వహకులు కళ్యాణ్, లావణ్య, కుటుంబ సభ్యులు పోత్తురు రాజమ్మ, లక్ష్మీరాజన్‌బాబు, రేణుక దుర్గారావు, కె.రవిచంద్ర, స్వప్న, సాలోమన్, వాసవి, వంశీ, ఎం.దుర్గాయ్య, ఎన్.దుర్గయ్య పాల్గొన్నారు.

EVEREST ORGANICS LIMITED
(L24230TG1993PLC015426)
Regd. Office: Aroor Village, Sadasivpet Mandal, Sanga Reddy (Medak) District, Telangana - 502 291.
Email Id:eolcs0405@gmail.com, Website:www.everestorganicsltd.com,
Tel No. 040-23115956. Fax No.040-23115954,
UN-AUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER AND NINE MONTHS ENDED 31 DECEMBER, 2018 Rupees in Lakh

S. No.	Particulars	FOR THE QUARTER ENDED 31/12/2018	FOR THE QUARTER ENDED 30/9/2018	FOR THE QUARTER ENDED 31/12/2017	FOR THE NINE MONTHS ENDED 31/12/2018	FOR THE NINE MONTHS ENDED 31/12/2017	FOR THE YEAR ENDED 31/3/2018
1	Total Income from Operations (net)	4,016.37	3,655.31	2,691.85	10,376.26	7,979.61	11,217.14
2	Net Profit before Tax	434.91	283.55	63.90	821.39	215.76	236.39
3	Net Profit / (Loss) from ordinary activities after tax	434.91	283.55	124.36	821.39	276.22	323.44
4	Net Profit / (Loss) for the period after tax (after Extraordinary items)	347.91	226.56	99.36	656.39	220.22	258.44
5	Total Comprehensive Income for the period attributable to owners of the Company [Comprising Profit for the priod (after tax) and other Comprehensive Income (after tax)]	347.91	226.56	99.36	656.39	220.22	258.44
6	Equity Share Capital	800.00	800.00	800.00	800.00	800.00	800.00
7	Reserves (excluding Revaluation Reserve as shown in the Balance Sheet of previous year)	1,724.61	1,376.70	1,030.00	1,724.61	1,030.00	1,068.22
8	Earnings per share (before extraordinary items) Basic and diluted						
	a) Basic	4.35	2.83	1.24	8.20	2.75	3.23
	b) Diluted	4.35	2.83	1.24	8.20	2.75	3.23

Note: 1. The above unaudited financial results for the quarter and nine months ended 31 December, 2018 have been subject to a Limited Review by the Auditors, reviewed by the Audit Committee and approved by the Board of Directors at its meeting held on 24-01-2019.
2. The above is an extract of the detailed financial results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the Un-Audited financial resultsfor the quarter and nine months ended 31-12-2018 together with Limited Review Report are available on the websites of the Stock Exchange (s) and the listed entity.

for EVEREST ORGANICS LIMITED
On behalf of the Board of Directors
Sd/-
Managing Director
DIN: 01593620

Place:Hyderabad
Date: 24-01-2019



యువ భారత్

సహజ వనరులు, సామర్థ్యాలున్నా ప్రపంచంలోని చాలా దేశాల్లో పనిచేసేందుకు అవసరమైన కార్మికశక్తి లేకపోవడం ఆయా దేశాలను కలవరపెడుతోంది. భారతదేశ పరిస్థితి ఇందుకు పూర్తి భిన్నం. మన జనాభాలో సగం మంది పాతికేళ్ల లోపువారు కాగా, మూడింట రెండొంతుల మంది 35 ఏళ్లలోపు వారే. ఈ స్థాయిలో యువశక్తి ఉన్న దేశం ప్రపంచంలో భారత్ ఒక్కటే. 2027 నాటికి భారత్‌లో పని చేయ గల సామర్థ్యం ఉన్న జనాభా (15–64 మధ్య వయస్సు వారు) వంద కోట్లకు చేరనున్నట్లు అంచనా. దేశంలో సగటు సంతానోత్పత్తి రేటు 2.3 (ఒక్కో మహిళకు పుట్టే బిడ్డలు). తమిళ నాడు, పశ్చిమ బెంగాల్, ఢిల్లీల్లో ఇది 1.6. ఈ మూడు చోట్ల సంతానోత్పత్తి రేటు ఇంచుమించు జర్మనీ, ఇటలీ (1.5) స్థాయిలో క్షీణించిందని, ఫ్రాన్స్ (2) బ్రిటన్, అమెరికా (1.9) కంటే తగ్గిపోయిందని ఐరాస జనాభా నిధి గణాంకాలు వెల్లడిస్తున్నాయి. యూపీ, మధ్యప్రదేశ్, బిహార్‌లలో సగటున ప్రతి మహిళా ముగ్గురికి పైగా పిల్లల్ని కంటున్నారు. బిహార్‌లో దేశంలోనే అత్యధిక జననాలు (3.3) నమోదవుతున్నాయని తాజా రికార్డులు వెల్లడిస్తున్నాయి. వీరందరికీ విద్య, శిక్షణ, నైపుణ్యాలను అందించడం, మౌలిక సదుపాయాల పరంగా, సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన ప్రాంతాలపై దృష్టి కేంద్రీకరించడం వంటి నిర్మాణాత్మక చర్యలపై ప్రభుత్వాలు ఎంతమేరకు దృష్టి పెడతాయనే దానిపైనే మన దేశ ఆర్థికాభివృద్ధి ఆధారపడి వుందని సామాజికవేత్తలు చెబుతున్నారు. కాగా ఒక దేశ ఆర్థికాభివృద్ధికి ఆ దేశంలోని కార్మిక శక్తి అత్యంత కీలకం. సహజ వనరులు , భారీగా పెట్టుబడులు, అద్భుతమైన విధానాలు, సాంకేతికత అందుబాటులో ఉన్నా వీటికి పనిచేసే చేతులు తోడైతేనే సమాజానికి సంపద అందుతుంది. మానవాభివృద్ధి సాధ్యమవుతుంది. ప్రపంచంలోని చాలా దేశాల్లో పనిచేసేందుకు అవసరమైన కార్మికశక్తి లేకపోవడం ఆ దేశాలను కలవరపెడుతోంది. జనన రేటు తగ్గి జనాభా పెరుగుదల రేటు బాగా మందగించడం పెద్ద సమస్యగా మారింది. రాబోయేతరం పెద్దగా లేకపోవడంతో కార్మికశక్తి కొరత ఉంది. ఉత్పాదకత తగ్గిపోవడం, ఆర్థికవృద్ధి మందగించడం, అదే సమయంలో వృద్ధుల అవసరాల కోసం మరిన్ని నిధులు కేటాయించాల్సిరావడం వల్ల ఆర్థిక వ్యవస్థలు తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నాయని నిపుణులు అంటున్నారు. ఆ దేశాల్లో ఈ పరిస్థితులు దశాబ్దాల పాటు కొనసాగుతాయని అంతర్జాతీయ కార్మిక సంస్థ పేర్కొంది.

సాక్షులకు రక్షణగా...

ఎలాంటి కేసుల్లోనైనా సాక్ష్యాలే తీర్పులపై ప్రభావం చూపనున్నాయి. న్యాయస్థానాల్లో కేసుల విచారణ సక్రమంగా సాగాలన్నా, అవి త్వరితగతిన పరిష్కారం కావాలన్నా సాక్షులే కీలకం. సరైన సాక్ష్యాలు లేనప్పుడు మాత్రమే నేరం జరిగినప్పుడున్న పరిస్థితుల ఆధారంగా న్యాయస్థానాలు దోష నిర్ధారణ చేస్తాయి. కేసుల్లో ఇంతటి ముఖ్య భూమిక పోషిస్తున్న సాక్షులకు మన దేశంలో కట్టుదిట్టమైన రక్షణ నిబంధనలు లేవు. ఈ పరిస్థితి మారాలని, సాక్ష్యమిచ్చేవారి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని న్యాయ కోవిదులు చాలా ఏళ్లుగా కోరుతున్నారు.

ఈ నేపథ్యంలో సాక్షుల పరిరక్షణకు సంబంధించిన ముసాయిదా పథకాన్ని కేంద ప్రభుత్వం రూపొందించటం, దాన్ని సుప్రీంకోర్టు ఇటీవల ఆమోదించటం హర్షించదగిన విషయం. పార్లమెంటు ఒక చట్టం చేసేవరకూ వేచి ఉండకుండా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు ఈ ముసాయిదా పథకం అమలును ప్రారంభించాలని సుప్రీం ధర్మాసనం సూచించింది. ఈ సందర్భంగా జీవించే హక్కు పరిధిని విస్తరించింది. న్యాయస్థానాల్లో స్వేచ్ఛగా, నిర్భయంగా సాక్ష్యమిచ్చే హక్కు కూడా ఈ పరిధిలోకే వస్తుందని స్పష్టం చేసింది. ఇకపై బెదిరింపులు, ఒత్తిళ్ల కారణంగా ఎవరైనా సాక్ష్యం చెప్పలేని స్థితి ఏర్పడితే అది రాజ్యాంగంలోని 21వ అధికరణను ఉల్లంఘించడమే అవుతుందని స్పష్టం చేసింది.

బ్రిటన్, అమెరికా వంటి దేశాల్లో సాక్షుల రక్షణకు ప్రత్యేక చట్టాలున్నాయి. తమకుండే ప్రమా దాన్నిబట్టి విచారణ సమయంలో లేదా విచారణ పూర్తయిన కొన్నాళ్లవరకూ లేదా జీవితాంతం రక్షణ కల్పించాలని సాక్షులు కోరతారు. నేరాలకు పాల్పడేవారు తాము చేసే పనులకు సాక్ష్యా ల్లేకుండా ఉండాలని కోరుకుంటారు. ఎవరైనా సాక్ష్యం చెప్పడానికి ముందుకొస్తే తమకు శిక్ష పడే ప్రమాదం ఉంటుంది గనుక బెదిరింపులకు దిగుతారు. అవసరమైతే వారి ప్రాణాలు తీస్తారు. సాక్ష్యం చెప్పే వారు లేకపోవడం, వచ్చినా విచారణ దశలో వెనక్కు తగ్గడం లేదా బెదిరింపులకు భయపడి స్వరం మార్చడం వంటి కారణాల వల్ల మన న్యాయస్థానాల్లో కేసులు ఏళ్లతరబడి పెండింగ్‌లో ఉంటున్నాయి. సరైన సాక్ష్యాలు లేకపోవటం వలన తీవ్రమైన కొన్ని కేసుల్లో కూడ నేరగాళ్లు శిక్ష పడకుండా తప్పించుకుంటున్న సందర్భాలు ఉంటున్నాయి. ఆశారాం బాపుపై ఉన్న హత్యలు, అత్యాచారాలకు సంబంధించిన కేసుల్లో 10 మంది సాక్షులపై దాడులు జరిగాయి. ముగ్గురు సాక్షుల ప్రాణాలు తీశారు.

ఉత్తరప్రదేశ్‌లోని ఉనావ్‌లో స్థానిక బీజేపీ ఎమ్మెల్యే కులదీప్‌సింగ్ సెంగాపై ఉన్న అత్యాచారం కేసును సీబీఐ దర్యాప్తు చేస్తుండగా, అందులో సాక్ష్యమిచ్చిన బాధితురాలి బంధువు అనుమానాస్పద స్థితిలో మరణించాడు. కేసు నుంచి తప్పించు కోవడానికే అతన్ని హతమార్చారని కుటుంబసభ్యులు ఆరోపించారు. గత ఏడాది జనవరిలో మహారాష్ట్రలోని భీమాకొరెగావ్‌లో తలెత్తిన ఘర్షణలకు ప్రత్యక్ష సాక్షిగా ఉన్న 19 ఏళ్ల యువతి పూజా సాకేత్ తర్వాత మూడునెలలకు బావిలో శవమై తేలింది. తమ కుటుంబానికి బెదిరింపులొస్తున్నా యని, కాపాడాలని అంతక్రితం ఆమె ఎందరికో వినతిపత్రాలిచ్చినా ఫలితం లేకపోయింది. సినీ నటుడు సల్మాన్‌ఖాన్ తాగి కారు నడిపి ఒకరి ప్రాణం తీసిన కేసులో అతని అంగరక్షకుడు రవీంద్ర పాటిల్ సల్మాన్‌కు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పాడు. ఆ తర్వాత కాలంలో వచ్చిన బెదిరింపుల పర్యవసానంగా మానసికంగా కుంగిపోయి అనుమానాస్పద స్థితిలో మరణించాడు. తర్వాత ఆ కేసులో సల్మాన్ నిర్దోషిగా విడుదలయ్యాడు. గత అక్టోబర్‌లో కేరళ బిషప్‌పై వచ్చిన అత్యాచారం ఆరోపణల్లో సాక్షిగా ఉన్న క్రైస్తవ గురువు అనుమానాస్పద పరిస్థితుల్లో చనిపోయారు.

మన దేశంలో 1872 నాటి భారతీయ సాక్ష్యాధారాల చట్టం విచారణ ప్రక్రియలో సాక్షులకుండే రక్షణ గురించి వెల్లడిస్తోంది. ఏదైనా కేసులో సాక్షిగా ఉండే వ్యక్తిని న్యాయస్థానంలో అనుచితమైన లేదా ఆగ్రహం తెప్పించే ప్రశ్నలు వేయకూడదని చట్టం నిర్దేశిస్తోంది. నిజానికి ఏ చట్టమూ సాక్షి పదానికి నిర్వచనం ఇవ్వడం లేదు. అందుకోసం మన న్యాయస్థానాలు సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పులపైనే ఆధారపడుతున్నాయి. 2006లో సాక్షుల రక్షణకు భారతీయ శిక్షాస్మృతిలో 195ఏ కింద కొత్త నిబంధన పొందుపరిచారు. ఈ సెక్షన్ కింద సాక్షుల్ని బెదిరించినా, వారి ఆస్తులు ధ్వంసం చేస్తామని హెచ్చరించినా ఏడేళ్ల వరకూ జైలుశిక్ష, జరిమానా విధించవచ్చు. కానీ ఇది సమగ్రంగా లేదు. కనుకనే సుప్రీంకోర్టు ఇప్పుడీ ముసాయిదాకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. కేంద్ర ముసాయిదా సాక్షులను మూడు రకాలుగా విభజించింది. దర్యాప్తు విచారణ సమయంలో లేదా ఆ తర్వాత సైతం ప్రాణాలకు ముప్పు ఉన్న సాక్షులు, వారి కుటుంబసభ్యులు మొదటి కేటగిరీలోకి వస్తారు. దర్యాప్తు/విచారణ సమయంలో ప్రాణాలకు, ఆస్తులకు ముప్పు ఏర్పడే అవకాశం ఉన్నవారు రెండో కేటగిరీలోకి వస్తారు. దర్యాప్తు సమయంలో సాధారణమైన బెదిరింపులు, వేధింపులు ఎదుర్కొంటున్నవారు మూడో కేటగిరీలోకి వస్తారు. సాక్షులు కోరితే వారి గుర్తింపు బయటపడకుండా న్యాయస్థానాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయడం, నిందితులూ, సాక్షులూ ఎదురుపడకుండా ఉండేవిధంగా చర్యలు తీసుకోవడం కూడా ముసాయిదాలో ఉన్నాయి.

ఈ రక్షణలు సక్రమంగా అమలయితే సాక్షుల్లో ఉండే భయాన్ని పోగొట్టి కేసుల సత్వర పరిష్కారానికి దోహదపడతాయి. ముసాయిదాతో పని ముగిసిందని భావించకుండా సాధ్యమైనంత త్వరలో చట్టాన్ని రూపొందించేందుకు కేంద్రం చొరవ చూపాలి.

పంచుకోవడం అంటే కలిసిమెలసి ఉండడమే



11 - పంచుకోవడం

పంచుకోవడం అంటే భాగస్వామ్యం. పంచుకోవడం అంగీకరించడం, పంచుకోవడం జాగ్రత్తపడడం. నీ అన్ని ఆస్తులనూ, శక్తులనూ, సులువైన అవకాశాలను, నేర్పరితనాలను, వనరులను, శ్రేష్ఠతనూ పంచుకోవడానికి సిద్ధంగా ఉండు. ఆరకంగా విలువలు పెంచుకునే విధానంలో ఇతరులతో కలిసిపోగలవు. నీవు పంచు కుంటున్నావు అంటే ఆధారపూరిత, విశ్వాసపూరిత వ్యక్తిగా అవుతావు. నాలుగు విధాలైన వ్యవహారాలు ఉన్నాయి. అడగటం, తీసుకోవడం, పంచుకోవడం, ఇవ్వడం, నువ్వు అడుగుతున్నప్పుడు నీవు బాల్యానికి, తీసుకుంటున్నప్పుడు యువతరానికి, పంచుకుంటున్నప్పుడు ప్రాయతకు, ఇస్తున్నప్పుడు వృద్ధులకు ప్రతినిధివి.

పరిణతి చెందిన ప్రాయతతో, అంగీకారాన్ని, గుర్తింపును, గౌరవాన్ని నివేదిస్తూ, పొందుతూ, పంచుకో! ఎప్పుడైనా ఏ కొంచెమైనా పంచుకుంటే అది దివ్యత్వాన్ని సంతరించుకున్న ప్రసాదమే.

వాస్తవిక ఆస్తులను పంచుకోవడం చాలా గొప్పతనం, నీ ఆహారాన్ని పంచుకోవడం దివ్యవత్వం, బస్సులోనో, కారులోనో, రైలులోనో ఈ స్థానాన్ని ఇతరులతో పంచుకోవడం అద్భుతం, నీ జ్ఞానాన్ని జాగరూకతతో పంచుకోవడం నిన్ను ప్రేమపూరిత గురవును చేస్తుంది.

పంచుకోవడం భాగస్వామ్యమే. భాగస్వామ్యం అనేది భాగస్వామ్య నౌకతో కలసి దాటగలిగేది. భాగస్వామ్యనౌకలో రెండు తెడ్లు, ఒకటి విశ్వాసం, రెండవది ఒప్పందం. విశ్వాసం సంబంధాలను కలిగిస్తే, ఒప్పందం ఫలితాలను కలిగిస్తుంది. సంబంధంతో ఫలితాలను నీవు పంచుకుంటే అది విశ్వాసాంగీకార భాగస్వామ్యం అవుతుంది. విశ్వాసం ఉద్దేశ్యాలమీద, అంగీకారం లక్ష్యాల మీద ఆధారపడతాయి. స్వచ్ఛమైన ఉద్దేశ్యాలతో, అంగీకార లక్ష్యాలతో కూడిన వ్యక్తి శ్రేష్ఠమైన భాగస్వామి అవుతాడు. పంచుకోవడం స్వంతంలో ఒక భాగం. కేవలం భాగస్వామివి కాకు, పందెపు భాగస్వామ్యంతో నిబద్ధబాధ్యతాయుత భాగస్వామివి కా!

భోజన విరామ సమయంలో నీ భోజనాన్ని అందరితో పంచుకో! కలసి మెలసి భోజనం చేస్తే స్నేహం కంటే మించిన బంధం ఏర్పడుతుంది. సహచరులు అవుతారు. రుచికరమైన భోజనాన్ని తీసుకొని వెళ్ళి పంచుకో!

పంచుకోవడం అంటే కలిసిమెలసి ఉండడమే. మన వైదికమంత్రాలు ఇలా చెప్తున్నాయి. 'ఇద్దరినీ కాపాడుగాక! ఇద్దరం సహకరించుగాక! ఇద్దరం శక్తిమంతంగా కలసి ప్రయత్నం చేద్దాం! ఇద్దరం కలసి ఉత్సాహంతో తేజోవంతులమగుదుముగాక! ఇద్దరిలో చెడుభావనలు లేకుండుగాక!' పంచుకోవడం అనేది దుష్టమైన అనుభూతులను, దురవగాహనను, దుష్ట భావనలను తొలగిస్తుంది. చక్కని భవిష్యత్తుకు నీ వీక్షణను, కార్యాచరణశక్తిని పంచుకో!

పంచుకున్నప్పుడే ఆనందం, సంతోషం నీ చుట్టూ ఆవరిస్తాయి.

పంచుకో! ఉత్సాహం నింపుకో! ఉత్సాహాన్ని అందరిలో నింపు!

పంచుకోవడమే భాగస్వామ్యం
పంచుకోవడానికి మధురమార్గాలు

1. ఒక పిప్పరమెంట్‌ను, చాకొలెట్‌ను, దూధ్‌పేడాను పంచుకుని మధురంగా ఉండు.

2. నీ అధ్యయనాన్ని విద్యార్థులతో, సహోద్యోగులతో పంచుకో!

3. నీ అనుభూతులను స్నేహితులతో, కుటుంబసభ్యులతో పంచుకో!

4. నీ రహస్యాలను ఎవరికి చేరువకావాలనుకుంటావో వారితో పంచుకో!

5. నీ జీవితాన్ని నీ జీవిత భాగస్వామితో పంచుకో!

6. నీ ప్రేమను అందరికీ పంచు.

7. పండును తినాలనుకున్నప్పుడు సగభాగాన్ని నీ ప్రక్కనున్నవారితో పంచుకో!



గట్టు నారాయణ (గురూజీ)

సీఎం పీవీ ప్రకటనపై ప్రత్యర్థుల వక్రవ్యాఖ్యలు

(నిన్నటి తరువాయి)

తమ ప్రాంత అభివృద్ధి నిర్లక్ష్యానికి గురి అయినదని, ఆంధ్రరాష్ట్రంలో విలీనం కావటానికి పూర్వం తెలంగాణ ప్రజలకు ఆంధ్రనాయకులు ఇచ్చిన హామీలు, కల్పించిన రక్షణలు అమలు చేయటంలో ప్రభుత్వం విఫలమైనందువలన తెలంగాణవారు తమకు ప్రత్యేక రాష్ట్రాన్ని కోరారు. ఈ వివాదానికి ఒక 'పరిష్కారం' దొరికిన వెంటనే రెండవ ప్రాంతంలో ఉద్యమం తలెత్తినది. విద్య, ఉద్యోగ అవకాశాలకు సంబంధించిన విషయాలలో, రాష్ట్ర రాజధాని నగరంలోనే తమను విచక్షణకు గురిచేసి, రెండవ తరగతి పౌరులుగా పరిగణించడం సహించజాలమని, ఆంధ్రప్రాంతీయులు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి ఉపక్రమించారు. అందువలన, ఈ అంశం యొక్క పూర్వాపరాలు లోతుగా పరిశీలన జరిపితేనే 1972 ప్రత్యేక ఆంధ్ర ఉద్యమం దాని పరిణామాల గురించి అవగతం అవుతుంది.

స్నేహ సుహృద్భావ వాతావరణంలో, సర్వేసర్వత్రా అభినందనల మధ్య సెప్టెంబర్ 30వ తేదీన ముఖ్యమంత్రి పదవీ బాధ్యతలు చేపట్టిన శ్రీ పి.వి. నరసింహారావు, అనతికాలంలోనే వివిధ వర్గాల వ్యతిరేకతను కొని తెచ్చుకున్నారు. తన కదలిక, మెదలికలపైనే కాక, అధికార వ్యవహారాలపై కూడ పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి తేళ్ళ లక్ష్మీకాంతమ్మ అదుపు, జోక్యాన్ని, పాములపర్తి సగర్వంగా సంతోషంగా ఆమోదించారు. అయినప్పటికీ సంవత్స రం పాటు పి.వి.కి వ్యతిరేకంగా కాంగ్రెస్ వాదులు ఒక్కమాట మాట్లాడే సాహసం చేయలేక పోయారు. తన తండ్రి 'ఫ్రెండ్' అన్ని వ్యవహారాలలో అనవసర జోక్యం చేసుకోవడమే కాక, తమ కుటుంబంలో చిచ్చు పెట్టినదని ముఖ్యమంత్రి గారి జ్యేష్ఠ కుమారుడు రంగారావు గారే స్వయంగా ఢిల్లీ వెళ్ళి ప్రధానికి, పత్రికల వారికి ఫిర్యాదు చేశారు.

పంచాయతీ సంస్థలను, సహకార సంఘాలను గుప్పిటలో పెట్టుకొన్న రెడ్డి కులస్తుల పెత్తనాన్ని అంతం చేసేందుకు శ్రీ పి.వి. సంకల్పించిన విషయం బయటకు పొక్కగానే ఆ కులస్తులలో అధిక సంఖ్యాకులు ఆయనకు శత్రువులైనారు. అయితే జిల్లా పరిషత్తులు తదితర సంస్థల రద్దుకు శ్రీ పి.వి. పూనుకొనకముందే, శాసనసభకు ఎన్నికల తేదీలు ఖరారైనాయి. ఈ ఎన్నికలలో సగభాగం కంటే ఎక్కువ స్థానాలు బలహీనవర్గాలకు, మైనారిటీలకు, మహిళలకు కేటాయించి, తీవ్రమైన అభ్యుదయ సంస్కరణలను వాగ్దానం చేయడం ద్వారా 1972లో జరిగిన శాసనసభ ఎన్నికలలో మొత్తం 287 శాసనసభా స్థానాలలో 196 నియోజకవర్గాలలో ముఖ్యమంత్రి తన పార్టీ వారిని గెలుపించుకున్నారు. తన పార్టీకి ఘన విజయం సాధించి ఆయన 1972 మార్చి 20న తిరిగి ముఖ్యమంత్రి అయ్యారు.

అప్పటికి నెల రోజులకు పూర్వం, 1972 ఫిబ్రవరి 14వ తేదీన అయిదుగురు న్యాయమూర్తులతో కూడిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు 'ఫుల్‌బెంచ్' ముల్కీ నియమాలపై అంతకు ముందు కోర్టు ఇచ్చిన తీర్పుపై వచ్చిన అప్పీలును పరిశీలించి, తన తీర్పు ఇచ్చింది. పూర్వ ముల్కీ నిబంధనల శాసనం రాజ్యాంగబద్ధం కాదు అనేది ఈ తీర్పు సారాంశం. హైకోర్టు 'ఫుల్ బెంచ్' తీర్పు వెలువడిన రెండు రోజుల అనంతరం, శ్రీమతి గాంధీ రాష్ట్ర పర్యటనకై వచ్చారు. ఫిబ్రవరి 17వ తేదీన ఆమె వరంగల్ పట్టణంలో ఆజంజాహిమిల్ మైదానంలో జరిగిన ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ హైకోర్టు చెప్పిన తీర్పును దృష్టిలో పెట్టుకొని, దానిని ప్రస్తావించ కుండానే, 'చట్టపర అవరోధాలు ఎన్ని ఎదురయినా వాటినన్నింటిని అధిగమించి తెలంగాణా ప్రాంతానికి న్యాయం' చేయడానికే తమ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని సుస్పష్టంగా ప్రకటించారు. హైకోర్టు తీర్పును తిరిగి ముఖ్యమంత్రి అయిన అనంతరం ఆమె ఆదేశంతో శ్రీ పి.వి. పరిశీలన జరిపించారు.

కేంద్ర ప్రభుత్వం 1957లో రూపొందించి 1969లో పొడిగించిన ఉద్యోగ నియామక క్రమబద్ధీకరణ చట్టాన్ని సుప్రీంకోర్టు కొట్టి వేయడంతో ముల్కీ నియమాలకు సంబంధించిన నైజాం జారీ చేసిన పాత శాసనానికి ప్రాణ ప్రతిష్ఠ జరుగుతుంది అని ఆనాడు బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వం వాంఛూ కమిటీ ముందు వాదించినది. కనుక, తమ పూర్వ ప్రభుత్వపు ఈ వైఖరిని పరిగణనకు తీసుకున్న పి.వి. నరసింహారావు ప్రభుత్వం, హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టుకు అప్పీలు చేసింది. ఈ అప్పీలు ఉత్తరోత్రా తన మెడకు ఉరితాడుగా పరిణమించే ప్రమాదం ఉన్నదని ఆనాడు ముఖ్యమంత్రి ఊహించలేదు.

ఈ అప్పీలుపై సుప్రీంకోర్టు విచారణ జరుగుతున్న దరిమిలా శ్రీ పి.వి. ప్రభుత్వం రాష్ట్రంలో గైకొన్న కొన్ని నిర్ణయాలు సమాజంలో కొన్ని బలమైన వర్గాలను, కులాలను ఆయనకు బద్ధ విరోధులను చేశాయి. ఈ వర్గాలు ముఖ్యమంత్రిని దెబ్బతీసేందుకు సరియైన అదను కోసం నిరీక్షించాయి. పట్టణ ఖాళీ భూముల గరిష్ఠ పరిమితి చట్టం, వ్యవసాయ భూముల గరిష్ఠ పరిమితి చట్టం, వీటి రూపకల్పనకు ముందు కట్టుదిట్టంగా ఈ అంశాలపై ప్రభుత్వం జారీచేసిన ఆర్డినెన్స్‌లు బలమైన వర్గాలకు ముఖ్యమంత్రిని పరమ శత్రువుని చేసాయి. అదే కాక, శ్రీ పి.వి. మంత్రివర్గంలో తొలి విడత స్థానం లభించని మాజీ హోంమంత్రి శ్రీ వెంగళరావు కొందరు కమ్మ ధనస్వాముల అండతో పి.వి.ని భ్రష్టు పట్టించే ప్రయత్నం కొనసాగిస్తూనే వచ్చారు.

శ్రీ పి.వి. వ్యతిరేక భూస్వామ్య, ధనస్వామ్య వర్గాలకు, కొందరు పత్రికల వారికి దేముడు ప్రసాదించిన వరంలాగ ముల్కీ నిబంధనల చట్టానికి చెందిన వివాదంపై 1972 అక్టోబర్ 3న సుప్రీంకోర్టు తన తీర్పును ప్రకటించింది. హైదరాబాదు ప్రభుత్వ ముల్కీ నియమాల చట్టానికి ప్రత్యామ్నాయంగా 1957లో పార్లమెంటు ఆమోదించిన శాసనం రద్దు అయినది కనుక, పాతశాసనం రాజ్యాంగ బద్ధంగా అమలులో ఉన్నట్టేననేది ఈ తీర్పు తాత్పర్యం. అయితే, ఈ పరిస్థితిలో ఏమి చేయాలి అనే విషయం పార్లమెంటు నిర్ణయించాలే తప్ప తమకు సంబంధం లేదని కోర్టు పేర్కొన్నది. ఈ కేసులో వాదించిన న్యాయవాదులలో పి.వి. వియ్యంకుడు శ్రీ కె. నరసింగరావు ఉన్నారు. తీర్పు వెలవడగానే పత్రికల విలేఖరులు ముఖ్యమంత్రిని కలుసుకోగా, వియ్యంకునితో సంప్రదించిన పి.వి. తన సహజ ధోరణిలో క్లుప్తమైన వ్యాఖ్య చేసారు. 'వివాదంపై ఇది తుది తీర్పు – సుప్రీంకోర్టు చెప్పినవి ఆఖరి మాటలు' అన్నారు ఆయన. ఈ ప్రకటన అగ్ని పర్వతాలను బద్దలు చేసినట్లు అయ్యింది. ఆయన ప్రత్యర్థులకు ఆశించిన అవకాశం కల్పించింది.

తెల్లారే సరికి, ముఖ్యమంత్రి ప్రకటనపై పత్రికలు ఆయన ప్రత్యర్థులు వక్రవాఖ్యలు చేయడం జరిగింది. ముల్కీ నిబంధనలు 'శాశ్వతంగా ఉండగలవని' పేర్కొనినట్టు ముఖ్యమంత్రికి ఆపాదించి అందుకు ఆయనను విమర్శించారు. ఆయన తక్షణం గద్దె దిగిపోవాలని డిమాండ్ చేశారు. క్రితం రోజు వరకు ముఖ్యమంత్రికి ప్రతికూలంగా పెదిమ మెదపటానికి కూడ సాహసం పుంజుకొనలేకపోయిన రాజకీయ మేకలు అకస్మాత్తుగా పులుల రూపం ధరించాయి. ఒక వైపు ఈ ప్రకటనలు వెలువడుతుండగా, మరొకవైపు విద్యార్థి సంఘాలను, న్యాయవాదులు తదితర వృత్తిపర సంఘాలను స్వార్థపరులు ఉద్యమానికి పురమాయించడం జరిగింది. శ్రీ పి.వి. ని దొంగ దెబ్బ కొట్టి ముఖ్యమంత్రి పదవి చిక్కించుకొని భూస్వాములను ఆదుకోవాలన్న తపనతో అప్పటి వరకు తెర వెనుక కుట్ర పన్నుతున్న నాటి పరిశ్రమల మంత్రి శ్రీ వెంగళరావు ఏజెంట్లు ఉద్యమానికి పెద్ద ఎత్తున ఆర్థిక వనరులు సమకూర్చారని ఆరోపణలు వచ్చాయి.

1972 అక్టోబర్ 18వ తేదీన కాంగ్రెసేతర రాజకీయ పక్షాలకు చెందిన ఆంధ్ర ప్రాంతనాయకులు, తదితరులు విజయవాడలో సమావేశం జరిపి ఉద్యమ నిర్వహణకు 'ప్రజాపరిషత్తు' ఏర్పాటు చేశారు. షరతులు లేకుండా సమగ్ర ఆంధ్రప్రదేశ్ మనుగడ సాధ్యం కాకుంటే ఆంధ్రప్రాంతం విడిపోవాలని కూడా అఖిల పక్ష సమావేశం తీర్మానం చేసింది. **(సశేషం)**

– ఆదిరాజు వెంకటేశ్వర రావు

రెగ్యులర్ అధికారిని నియమించండి

మీసేవ

నాగర్‌కర్నూలు జిల్లా విద్యాశాఖలో పరీక్షల సమయంలో తలెత్తిన పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయి. ఒకవైపు ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఎన్నికల విధుల్లో నిమగ్నమవుతుండగా, మరోవైపు పలు ఆరోపణలపై డీఈవోను ఆశాఖకు సరెండర్ చేయడంతో వాటి ప్రభావం పదో తరగతి పరీక్షల ఫలితాలపై ఉంటుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. పరీక్షల సమయంలో రెగ్యులర్ అధికారి లేకపోతే విద్యావ్యవస్థ గాడితప్పే ప్రమాదం ఉంది. 2017–18లో పదో తరగతి పరీక్షల సమయంలో రెగ్యులర్ డీఈవో లేక పోవటంతో ఆ ప్రభావం ఫలితాల్లో కనిపించింది. ఈ విద్యా సంవత్సరం ప్రారంభం జూన్ నుంచి సెప్టెంబర్ 4వ తేదీ వరకు జిల్లాకు విద్యాధికారి లేకపోవడంతో మహబూబ్‌నగర్ డీఈవో సోమిరెడ్డికి జిల్లా ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించారు. ఆ సమయంలో జిల్లాలోని పాఠశాలలపై సరైన పర్యవేక్షణ లేకపోవడంతో ఉపాధ్యాయులు సరిగా హాజరు కాలేదు. జిల్లా ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి జిల్లాకు రెగ్యులర్ డీఈవోను నియమించాలి.

– శేఖర్‌రెడ్డి, నాగర్‌కర్నూలు

ఆరిపో(లే)ని దారి దీపం గాంధీ

వసుధా(ప్ర)మయం

'ఇందిరమ్మ ఇంటి పేరు కాదురగాంధీ,
ఊరికొక్క వీధి పేరు కాదురగాంధీ
కరెన్సీ నోటు మీద– ఇలా నడిరోడ్డు మీద
మనం చూస్తున్న బొమ్మ కాదురగాంధీ
భరతమాత తలరాతను మార్చిన
విధాతరా గాంధీ
తరతరాల యమయాతన తీర్చిన
వరదాతరగాంధీ'

అని సిరివెన్నెల మహాత్మ సినిమాలో పదేళ్ళ క్రితం రాసిన పాట విస్మృతిలోకి పోతున్న గాంధీ మార్గాన్ని ఈతరానికి ఒకసారి తట్టిలేపింది. గాంధీ, నెహ్రూల వల్లనే ఈ దేశం ఇంతలా ఇంకా వెనుకబడి ఉందని భావించే వారు పెరుగుతున్నంతగా ఈ మాత్రమేనా విలువలతో దేశం నిలిచి ఉండడానికి వారే కారణమని భావించే వారు మాత్రం తరిగిపోతూనే ఉన్నారు.

ప్రస్తుతం మహాత్మాగాంధీ 150వ జయంతి ఉత్సవాల సంవత్సరం సాగుతోంది. ఎల్లుండి జనవరి 30 గాంధీ 61వ వర్ధంతి. ఈ నూట యాభయ్యవ జయంతి ఏటనే భారత రాజకీయాలలోకి ప్రియాంకా గాంధీ క్రియాత్మక ప్రవేశం. ఆ వంశంలో 11వ వారసురాలిగా సంభావింపబడుతోంది. నిజానికి గాంధీ అనే నామముద్ర తప్ప నామామాత్రవశిష్టంగా నయినా ఆ విలువల విశ్వాసం ఉందా అన్నిది సందేహాస్పదమే గానీ చెట్టుపేరు చెప్పి కాయలమ్ముకునే వ్యాపారానికి మరో గాంధీ తోడయిందని మేలమాడేవారు కొందరు కాగా, ప్రియాంకాగాంధీ రాజకీయ ప్రవేశం కేంద్రంలోని ప్రభుత్వానికి వణుకు పుట్టిస్తోందని గాంధీ ఇంటిపేరు కాని మరో రాహుల్ మహాశయుని ఉవాచ!


ఇంతకీ జాతిపితగా సంభావింపబడిన గాంధీజీకి ఆయన సందేశానికి ఈ తరం తిలోదాకలిచ్చినట్లేనా! గాంధీపథం కనుమరుగవుతున్నట్లేనా అంటే.. ఇప్పటికే ఆయనపట్ల, ఆయన మార్గం పట్ల అపార విశ్వాసం గల వారూ, గాంధీయే ఒక దైవంగా భావిస్తున్న వారూ వున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 2014లోనే నల్గొండ జిల్లాలో హైదరాబాద్ నుంచి 75 కిలోమీటర్ల దూరంలో మొత్తం నాలుగున్నర ఎకరాలలో 'మహాత్మాగాంధీ గుడి' అంటూ ఆలయ నిర్మాణం జరిగింది. ఆరుగురు సభ్యులతో కూడిన ట్రస్టు ఉంది. విరాళాల సేకరణ ద్వారా ఈ ఆలయ నిర్మాణం సెప్టెంబర్ 2014లో పూర్తయింది. సందర్శకుల విరాళాలతోనే పూజారి జీతం, ఆలయ ఖర్చులు సాగిపోతున్నాయి. రెండంతస్తుల ఈ ఆలయం రెండో అంతస్తులో ప్రధానాలయం ఉంది. క్రింది అంతస్తులో మహాత్ముని విగ్రహంతో సందర్శకులకు ధ్యానమందిరం ఉంది. ఒక గ్రంథాలయం కూడా ఏర్పరిచారు. గాంధీజీ జీవితం, ఆయన బోధించిన సూక్తులకు సంబంధించిన పుస్తకాలతో పాటు భగవద్గీత, బైబిల్, ఖురాన్ గ్రంథాలున్నాయి.

ఆలయాన్ని సందర్శించే యువత మహాత్ముని గూర్చిన విషయ పరిజ్ఞానం పొందగలుగుతున్నారని ట్రస్ట్ చైర్మన్ శ్రీపాల్‌రెడ్డి అంటున్నారు. ఆలయపూజారి ఉదయం ఆరు గంటలకు సుప్రభాతంతో ఆలయ ద్వారాలు తెరిచి నిత్యం పదహారు రకాల పూజలు నిర్వహిస్తున్నారట. గాంధీ నిజంగా దైవ స్వరూపుడనీ, ఆలయ సందర్శనానంతరం తన కూతురుకు వివాహం జరిగిందని ఓ రాజస్థాన్ వ్యాపారవేత్త, బెంగుళూరు నుంచి తెలుగురాష్ట్రానికి తాను ఎన్నాళ్ళగానో అభిలషించిన బదిలీ గాంధీ ఆలయ సందర్శనంతో సాకారమైందనీ ఓ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగిని ప్రకటించారట! ఆలయ ప్రాంగణంలోని మర్రి చెట్టుకు భక్తులు కుంకుమ రంగురిబ్బన్లు కట్టి తమ కోరికలు తీర్చమని మహాత్ముని ప్రార్థిస్తున్నారట!

వింతగానూ, విడ్డూరంగానూ, వెర్రితనంగానూ, అంధవిశ్వాసంగానూ, కొట్టిపారేసే వారున్నా గాంధీ ఆలయం భక్తులతో నేటికీ విరజిల్లుతోంది. "రక్తమాంసాలతో నిండివున్న ఇలాంటి బక్క పలచటి వ్యక్తి ఘనకీర్తిని సాధిస్తూ ఒకప్పుడు ఈ భూమి మీద నడిచాడు అంటే రాబోయే తరాలవారు నమ్మజాలకపోవచ్చు" అని ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ గాంధీ గురించి ఏనాడో అన్నాడు. "గాంధీ అనే పదం ఒక వ్యక్తి పేరుగా కాకుండా నేటి కల్లోలిత ప్రపంచంలో ఒక జీవిత విధానానికి సంకేతంగా రూపొందింది" అని ప్రపంచ ప్రసిద్ధ రచయిత్రి పెర్లబెక్ అంది. జీసస్, బుద్ధుడు వంటి వారి తరువాత అహింసకు ఒక పర్యాయమైనవారు గాంధీజీ. 'మన మహాత్ముడు' వంటి గ్రంథం ద్వారా శ్రీ ఎం.వి.ఆర్.శాస్త్రి వంటి జర్నలిస్టు రచయిత గాంధీ జీవితంలోని అనేక కోణాలను, వైరుధ్యాలను విశదం చేసినా, రిచర్డ్ అటెన్‌బరో దర్శకత్వంలో బెన్ కిగ్స్‌లే గాంధీపాత్రలో 1982లో విడుదలైన గాంధీ చిత్రం, మేకింగ్ ఆఫ్ మహాత్మా చిత్రం, అలాగే సంజయ్‌దత్ మున్నాభాయ్, చిరంజీవి శంకర్‌దాదాలుగా వచ్చిన 'గాంధీగిరి' చిత్రాలు ఈ తరాన్ని మహాత్ముని సందేశపథం గురించి పునర్మూల్యాంకనం చేశాయనక తప్పదు.

రాజస్థాన్ విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ నరేశ్‌దధీచ్ సామాజిక మాధ్యమైన 'ట్విట్టర్' ద్వారా యువతకు గాంధీ కథను, జీవితాన్ని, సందేశాన్ని అందిస్తూ ఫేస్‌బుక్ ఖాతాలోనూ గాంధీ సందేశాలను విస్తృత పరుస్తున్నారు. తపాలాశాఖ గాంధీ 150వ జయంతి సందర్భంగా వెలువరించిన వృత్తాకారపు తపాలా బిళ్ళలతో ఇప్పటికి గాంధీపై విడుదలైన తపాలా బిళ్ళల సంఖ్య 65కు చేరుకుందిట! మోడీ 'స్వచ్ఛభారత్ ' పరికల్పనకు మూలాధారనాడి గాంధీ సందేశస్ఫూర్తియే! గాంధీ జీవితచరిత్ర మలయాళ అనువాదం రికార్డు స్థాయిలో 2010 నాటికే 7.78 లక్షల విక్రయాలు జరిగిందిట. తెలుగు సాహిత్యంపై గాంధీజీ ప్రభావం కత్తుకబంటిగా వుందనాలి. క్రీ.శే. మొదలినాగభూషణ శర్మ గారే కాక ఈ విషయంపై పరిశోధనా గ్రంథాలు వెలువరించిన వారున్నారు. తుమ్మల సీతారామమూర్తి గారు గాంధీపై ఆరుకావ్యాలు వెలువరించి గాంధీ కవిగా పేరొందారు. గాంధీ 150వ జయంతి సందర్భంగా జంటనగరాల ప్రముఖ సాహితీ సంస్థగా ఖ్యాతిగాంచిన యువభారతి గాంధీ గారి 150 సూక్తులతో ఒక చిరుగ్రంథం వెలువరించడమేకాక యువకవి సమ్మేళనం 'దేశం – జాతిపిత సందేశం' పేర నిర్వహించి ఆ కవితా సంకలనాన్ని ఈ జనవరి 30న విడుదల చేస్తోంది.

'గాంధీ' అన్న రెండక్షరాలకున్న ఒక మాంత్రిక శక్తి ఇంకా సజీవమేనన్న భావనకు ప్రియాంకగాంధీ రాజకీయ ప్రాధాన్యత కూడా తాజా సాక్ష్యమని కాంగ్రెస్ శ్రేణులు సబురపడుతున్నాయి! ఏమయినా 'ఇలాంటి నరుడొకడిలాతలంపై నడయాడిన నాటి సంగతీ నమ్మరానిదని నమ్మకముండే ముందు తరాలకు చెప్పండి' అని సినీకవి అన్నట్లు అంటరానితనాన్నీ, అంతఃకలహాలనీ అంతం చేసేందుకే తన ఆయువంతా అంకితం చేసిన గాంధీ మార్గం – ఆరిపో(లే)ని దారి దీపం!



సుధామ
9849297958

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

విజయక్రాంతి, మంచిర్యాల: మంచిర్యాల జిల్లా బెల్లం పల్లి మండలంలోని పెద్దబూదే గ్రామానికి చెందిన సిహెచ్. నరేష్‌కు ఆదివారం బెల్లంపల్లి ఎమ్మెల్యే చిన్నయ్య 28,500 రూపాయాలను చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిన్నయ్య మాట్లాడుతూ.. అనారోగ్యం పాలైన ప్రతి ఒక్కరిని ఆదుకోవాడానికి సీఎం కేసీఆర్ ఎల్లవేళలా అందు బాటులో ఉంటారని అన్నారు. ఆసుపత్రుల ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆదుకుంటున్నారని అన్నారు. ఏవ రైనా బాధితులు ఉంటే సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



- ఎమ్మెల్యే భాస్కర్‌రావు

విజయక్రాంతి, మిర్యాలగూడ: పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. పథకం కింద మంజూరైన సహాయనిధి చెక్కులను ఆదివారం బాధిత కుటుంబాలకు అందజే శారు. మండలంలోని అవంతీపురంకు చెందిన కె. మహేశ్‌కు రూ.22 వేలు, విజయ్‌కుమార్ రూ.11 వేలు విలువ గల చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలకు సీఎం సహాయనిధి వరంలాంటిదన్నారు. మెరుగైన వైద్య సేవలు పొందేం దుకు ప్రభుత్వం ఆర్థికసాయం అందజేస్తుందన్నారు. కార్పోరేట్ వైద్యసేవలు పొంది ప్రజలందరూ ఆరో గ్యంగా ఉండాలన్నారు. పేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుగ్యాల వెంకన్న పాల్గొన్నారు.

చిట్టీల వ్యాపారి మోసం

- మహిళా ఆత్మహత్యాయత్నం

విజయక్రాంతి, ఎల్బీనగర్: ఎల్బీనగర్ శివశంకర్ కాలనీకి చెందిన వెంకటేష్ అనే వ్యక్తి అదే కాలనీలో నివాసముంటున్న స్థానిక రెడీమేడ్ బట్టల వ్యాపారి గణేష్ వద్ద 5.లక్షల రూపాయల ప్రయివేటు చిట్ వేశాడు. చిట్టి లిఫ్ట్ చేసిన మొత్తంలో 2.50 లక్షల రూపా యలు బకాయి ఉండగా చిట్టి పైసలు ఇవ్వకపోగా మానసికంగా ఇబ్బందులు గురి చేస్తున్నాడు.

ఇటీవల కాలంలో వెంకటేష్ మృతి చెందాడు. వెంక టేష్ భార్య కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా గణేష్‌ను పలుమార్లు చిట్టి డబ్బులు ఇవ్వాలని కోరినా గణేష్ ఇవ్వడానికి నిరాకరిస్తున్నాడు. దీంతో తీవ్ర మనస్తాపా నికి గురైన బాధితురాలు తోట లక్ష్మీ నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యకు ఒడిగట్టింది.

వెంటనే విషయాన్ని గమనించిన స్థానికులు, బంధు వులు మహిళను వైద్య చికిత్స నిమిత్తం ఎల్బీనగర్‌లోని మెడికేర్ హాస్పిటల్‌కు తరలించారు. ఇదే విషయాన్ని బాధిత మహిళ సోదరుడు పవన్ గణేష్‌ను నిలదీ శాడు. పవన్‌ను కూడా చిట్టి వ్యాపారి గణేష్ బెదిరించాడు. దీంతో చిట్టివ్యాపారిపై ఎల్బీనగర్ పోలి స్‌స్టేషన్‌లో బాధితులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు కేసు నమో దు చేసి గణేష్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. తమ షాప్ పైకి మూకుమ్మడిగా దాడిచేసి మమ్మల్ని కొట్టారని, దాడికి పాల్పడిన దృశ్యాలన్ని సీసీ కెమెరాలలో నిక్షిప్తం అయ్యాయని మాపై దాడికి పాల్పడిన వారిపై కుడా చర్యలు తీసుకోవాలని చిట్టి నిర్వాహకుడు గణేష్ కూడా పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

మరో రెండు రోజులు తుఫాను ప్రభావం

- చొరవ చూపిన సీఎం కేసీఆర్
- రంగంలోకి దిగిన విజిలెన్స్, విపత్తు సిబ్బంది.
- పలు ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిశీలన జరిపిన కమీషనర్లు
- అప్రమత్తమైన జీహెచ్‌ఎంసీ





విజయక్రాంతి, హైదరాబాద్: బంగాళాఖాతంలో ఉపరితల ద్రోణితో ఏర్పడ్డ తుఫాను ప్రభావం మరో రెండు రోజులు ఉండనుండటంతో గ్రేటర్ హైదరా బాద్ నగరపాలక సంస్థ అప్రమత్తమైంది. అంతేగాక శనివారం ఏకంగా ముఖ్యమంత్రి కేసీఆర్ నగర కమీష నర్‌కు ఫోను చేసి ముందస్తు చర్యలపై ఆరా తీయడం అధికారులను మరింత అత్రమత్తం చేయటంతో అధి కారులు అదేరోజు అర్థరాత్రి నుంచి ముందస్తు చర్యలకు దిగారు. కమీషనర్ దాన కిషోర్ , పోలీసు కమీషనర్ అంజనీ కుమార్, జీహెచ్ ఎంసీ విజిలెన్స్ , విపత్తు నిర్వహణ డైరెక్టర్ విశ్వజిత్ కంపాటితో కలిసి గ్రేటర్ బల్దియా కమీషనర్ దాన కిషోర్ పలు ప్రాంతా లను పరిశీలించారు. ఖైరతాబాద్, రాజ్ భవన్ రోడ్డు, లక్డీకాపూల్, జూబిలీ హిల్స్ ప్రాంతాలలో పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. శనివారం పడిన వానతో పాడైన రోడ్లను వెంటనే మరమ్మత్తు చేసేందుకు ఆదే శించారు. మరో వైపు రంగంలోకి దిగిన విజిలెన్స్ ,విపత్తు నిర్వహణ సిబ్బంది పంజాగుట్ట ఫ్లైఓవర్ తో పాటు పలుప్రాంతాల్లో పేరుకుపోయిన నీటిని తొలగిం చారు. నీరు నిలిచిపోయే ప్రాంతాల వద్ద ఏ సమయంలో నీరు నిలిచిపోయినా వెంటనే సరిదిద్దటా నికి సిబ్బంది ని మోహరించారు. శాస్త్రీపురం డివిజన్ పరిధిలోని మీరాలం చెరువు చాంబర్ తో పాటు, సైదా బాద్ డివిజన్ అక్బర్ బాగ్, గంగానగర్ వద్ద నాలాల్లో పేరుకున్న మేటను తొలగించారు. వర్షం ఆదివారం తెల్లవారు జాము వరకు నగరంలోని షాపూర్ నగర్ లో 54.7,కత్బుల్లాపూర్ లో 48.5, మాధాపూర్‌లో 5.8,ఆసిఫ్‌నగర్ లో 46.3,గోల్కొండలో 40.8,చందూ లాల్ బారాధరిలో 34.8,బండ్లగూడ (చాంద్రాయణ గుట్ట)లో 34.0, చార్మినార్ లో 32.8, శ్రీనగర్ కాల నీలో 31.5 ఎం,ఎం నమోదైంది.

వైద్యులు దైవంతో సమానం..



విజయక్రాంతి, కరీంనగర్: వైద్యులు దైవంతో సమానం అని, తెలంగాణ ప్రభుత్వం వైద్య, విద్యకు పెద్ద పీట వేస్తుందని కరీంనగర్, జగిత్యాల ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, సంజయ్‌కుమార్ అన్నారు. కరీం నగర్‌లోని స్థానిక ప్రతిమ మల్టిప్లెక్స్‌లో తెలంగాణ ఆసుపత్రులు, నర్సింగ్‌హోమ్స్ అసోసియేషన్ (తానా) 4వ రాష్ట్రస్థాయి సదస్సును ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజర య్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రభుత్వం వైద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకవస్తుం దని అన్నారు. వైద్యులే ప్రత్యక్ష దైవాలు అని, ఏ వైద్యుడు కూడా తన వద్దకు వచ్చే పేషేంట్లకు హాని చేయాలని ఆలోచన ఉండదని ప్రజలు దీనిని అర్థం చేసుకోవాలని అన్నారు. ఏ పరిస్థితుల్లో అయినా వైద్యులపై దాడులు చేస్తే అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగులకు వైద్యం చేసేందుకు డాక్టర్లు వెనుకడుగు వేసే అవకాశం ఉందని అన్నారు. టూరిజం హబ్‌గా మారుతూ లా అండ్ ఆర్డర్ సక్రమంగా అమలవుతున్న కరీంనగర్‌ను వైద్యులు సేఫ్‌జోన్‌గా భావిస్తున్నారని అన్నారు. వైద్యులంతా ఐక్యంగా ఉండి సమాజసేవలో పాల్గొంటూ వైద్య సేవలను విస్తరించాలని అన్నారు. కార్యక్రమంలో టీఎస్‌ఎమ్‌ఎస్ చైర్మన్ డాక్టర్ రవీంద ర్‌రెడ్డి, టీఎన్ హాస్పిటల్ బోర్డు చైర్మన్ డాక్టర్ రవీందర్‌రావు, యశోదగ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ జీఎన్ రావు, తానా ఆర్గనైసింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ ఎడవెల్లి విజయేందర్‌రెడ్డి, తానా రాష్ట్ర అధ్య క్షుడు డాక్టర్ కశారి సాగర్‌రావు, మాజీ తానా అధ్యక్షుడు డాక్టర్ క్రిష్ణప్రసాద్, ప్రధానకార్యదర్శి డాక్టర్ నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైకాపాలోకి దగ్గుబాటి కుమారుడు

- జగన్‌ను కలిసిన తండ్రి, తనయులు

విజయక్రాంతి, హైదరాబాద్: వైకాపాతో కలిసి పనిచేయడానికి తన కుమారుడు హితేష్ నిర్ణయించా రని దగ్గుబాటి వెంకటేశ్వరరావు తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లో దగ్గుబాటి ఆయన కుమారుడు హితే ష్‌తో కలిసి జగన్ మోహన్ రెడ్డిని కలిశారు. అందుకోసమే వైకాపా అధినేత జగన్‌ను కలిసినటు దగ్గుబాటి చెప్పారు. లోటస్‌పాండ్‌లోని నివాసంలో భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పార్టీతో కలిసి పనిచేసే అంశంపై మాత్రమే చర్చించా మని, ఎప్పుడు చేరేది త్వరలో వెల్లడిస్తామని వివరిం చారు. ప్రకాశం జిల్లా పర్చూరు టికెట్ గురించి చర్చించారా? అన్న ప్రశ్నకు పార్టీనే నిర్ణయం తీసుకుం టుందని చెప్పారు. తన సతీమణి పురందేశ్వరి రాజకీయాల్లో ఉంటే భాజపాలోనే కొనసాగుతారని తెలిపారు. లేకుంటే రాజకీయాల నుంచి తప్పుకుంటా రని, అది ఆమె వ్యక్తిగత అంశమని చెప్పారు. ఏపీలో ప్రభుత్వ పనితీరు గాడి తప్పిందని, డబ్బుల్లేవంటూ దీక్షల పేరిట కోట్ల రూపాయలు ఖర్చు చేయడం సరి కాదని దగ్గుబాటి వెంకటేశ్వర రావు హితవు పలికారు.

విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు చాలా ముఖ్యం



- ఉప్పల్ తహసిల్దార్ రమేష్ కుమార్

విజయక్రాంతి, ముషీరాబాద్: విద్యార్థులు క్రమ శిక్షణ తో విద్యను అభ్యసించాలని ఉప్పల్ తాహసిల్దార్ రమేష్ కుమార్ పేర్కొన్నారు. సికింద్రాబాద్ తార్నాక నారాయణ హై స్కూల్ వార్షికోత్సవ వేడుకలు తార్నాక సంఘీ స్కూల్ ఆవరణలో జరిగాయి.ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ తహసిల్దార్ రమేష్ కుమార్, తార్నాక కార్పొరేటర్ ఆలకుంట సర స్వతి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యతోనే సమాజ అభివృద్ధి సాధ్యమన్నారు. విద్యార్థులు విద్యతో పాటు సాంస్కృతిక క్రీడల్లో రాణించేందుకు కృషి చేయాల న్నారు. అనంతరం వివిధ పోటీల్లో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు తహసిల్దార్ బహుమతు లను అందజేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ తార్నాక బ్రాంచ్ డీన్ పరమేశ్వర్, ప్రిన్సిపాల్ దుర్గా మల్లేశ్వరీ, వైస్ ప్రిన్సిపాల్ పర్వీన్ తో పాటు నారా యణ వివిధ బ్రాంచ్ ల ప్రిన్సిపల్స్, అధ్యాపకులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొ న్నారు.

యుద్ధప్రాతిపదికన సమస్యలు పరిష్కరిస్తా



- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

విజయక్రాంతి, ఎల్బీనగర్: యుద్ధప్రాతిపదికన సమస్యలు పరిష్కారిస్తానని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. ఆదివారం నాగోల్ డివిజన్‌లో ఆయన అధ్యక్షతన మమతనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో కాలనీ వాసులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాబోయే రోజుల్లో డివిజన్‌లో అభివృద్ధి కార్యాచరణ సమీక్షపై సమావేశం నిర్వహించారు. చుట్టుప్రక్కల కాలనీ వాసులు తమ తమ సమస్యలు తెలిపారు. రోడ్లు, వీధి దీపాలు, డ్రైనేజీ, కరెంట్, సీసీ కెమెరాలు, కమ్యూనిటీ హాల్ నిర్మాణ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనికి స్పందిస్తూ త్వరలోనే కాలనీఓ ఉన్న అన్ని సమస్యలు ఉన్నత అధికారులు దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం చేస్తానని హామి ఇచ్చారు. కాలనీ వాసులు మరిన్ని పెద్ద పెద్ద సమ స్యలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వాటిని కూఆ వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని చెప్పారు. ప్రభుత్వం ఏర్పడి ఇంకా కొత్త మంత్రులను నియమించలేదు కాబట్టి ఎవరిని సంప్రదించాలో తెలియడం లేదని అన్నారు. కొత్తగా మున్సిపల్ శాఖ మంత్రిని నియమిస్తే మనం వెళ్లి వారిని సంప్రదిద్దామని అన్నారు. ఇప్పుడు మనం చేసే పనులు వచ్చే తరం వారు ఇబ్బందులు పడకుండా అభివృద్ధి చేయాలని తెలిపారు. అలాగే మీ దృష్టికి ఏమి ఆయన సమస్యలు వస్తే వెంటనే తనను సంప్రదించాలని కోరారు. ఇంకా కొత్తగా నిర్మాణం చేపడితే డబ్బులు వసూళ్లు చేస్తున్న విషయం తెలిసిం దని, అలాంటి వారి విషయంలో స్దానికులు ఎవరికి డబ్బులు ఇవ్వవద్దు అని కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆనంతుల రాజిరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆజాద్, చిరంజీవి, శేఖర్‌రెడ్డి, వివిధ కాలనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

గ్రామాన్ని అభివృద్ధి చేస్తా: సర్పంచ్ రవీందర్



విజయక్రాంతి, మిర్యాలగూడ: గ్రామంలో మౌళిక వసతులు కల్పించి అభివృద్ధి చేస్తానని నూతనంగా ఎన్నికైన జంకుతండా సర్పంచ్ మాలోతు రవీందర్ నాయక్ అన్నారు. సర్పంచ్ ఎన్నికైన సందర్భంగా ఆది వారం గ్రామస్తులు ఆయన్ను ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ని కల ముం దు ఇచ్చిన హామీల్లో భాగంగా గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పిస్తానన్నారు. రోడ్లు, డ్రైనేజీ ఏర్పాటు చేయడంతో పాటు, ప్రతి ఇంటికి మంచినీరం దేలా చూస్తానన్నారు. వీధి దీపాలు, ఇంటింటికీ మరుగుదొడ్ల నిర్మాణం వంటివి ఏర్పాటు చేయిస్తాన న్నారు. అర్హులైన పేదలందరికీ డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు అందేలా పాటుపడతానన్నారు. ఈ కార్యక్ర మంలో కాలనీ వాసులు శంకర్‌నాయక్, మాలోతు దశరథ్‌నాయక్, వార్డు సభ్యులు శ్రీనివాస్, శ్రీను, చరణ్, రవి, జబ్బార్, బద్రు, రవీందర్ పాల్గొన్నారు.

విజేతలకు అభినందనలు

- డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్

విజయక్రాంతి, హైదరాబాదు: అన్ ఆర్మడ్ కాంటి న్‌జెంట్ కేటగిరీలో ప్రథమ బహుమతి గెలుచుకున్న సోషల్, ట్రైబల్ వెల్ఫేర్ విద్యార్థులకు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూ షన్స్ సొసైటీ (టీఎస్‌డబ్లుఆర్‌ఇఐఎస్) కార్యదర్శి డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. 70వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన ఉత్సవాల్లో తమ విద్యార్థులు ప్రతి భను చాటారన్నారు. క్రీడల్లో విద్యార్థులు ఎదిగేందుకు వారిని స్పోర్ట్స్ ఆఫీసర్ డాక్టర్ రామ్ లక్ష్మణ్ తీర్చి దిద్దు తున్నారన్నారు. సీఎం కేసీఆర్ ఆశించిన కేజీ టు పీజీ మిషన్‌లో భాగంగా విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చి దిద్దుతున్నామన్నారు.

పోటీ పరీక్షల ప్రత్యేకం.. (వయస్సులు)

ఈ వయస్సు లు అనే టాపిక్ నుండి ప్రతి సారి రెండు లేదా మూడు ప్రశ్నలు అన్ని రకాల పోటీ పరీక్షలలో రావడం గమనిస్తున్నా ము ఈ ప్రశ్నలను విద్యార్థి X,Y అనుకొని సాధన చేస్తుంటాడు కానీ వీటిని సులభంగా చేయడానికి గణిత బోధన పద్ధతులు నిగమన పద్ధతి అనగా ఆన్సర్ నుండి ప్రశ్నకు వచ్చే విధానంలో ప్రతిక్షేపణ పద్ధతి ద్వారా ప్రశ్నలు ఇవ్వబడిన నియమ నిబంధనల ఆధారంగా సాధన చేస్తే ఎలాంటి steps లేకుండా పొందవచ్చు

1) 5 సంవత్సరాల క్రితం తండ్రి వయసు కొడుకు వయసుకు రెట్టింపు ఇప్పుడు వారి జ్మాంతర వయసుల మొత్తం 70 అయిన వారి వయస్సులు ఏమి?
A)35,65 B)65,35
C)45,25 D)50,20

2) ఇప్పుడు ఒకడి వయస్సు 35 సంవత్సరాలు అతనీ కొడుకు వయసు 7 సంవత్సరాలు ఎన్ని సంవత్సరాల తర్వాత కొడుకు వయసు తండ్రి వయసులో సగం ఉంటుంది?
A) 14 B)5 C)6 D)21

3) A ప్రస్తుత వయసు B వయసుకు రెండు రెట్లు 30 సంవత్సరాల తర్వాత A వయసు B వయసుకు ఒకటిన్నర రెట్లు ప్రస్తుతం A,B ల వయస్సులు ఎంత ?
A)50,25 B)70,35
C)60,30 D)40,80

4) ఇప్పుడు కొడుకు వయసు తండ్రి వయసులో 6వ వంతు 5 సంవత్సరాల తర్వాత వారి వయసుల మొత్తం 45 సంవత్సరాలు ఇప్పటి వారి వయస్సు లు ఎంత?
A) 42,7 B)30,5
C)24,4 D)32,4

5) A,B ల ప్రస్తుత వయసులు 20 సంవత్సరాలు, 5 సంవత్సరాలు. ఎన్ని సంవత్సరాల తర్వాత A వయస్సు B వయసుకు రెట్టింపు ఉండను ?
A)5 B)15 C)10 D)20

6) 13 సంవత్సరాల క్రితం శోభ వయస్సు 13 సంవత్సరాల తరువాత శోభ వయసులో సగం ఉంటుంది ప్రస్తుతం శోభ వయసు ఎంత ?
A)26 B) 39 C) 13 D) 52

7) ఇప్పుడు రావు గారి వయస్సు 50 సంవత్సరాలు అతడి కుమార్తె సౌజన్య వయస్సు 20 సంవత్సరాలు ఎన్ని సంవత్సరాల క్రితం రావు వయస్సు సౌజన్య వయస్సుకు 3 రెట్లు ఉండును?
A)10 B) 4 C) 15 D) 5

8) ఇప్పుడు తండ్రి వయస్సు కొడుకు వయసుకు 3 రెట్లు, 6సంవత్సరాల క్రితం తండ్రి వయసు కొడుకు వయసుకు 4 రెట్లు 6 సంవత్సరాల తరువాత తండ్రి కొడుకుల వయస్సుల నిష్పత్తి కనుగొనుము?
A) 3:1 B) 5:2 C) 7:2 D) 4:1

9) ఇప్పుడు సౌమ్య వయసు ఆమె తల్లి శోభ వయసులో 4 వ వంతు 20 సంవత్సరాల తర్వాత సౌమ్య వయసు ఆమె తల్లి వయసులో సగం ఉన్న ఇప్పుడు వారి వయస్సులు కనుగొనుము?
A) 32,8 B) 40,10
C) 60,15 D) 75,25

10) A,B ల వయస్సుల నిష్పత్తి 3:1, 4 సంవత్సరాల ముందు వారి నిష్పత్తి 4:1 A యొక్క ప్రస్తుత వయసు ఎంత?
A) 36 B) 48 C)40 D)32

11) తల్లి కుమార్తె ల వయస్సుల నిష్పత్తి 4:1 వారి వయస్సుల మొత్తం 55 సంవత్సరాలు అయినా కుమార్తె వయసు ఎంత?
A) 44 B) 33 C) 11 D) 6

12) తండ్రి కుమారుల వయస్సుల నిష్పత్తి 3:2 వారి వయస్సుల భేదం 21 సంవత్సరాలు అయినా తండ్రి వయసు ఎంత?
A)53 B)63 C) 45 D)65

13) తల్లి కుమారుల వయస్సుల నిష్పత్తి 5:3 వారి వయస్సుల మొత్తం 64 సంవత్సరాలు వారి వయస్సుల భేదం ఎంత?
A) 16 B) 26 C) 8 D)18

14) తండ్రి కుమార్తెల వయస్సుల మొత్తం 45 సంవత్సరాలు వయస్సుల భేదం 27 సంవత్సరాలు అయినా కుమార్తె ,తండ్రి వయస్సు ల నిష్పత్తి ఎంత?
A) 2:1 B) 1:2 C) 1:4 D) 4:1

15) తల్లి కుమార్తెల వయస్సుల మొత్తం 56 సంవత్సరాలు వారి వయసుల భేదం 24 సంవత్సరాలు అయినా తల్లి వయసు ఎంత?
A) 40 B) 35 C) 16 D) 21

16) అక్కాతమ్ముళ్ల వయస్సుల నిష్పత్తి 2:1 వారి వయసుల మొత్తం 15 సంవత్సరాలు 15 సంవత్సరాల తర్వాత వారి వయస్సుల నిష్పత్తి ఎంత?
A) 5:3 B) 5:4 C) 3:4 D) 2:1

17) బావ మరదళ్ల వయసుల నిష్పత్తి 8:9 వారి వయస్సుల భేదం 2 సంవత్సరాలు అయినా 8 సంవత్సరాల క్రితం వారి వయస్సుల నిష్పత్తి ఎంత?
A) 5:4 B) 5:6
C) 4:5 D) 2:6

18) ఒక ఇంటిలో తండ్రి తల్లి కుమారుల వయస్సుల నిష్పత్తి 11:10:4 భార్య భర్త ల వయస్సుల భేదం 4 సంవత్సరాలు అయినా కుమారుని వయసు ఎంత?
A) 16 B) 14
C) 13 D) 18

19) 5 సంవత్సరాల తర్వాత అనిత, సరిత వయస్సు నిష్పత్తి2:3 మరియు వారి వయస్సుల మొత్తం 65 సంవత్సరాలు అయినా ప్రస్తుతం అనిత వయసు ఎంత?
A)21 B) 19
C) 23 D)25

20) ప్రస్తుతం తండ్రి వయసు కొడుకు వయసుకు రెట్టింపు 6 సంవత్సరాల తరువాత తండ్రి కొడుకుల నిష్పత్తి 9:5 అయితే ప్రస్తుతం తండ్రి వయసు ఎంత?
A)24 B) 56 C) 48 D) 62

21) 10 సంవత్సరముల తరువాత శ్యాం, సురేష్ ల వయసుల నిష్పత్తి2:3 ప్రస్తుతం వారి వయసుల మొత్తము 30 సంవత్సరాలు అయితే ప్రస్తుతం శ్యాం మరియు సురేష్ వయస్సులు ఎంతెంత?
A) 10,20 B) 29,30
C) 10,30 D)none

22) తండ్రి కుమార్తెల వయసుల మొత్తం 56 సంవత్సరాలు 4 సంవత్సరాల తరువాత తండ్రి వయసు కుమారుని వయసుకు 3 రెట్లు అయినా కుమారుడి ప్రస్తుత వయసు ఎంత?
A) 34 B). 27 C). 36 D)12

23) 5 సంవత్సరాల క్రితం నా వయసు 5 సంవత్సరాల తరువాత నా వయసు నిష్పత్తి 5:7 అయినా ప్రస్తుతం నా వయస్సు ఎంత?
A) 25 B) 30
C) 35 D) 40

24) 10 సంవత్సరాల క్రితం నా వయసు 5 సంవత్సరాల తరువాత నా వయస్సుల నిష్పత్తి 2:3 అయినా ప్రస్తుతం నా వయసు ఎంత?
A) 42 B)45
C) 40 D) 60

25) 3 సంవత్సరాల క్రితం ఇద్దరి మిత్రుల వయస్సుల బేధం 1 సంవత్సరం ప్రస్తుతం వారి వయస్సుల భేదం ఎంత?
A) 3 B) 6
C) 5 D) 1

ANSWERS

1) A 2) D 3) C 4) B
5) C 6) B 7) D 8) B
9) B 10) A 11) C 12) B
13) A 14) C 15) A
16) B 17) C 18) A
19) A 20) C 21) A
22) D 23) B 24) C
25) D



– ముత్తినేని వీరయ్య
ఎంఫిల్, మ్యాథ్స్, బీఈడీ
గణిత విశ్లేషకులు,
అర్థమేటిక్& రీజనింగ్
షార్ట్ కట్స్ రచయిత,
సీనియర్ కాలమిస్ట్,
డైరెక్టర్, రామానుజన్ స్టడీ సర్కిల్

విజయపథం

GENERAL MEDICINE & SURGERY

(గత సంచిక తరువాయి)

47. A client has been diagnosed with Disseminated Intravascular Coagulation (DIC). Which of the following is contraindicated with the client?
a) Administering Heparin
b) Administering Coumadin
c) Treating the underlying cause
d) Replacing depleted blood products

48. A female client is receiving IV Mannitol. An assessment specific to safe administration of the said drug is:
a) Vital signs q4h
b) Weighing daily
c) Urine output hourly
d) Level of consciousness q4h

49. A male clients left tibia is fractures in an automobile accident, and a cast is applied. To assess for damage to major blood vessels from the fracture tibia, the nurse in charge should monitor the client for:
a) Swelling of the left thigh
b) Increased skin temperature of the foot
c) Prolonged reperfusion of the toes after blanching
d) Increased blood pressure

50. After a long leg cast is removed, the male client should:
a) Cleanse the leg by scrubbing with a brisk motion
b) Put leg through full range of motion twice daily
c) Report any discomfort or stiffness to the physician
d) Elevate the leg when sitting for long periods of time.

51. A male client has undergone spinal surgery, the nurse should:

నర్సింగ్ పోటీ పరీక్షల కోసం

నర్సింగ్ ఉద్యోగాలకు సంబధించిన పోటీ పరీక్షల కోసం ఈ ప్రశ్నలు తయారు చేయడమైనది. జనరల్ మెడిసిన్ & సర్జరీ విభాగం నుంచి ప్రశ్నలు, సమాధానాలు, ఇతర అబ్రివేషన్లు, టెర్మినాలజీ అందిస్తున్నాం.



a) Observe the client's bowel movement and voiding patterns
b) Logroll the client to prone position
c) Assess the client's feet for sensation and circulation
d) Encourage client to drink plenty of fluids

ANSWERS

47. B, 48. C, 49. C, 50. D, 51. A



– స్వాతి శ్రీనివాస్
నర్స్ ఎడ్యుకేటర్,
కిమ్స్, కొండాపూర్

మరో 15 మానవరహిత యుద్ధ విమానాల కొనుగోలు

ఢిల్లీ: భారత రక్షణ బలగాలను బలోపేతం చేసే చర్యల్లో భాగంగా మరో 15 మానవరహిత యుద్ధ విమానాల(డ్రోన్) కొనుగోలుకు భారత్ సిద్ధమవుతోంది. ఇప్పటికే ఈ తరహా డ్రోన్ల తయారీలో పేరుగాంచిన ఇజ్రాయెల్ నుంచి వీటిని కొనుగోలు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. హరోప్ రకానికి చెందిన డ్రోన్లను పరిశీలిస్తున్నారు. ఎలక్ట్రో ఆప్టికల్ సెన్సార్లతో పనిచేసే ఈ తరహా విమానాలు శత్రు స్థావరాలపై దాడికి ఉపయోగకరంగా ఉంటాయి. దాడి చేయడానికి ముందు లక్ష్యం చేసిన పరిసరాలను క్షుణ్ణంగా అధ్యయనం చేయడానికి ఇవి ఎంతో తోడ్పాటును అందిస్తాయని రక్షణశాఖ వర్గాలు తెలిపాయి.

ప్రియాంకపై స్వామి వివాదాస్పద వ్యాఖ్యలు



ఢిల్లీ: కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా నియమితులైన ప్రియాంక గాంధీపై బీజేపీ సీనియర్ నేత, ఎంపీ సుబ్రహ్మణ్యస్వామి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఆమె 'బైపోలార్ డిజార్డర్' అనే మానసిక వ్యాధితో బాధపడుతున్నారంటూ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాధితో బాధపడేవారు సంతోషంలో అతిగా స్పందిస్తారు. బాధలో ఉన్నప్పుడు తీవ్రంగా కుంగిపోతారు. ప్రియాంక వ్యాధిని ప్రజలకు కూడా అంటించేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. మానసిక వ్యాధితో బాధపడుతున్న ప్రియాంక ప్రజా జీవితంలో పనిచేయలేరని పేర్కొన్నారు.

ప్రియాంక గాంధీ వాద్రాను తూర్పు యూపీ ప్రచార ఇన్చార్జ్గా నియమించాలని కాంగ్రెస్ ఇటీవల నిర్ణయించినప్పటి నుంచి ఆమెపై విమర్శల జడివాన కురుస్తోంది. బీజేపీ నేతలు సమయం దొరికినప్పుడల్లా ఆమెపై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. ఇటీవల బీహార్ మంత్రి వినోద్ నారాయణ్ ఝా మాట్లాడుతూ.. ప్రియాంక అందమైన ముఖం ఎన్నికల్లో ఓట్లు రాల్చబోదన్నారు. బీహార్ ఉప ముఖ్యమంత్రి సుశీల్ కుమార్ మోదీ మాట్లాడుతూ.. అవినీతిలో కూరుకుపోయిన రాబర్ట్ వాద్రా భార్యకు కాంగ్రెస్లో కీలక బాధ్యతలు అప్పగించడం వల్ల అంతిమంగా బీజేపీకే లాభమన్నారు. చాక్లెట్ ఫేస్తో లోక్సభ ఎన్నికలను ఎదుర్కోవాలని కాంగ్రెస్ భావిస్తోందంటూ బీజేపీ నేత కైలాష్ విజయ్ వర్గియా ఎద్దేవా చేశారు.

భారతరత్నలపై విమర్శలు



బెంగళూరు: రాజకీయాలకు అతీతంగా ఉండాల్సిన భారత రత్న పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం భ్రష్టు పట్టించిందని బసవదళ పీఠాధిపతి మాతే మహాదేవి ఆరోపించారు. బాగల్కోట జిల్లాలోని కూడలసంగమలో శనివారం ఆమె మీడియాతో మాట్లాడారు. సిద్దగంగ మఠాధిపతి శివకుమార స్వామిజీ అపార సేవలు భారతరత్న పొందేందుకు పూర్తిగా అర్హత పొందిన వన్నారు. అయినా కేంద్రం గుర్తించకపోవడం కర్ణాటకలోని లక్షలాది మంది వీరశైవ లింగాయత్లకు తీవ్ర క్షోభను మిగిలచ్చాయన్నారు. ఆర్ఎస్ఎస్ సిఫారసు చేసిన వారికే భారతరత్నలు ఇచ్చారని మండిపడ్డారు.

ట్రైన్ 18 ఇకపై వందే భారత్ ఎక్స్ప్రెస్



ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీ నుంచి వారణాసి వరకూ నడిచే అత్యాధునిక హైస్పీడ్ ట్రైన్ 18 పేరును వందే భారత్ ఎక్స్ప్రెస్గా నిర్ణయించినట్టు రైల్వే మంత్రి పీయూష్ గోయల్ వెల్లడించారు. దేశీయ పరిజ్ఞానంతో భారత ఇంజనీర్లు రూపొందించిన ఈ రైలు మేక్ ఇన్ ఇండియా కింద ప్రపంచ స్థాయి రైళ్ల నిర్మాణం మనకు సాధ్యమవుతుందనేందుకు నిదర్శనమని ఈ సందర్భంగా పీయూష్ గోయల్ పేర్కొన్నారు.

వందే భారత్ ఎక్స్ప్రెస్ గరిష్టంగా గంటకు 160 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. 16 కోచ్ల ఈ ట్రైన్ను ప్రధాని నరేంద్ర మోదీ త్వరలో జెండా ఊపి ప్రారంభించనున్నారు. ఈ రైలును రూ 97 కోట్ల వ్యయంతో రాయ్బరేలిలోని మోడ్రన్ కోచ్ ఫ్యాక్టరీ 18 నెలల పాటు శ్రమించి పట్టాలపైకి ఎక్కించనుంది. 30 సంవత్సరాల కిందట ప్రారంభించిన శతాబ్ది ఎక్స్ప్రెస్ వారసత్వానికి కొనసాగింపుగా వందే భారత్ ఎక్స్ప్రెస్ భావిస్తున్నారు. పూర్తి ఏసీ సదుపాయం కలిగిన వందే భారత్ ఎక్స్ప్రెస్ దేశంలోనే తొలి ఇంజన్ రహిత రైలుగా గుర్తింపు పొందనుంది. రెండు ఎగ్జిక్యూటివ్ చైర్ కార్లుండే వందే భారత్ ఎక్స్ప్రెస్ కాన్పూర్, అలహాబాద్లలో ఆగుతుంది.

ప్రధాని పదవికి రాహుల్ అర్హుడే..



- 15 ఏళ్లుగా ఎంపీగా ఉన్న రాహుల్
- ఆ పదవి చేపట్టేందుకు అన్ని అర్హతలున్న వ్యక్తి : తేజస్వీ యాదవ్

పట్నా: రాజస్థాన్, మధ్యప్రదేశ్, చత్తీస్గఢ్ ఎన్నికల్లో కాంగ్రెస్ను విజయ పథాన నిలిపిన ఆ పార్టీ చీఫ్ రాహుల్ గాంధీ.. పార్టీ నేతల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపారని ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ అన్నారు. రాహుల్ నాయకత్వ లక్షణాలపై ఎవరికీ ఎటువంటి అనుమానాలు అవసరం లేదని, ప్రధాని పదవి చేపట్టేందుకు ఆయన అన్ని విధాలా అర్హుడని అన్నారు. అయితే, ప్రధాని ఎవరన్నది ఎన్నికల తర్వాతే నిర్ణయిస్తామన్నారు.

రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా కొందరు ప్రచారం చేస్తున్నప్పటికీ ఆయనలోని పట్టుదల, విశాల హృదయం వల్ల ప్రజల ఆదరాభిమానాలు లభిస్తున్నాయన్నారు. ప్రధానికి కావాల్సిన అన్ని లక్షణాలు ఆయనలో ఉన్నాయన్నారు. ఆయన నాయకత్వ లక్షణాలను ప్రశ్నించాల్సిన అవసరం లేదని, 15 ఏళ్లగా ఎంపీగా ఉంటున్నారని తేజస్వీ యాదవ్ పేర్కొన్నారు. నిరంకుశ ప్రభుత్వాలు వద్దని పేర్కొన్న తేజస్వీ యాదవ్ బీజేపీని ఓడించేందుకు శాయశక్తులా కృషి చేస్తానని వివరించారు.

ఐక్యతా విగ్రహం సరోవరంలో

మొసళ్ల అలజడి

- పర్యాటకులకు ముప్పు రాకుండా తరలిస్తున్న అధికారులు



గాంధీనగర్: ప్రతీ రోజూ పెరుగుతున్న పర్యాటకుల భద్రతను దృష్టిలో పెట్టుకొని గుజరాత్లోని 'ఐక్యత విగ్రహం' సమీపంలోని చెరువుల్లో మొసళ్లను అధికారులు మరో ప్రాంతానికి తరలిస్తున్నారు. ఇందు కోసం డైక్3, 4 పిలిచే రెండు చెరువుల్లో 20కిపైగా బోన్లను ఏర్పాటు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. సర్దార్ సరోవర్ డ్యామ్ నుంచి విడుదలైన నీటిని నర్మదా ప్రధాన కెనాల్ చేరే కంటే ముందు కృత్రిమంగా ఈ చెరువుల్లో స్థిరీకరిస్తారు. ఈ విషయమై కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ఆరాధనా సాహూ మాట్లాడుతూ ఇప్పటి వరకూ 12మొసళ్లను పట్టుకున్నట్లు వెల్లడించారు. కెవాడియా గ్రామ సమీపంలో నెలకొల్పిన ఐక్యత విగ్రహాన్ని చూడటానికి పెద్ద ఎత్తున పర్యాటకులు వస్తుంటారని, వారికి ముప్పు వాటిల్లకుండా ముందస్తు చర్యల్లో భాగంగా వీటిని తరలిస్తున్నామని ఆమె పేర్కొన్నారు.

ఎన్ని మొసళ్లను తరలించాలనేది లక్ష్యాలు నిర్దేశించుకోలేదని, ఇప్పటి వరకూ 12మొసళ్లను పట్టుకున్నామని, ఆ ప్రాంతంలో మరో 300వరకూ మొసళ్లు ఉండొచ్చని ఆమె అభిప్రాయపడ్డారు. మరో అధికారి ఇడ్రిష్ తోపియా మాట్లాడుతూ చెరువుల్లో ఏర్పాటు చేసిన 20 బోన్లలో చేపలను, మాంసాన్ని ఎరగా వేశామని చెప్పారు. త్వరలోనే మిగిలిన మొసళ్లు ఆహారం కోసం వచ్చి అందులో చిక్కుతాయని, అనంతరం వాటిని రెస్క్యూ సెంటర్కు తరలిస్తామని చెప్పారు. త్వరలోనే వాటిని సర్దార్ సరోవర్ ప్రధాన జలాశయంలో వాటిని విడుదల చేస్తామన్నారు. ఈ చెరువుల్లో పర్యాటకుల కోసం సీప్లేన్ సర్వీస్ను ప్రారంభించేందుకే అందులోని మొసళ్లను తరలిస్తున్నారనే వార్తలపై స్పందించడానికి వారు నిరాకరించారు. జనవరి 23న ఆ రాష్ట్ర మంత్రి భూపేంద్రసిన్హా మాట్లాడుతూ అహ్మదాబాద్లోని సబర్మతి నది నుంచి ఐక్యత విగ్రహం వరకూ సీప్లేన్ సర్వీస్ను ప్రారంభించనున్నామని ప్రకటించారు.

భారత రత్నకు శివకుమారస్వామి అర్హులు

- నిస్వార్థ సేవా తత్పరునికి ఇవ్వకపోవడంపై విమర్శలు



బెంగళూరు: మన దేశంలో ప్రతిష్టాత్మక పురస్కారం భారత రత్నను సిద్ధగంగ మఠాధిపతి శివకుమార స్వామికి ప్రదానం చేసేందుకు ఆయన పేరును కేంద్రం పరిగణనలోకి తీసుకోకపోవడం దురదృష్టకరమని కర్ణాటక హోం మంత్రి ఎం.బి.పాటిల్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఇక్కడ తనను కలుసుకున్న ఓ వార్తా సంస్థ ప్రతినిధితో ఆయన మాట్లాడారు.

సిద్ధగంగ మఠాధిపతి కడ వరకు ఉచిత విద్య, భోజన సదుపాయాల కల్పిస్తూ, నిరాశ్రితులకు ఇళ్లను నిర్మించి ఇచ్చారని గుర్తు చేశారు. నిస్వార్థంగా ఆయన ఎనిమిది దశకాల పాటు చేసిన సేవలను కేంద్రం పరిగణనలోకి తీసుకోకపోవడం శోచనీయమన్నారు. ఆయన గత సోమవారం శివైక్యం చెందిన తరువాత కూడా భారతరత్న ప్రకటించాలని కేంద్రాన్ని తమ ప్రభుత్వం కోరిందని చెప్పారు. శివకుమార స్వామికి భారతరత్నను ప్రకటించకపోవడంతో భక్తులతో పాటు, కన్నడిగులంతా నిరాశకు గురయ్యారని తెలిపారు.

ఆయన పేరును పరిగణనలోకి తీసుకోని విషయమై కేంద్రం స్పష్టమైన ప్రకటన ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే పద్మవిభూషణ్, కర్ణాటక రత్న పురస్కారాలను అందుకున్న శివకుమార స్వామికి కేంద్రం స్వచ్ఛందంగా భారతరత్న పురస్కారాన్ని ప్రకటించవలసిన అవసరం ఉందన్నారు. అన్ని రాజకీయ పార్టీలు, ప్రభుత్వం చేసిన విన్నపాలను కేంద్రం నిర్లక్ష్యం చేసిందన్నారు. పాటిల్ విమర్శలకు మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా గొంతు కలిపారు.

అయోధ్య కేసు విచారణ కష్టమే..

- మంగళవారం విచారణ చేపట్టే అవకాశం లేనట్టే..
- ధర్మాసనంలో అందుబాటులో లేని న్యాయమూర్తి



ఢిల్లీ: సుప్రీంకోర్టు అయోధ్య రామ జన్మభూమి కేసును మంగళవారం విచారణ చేపట్టే అవకాశం లేదు. కేసు విచారణ కోసం ఏర్పాటు చేసిన ఐదుగురు బెంచ్ లో ఓ జడ్జి అందుబాటులో లేరని సుప్రీంకోర్టు రిజిస్ట్రార్ వెల్లడించారు. ఈ ధర్మాసనంలో జస్టిస్. ఎస్ఏ బోడ్గె కూడా ఉన్నారు ఆయన 29న అందుబాటులో లేకపోవటంతో మంగళవారం విచారణ చేపట్టటం లేదని స్పష్టం చేశారు. అయోధ్య వివాదంపై దాఖలైన పిటిషన్లను విచారించ డానికి సుప్రీంకోర్టులో ఐదుగురు సభ్యుల కొత్త ధర్మా సనం ఏర్పాటయ్యిం ది. ఈ మేరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి రంజన్ గొగోయ్ నూతన ధర్మాసనాన్ని ప్రకటించారు. రంజన్ గొగోయ్ నేతృత్వం వహిస్తున్న ఈ బెంచ్లో జస్టిస్ అబ్దుల్ నజీర్, జస్టిస్ అశోక్ భూషణ్లను తీసుకున్నారు. వీరితో పాటు జస్టిస్ ఎస్ఏ బోడ్గే, జస్టిస్ డివై చంద్రచూడ్లు ధర్మాసనంలో సభ్యులుగా ఉన్నారు. ఈ కేసు విచారణ ఈనెల 29 నుంచి ప్రారంభం కావాల్సి ఉంది. కేసు విచారణలో భాగంగా ఈనెల 11న అప్పటి ఐదుగురి సభ్యుల ధర్మాసనంలో సభ్యుడిగా ఉన్న జస్టిస్ యు యు లలిత్.. ఈ కేసు నుంచి తప్పుకున్నారు.

కోటాపై విపక్షాలది దుష్ప్రచారం

- అన్ని వర్గాల సంక్షేమానికి సంకేతం
- తమిళనాడు పర్యటనలో ప్రధాని
- మధురైలో ఎయిమ్స్ ఆస్పత్రికి శంకుస్థాపన
- మోదీ రాకపై వెల్లువెత్తిన నిరసన



చెన్నై: అగ్రవర్ణ కోటాపై వివిధ రాజకీయ పార్టీలు చేస్తున్న దుష్ప్రచారం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. తమిళనాడులోని తోపూర్లో ఆదివారం జరిగిన ర్యాలీలో ఆయన పాల్గొని ప్రసంగించారు. అగ్రవర్ణ పేదలకు విద్య, ఉద్యోగాల్లో పది శాతం రిజర్వేషన్లు కల్పించడం వల్ల అన్ని వర్గాల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందనేందుకు సంకేతమని మోదీ స్పష్టం చేశారు. సమాజంలోని అన్ని వర్గాలకూ విద్య, ఉపాధి అవకాశాలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు తమ ప్రభుత్వం కట్టుబడిఉందన్నారు. ఇప్పటికే రిజర్వేషన్ ప్రయోజనాలు పొందుతున్న దళితులు, గిరిజనులు, ఓబీసీలపై ఎలాంటి ప్రభావం లేకుండా అగ్రవర్ణ పేదలకు కోటా వర్తింపు చేసేందుకు తమ ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అయితే తమిళనాడులో కొన్ని రాజకీయ పార్టీలు తమ రాజకీయ ప్రయోజనం కోసం పది శాతం కోటాపై దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. ప్రధాని మోదీ మధురైలో ఎయిమ్స్ ఆస్పత్రికి ఆదివారం శంకుస్థాపన చేశారు. అంతకుముందు కేరళలోని కొచ్చిలో బీపీసీఎల్లో ఇంటిగ్రేడెట్ రిఫైనరీ విస్తరణ కాంప్లెక్స్ను జాతికి అంకితం చేశారు.

మోదీ పర్యటనపై నిరసనలు

మరోవైపు ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా తమిళనాడులో నిరసనలు వెల్లువెత్తాయి. మధురైలో ప్రతిపక్ష ఎండీఎంకే పార్టీ నాయకులు, కార్యకర్తలు నల్ల జెండాలు, బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. మోదీ, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తమిళనాడు ప్రయోజనాలను కేంద్రం విస్మరిస్తోందని ఆరోపించారు. తమ డిమాండ్లను ప్లకార్డులపై రాసి ప్రదర్శించారు. ట్విట్టర్ వేదికగాను మోదీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గోబ్యాక్ మోదీ హ్యాష్ట్యాగ్తో తమిళ నెటిజన్లు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. గత నవంబరులో తీవ్ర తుపాను ధాటికి అతలాకుతలమైన తమిళనాడును కేంద్ర ప్రభుత్వం ఆదుకోలేదని ట్విట్టర్ వేదికగా ఆరోపించారు. గజ తుపాను తీవ్రతకు తమిళనాడులోని కొన్ని జిల్లాలో జనజీవనం అస్తవ్యస్తమైన విషయం తెలిసిందే. సుమారు 59 మంది మృత్యువాత పడగా మూడు లక్షల మంది నిరాశ్రయులయ్యారు. పెద్ద ఎత్తున పంట, ఆస్తి నష్టం సంభవించింది. అయితే ఇది కొంత మంది చేయిస్తున్న తప్పుడు ప్రచారంగా బీజేపీ శ్రేణులు ఆరోపించాయి. అయితే మోదీ గో బ్యాక్ హ్యాష్ ట్యాగ్ గతంలో కూడా ఓసారి ట్రెండ్ అయింది. గతేడాది ఏప్రిల్లో డిఫెన్స్ ఎక్స్పో సందర్శించడానికి ప్రధాని మోదీ తమిళనాడుకు వెళ్లిన సందర్భంగా సోషల్ మీడియాలో తీవ్ర నిరసన వ్యక్తమైంది.



బీజేపీ తీర్థం పుచ్చుకున్న ఇషా కొప్పికర్

ముంబై: మాజీ హీరోయిన్, బహుభాషా నటి ఇషా కొప్పికర్ ఆదివారం భారతీయ జనతా పార్టీ(బీజేపీ)లో చేరారు. కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ సమక్షంలో ఆమె కాషాయ పార్టీ కండువా కప్పుకున్నారు. ఆమెను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

'ఖల్లాస్ గాల్'గా పాపులరయిన ఇషా కొప్పీకర్ 1998లో తమిళ సినిమాతో చిత్రరంగ ప్రవేశం చేశారు. 2000 సంవత్సరంలో 'ఫైజా' సినిమాతో బాలీవుడ్లోకి అడుగుపెట్టారు. కంపెనీ, దిల్ కా రిష్తా, ఖాయామత్, తుజే మేరీ కసమ్, హమ్ హమ్, క్యా కూల్ హై హమ్, మైనే ప్యార్ కౌన్ కియా, 36 చైనా గేట్ తదితర సినిమాల్లో నటించారు. తెలుగులో చంద్రలేఖ, ప్రేమతో రా, కేశవ చిత్రాల్లో కనిపించారు. కన్నడ, మరాఠీ సినిమాల్లోనూ ఆమె నటించారు. 2009, నవంబర్ 29న వ్యాపారవేత్త టిమ్మీ నారంగ్ను పెళ్లి చేసుకున్నారు. వీరికి ఐదేళ్ల పాప ఉంది.

బాల్య స్నేహితురాలితో హార్దిక్ పటేల్ పెళ్లి



గాంధీనగర్: పటీదార్ రిజర్వేషన్ ఉద్యమ నేత హార్దిక్ పటేల్ ఓ ఇంటివాడయ్యాడు. చిన్ననాటి స్నేహితురాలు కింజల్ పరీఖ్ను పెళ్లాడాడు. గుజరాత్లోని సురేంద్రనగర్లో నిరాడంబరంగా జరిగిన ఈ వివాహానికి రెండు కుటుంబాల నుంచి వంద మంది మాత్రమే హాజరయ్యారు. అహ్మదాబాద్ జిల్లాలోని విరంగమ్ పట్టణం సమీపంలోని చందన్ నగరికి చెందిన కింజల్.. హార్దిక్కు చిన్నప్పటి నుంచే తెలుసని హార్దిక్ తండ్రి భరత్ పటేల్ తెలిపారు. పరీఖ్పటేల్ సామాజిక వర్గానికి చెందిన కింజల్ ప్రస్తుతం లా చదువుతున్నారు. హార్దిక్ సోదరి మోనికాకు కింజల్ క్లాస్మేట్.

ఫోన్ బాధితులకు చెప్పుదెబ్బ



ఆనంద్ మహీంద్ర సెటైర్

ముంబై: సెల్ఫోన్ లో అదేపనిగా ఎక్కువగా మాట్లాడే వారిపై మహీంద్ర కంపెనీ ఛైర్మన్ ఆనంద్ మహీంద్ర ఘటైన సెటైర్ వేశారు. చెప్పు ఆకారంలో ఉండే మొబైల్ కవర్లను తన ట్విట్టర్లో షేర్ చేశారు. వాటిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సెల్ ఫోన్ ఎక్కువగా వాడే వారి కోసం ఇలాంటి కవర్లే సరైనవని అన్నారు. ఈ విధంగా ఉంటే....ఫోన్ మాట్లాడే ప్రతిసారీ మనకు మనమే చెప్పుతో కొట్టుకున్నట్టుగా ఉంటుంది అని సెటైర్ వేశారు. దీంతో నైనా... వాళ్లు ఫోన్ లో తక్కువగా మాట్లాడి ఆరోగ్యాన్ని కాపాడుకుంటారని పేర్కొన్నారు.



కేరళలో దొరికిన మతిస్థిమితం లేని అనంతపురం మహిళ

అలెప్పీ: కేరళలోని అలెప్పీ జిల్లాలో అనంతపురం జిల్లాకు చెందిన మతిస్థిమితం లేని మహిళను అక్కడి పోలీసులు గుర్తించారు. తప్పిపోయి వచ్చిన మహిళను ఆంధ్రప్రదేశ్కు చెందిన వ్యక్తిగా గుర్తించిన అలెప్పీ జిల్లా పోలీసులు.. ఆమె ఆచూకీ గురించి అడిగారు. ఆ మహిళ తన పూర్తి వివరాలు చెప్పలేకపోతోంది. దీంతో అక్కడి సబ్ కలెక్టర్ కృష్ణతేజ మహిళను జిల్లా స్త్రీ సంరక్షణ కేంద్రానికి పంపించారు. అలెప్పీలో రెండు నెలల క్రితమే ఆ మహిళను గుర్తించామని, కౌన్సెలింగ్ ద్వారా స్వల్ప వివరాలు తెలుసుకున్నామని కృష్ణతేజ తెలిపారు. మహిళ ఆచూకీ తెలుసుకుని స్వస్థలానికి పంపించేందుకు కేరళ పోలీసులు యత్నిస్తున్నారు.



క్యాలీఫ్లవర్ రైస్

కావలసిన పదార్థాలు

కాలీఫ్లవర్ ముక్కలు 2 కప్పులు, బియ్యం 2 కప్పులు, బఠాణీలు అరకప్పు, పచ్చిమిర్చి 5, జీలకర్ర అర టీస్పూను, అల్లంవెల్లుల్లి ముద్ద అర టీస్పూను, పసుపు చిటికెడు, గరం మసాలా 1 టీస్పూను, కొత్తిమీర కొద్దిగా, నూనె 2 టేబుల్‌స్పూన్లు, ఉప్పు తగినంత.

తయారీ విధానం

బియ్యాన్ని పొడిపొడిగా ఉడికించి పక్కన పెట్టుకోవాలి. ఉప్పు, పసుపు వేసి కాలీఫ్లవర్ ముక్కలను 10 నిమిషాలు ఉడికించి ఆరబెట్టుకోవాలి. తర్వాత కొద్దిగా నూనె వేసి ముదురు ఎరుపు రంగు వచ్చే దాకా వేగించాలి. బాణలిలో నూనె పోసి వేడెక్కాక జీలకర్ర, అల్లంవెల్లుల్లి ముద్ద, పచ్చిమిర్చి, బఠాణీలు వేసి 2 నిమిషాలు వేగించాలి. తర్వాత కాలిఫ్లవర్ ముక్కలు, అన్నం, గరం మసాలా, ఉప్పు వేసి మరో 5 నిమిషాలు ఉంచి కొత్తిమీర వేసి దించేయాలి.

చలిలో హాట్.. హాట్..

వాతావరణం కొంచం చల్లగా ఉంటే చాలు పిల్లలకు పెద్దలకు వేడి వేడిగా ఏదైనా స్నాక్స్ తినాలనిపిస్తుంది. అందరూ ఇష్టపడేది కొంచం వెరైటీ. అవి ఎలా ఉండాలంటే తయారు చేసుకోవడం చాలా సులభంగా ఉండాలి. స్నాక్స్‌లాగా తినడానికి టేస్టీగాను ఉండాలి. ఎప్పుడూ తినే బజ్జీలు పునుగులు కాకుండా ఈ రోజు కొంచం వెరైటీ డిషెస్ ట్రై చేద్దాం.







రాగి రొట్టె

కావలసిన పదార్థాలు

రాగిపిండి 2 కప్పులు, ఉల్లిపాయ తరుగు అర కప్పు, పచ్చిమిర్చి తరుగు 1 టీ స్పూను, కరివేపాకు తరుగు 1 టేబుల్ స్పూను, పచ్చికొబ్బరి కోరు 2 టేబుల్ స్పూన్లు, క్యాప్సికం తరుగు అర కప్పు, ఉప్పు రుచికి తగినంత, నూనె ఒక రొట్టెకు ఒక టీ స్పూను చొప్పున.

తయారుచేసే విధానం

ఒక వెడల్పాటి పాత్రలో కూరగాయల తరుగు, పిండి, ఉప్పు వేసి తగినంత నీటితో ముద్దలా చేసుకోవాలి. తర్వాత అరిటాకు పైన నూనె రాస్తూ కొంత కొంత పిండిని తీసుకుని రొట్టెలా సాధ్యమైనంత పలచగా ఒత్తుకుని పెనంపై కొంచెం నూనె వేసుకుని కాల్చుకోవాలి. వీటిని వేడివేడిగా టమోటా చట్నీతో తింటే చాలా రుచిగా ఉంటాయి.

బ్రెడ్ ఉప్మా

కావల్సినవి

బ్రెడ్ స్లైసులు ఐదు, ఉల్లిపాయ, టొమాటో ఒక్కోటి చొప్పున పచ్చిమిర్చి రెండు, అల్లంతరుగు కొద్దిగా, పసుపు చిటికెడు, సాంబార్పొడి చెంచా, నెయ్యి నాలుగు చెంచాలు, ఉప్పు తగినంత, ఆవాలు, సెనగపప్పు అరచెంచా చొప్పున.

తయారీ

ముందుగా బ్రెడ్ స్లైసుల్ని ముక్కలుగా కోసి పెట్టుకోవాలి. బాణలిలో రెండు చెంచాల నెయ్యి వేసి పొయ్యిమీద పెట్టాలి. అది కరిగాక బ్రెడ్ ముక్కల్ని వేయించి తీసి పెట్టుకోవాలి. అదే బాణలిలో మిగిలిన నెయ్యి వేయాలి. అది కరిగాక ఆవాలూ, సెనగపప్పూ, ఉల్లిపాయ, పచ్చిమిర్చి ముక్కలూ, అల్లం తరుగూ, కరివేపాకు వేయాలి. ఉల్లిపాయ ముక్కలు బాగా వేగాక టొమాటో ముక్కలూ, పసుపూ, సాంబార్ పొడీ, ఉప్పూ వేసి మంట తగ్గించాలి. టొమాటోలు మెత్తగా అయ్యాక బ్రెడ్ ముక్కలు వేసి బాగా కలపాలి. రెండు మూడు నిమిషాలయ్యాక దింపేయాలి.

ఉగ్గాని బజ్జీ

కావల్సిన పదార్ధములు

ఆలుగడ్డ : 1, ఉల్లిపాయ ముక్కలు : 1, కారం : 1 టీస్పూను, కొత్తిమీర తరుగు : 2 స్పూన్లు, కరివేపాకు : 2 రెమ్మలు, జీలకర్ర : 1/4 స్పూను, గరం మసాలా : చిటికెడు, నిమ్మరసం : 2 స్పూన్లు, నూనె : 1 స్పూను, ఉప్పు : రుచికి సరిపడా, శనగపిండిఃఒక కప్పు, బియ్యంపిండిఃఒక కప్పు, బేకింగ్‌సోడాః చిటికెడు, బజ్జీ మిర్చీలుఃపది.

తయారు చేసే విధానం

ముందుగా ఒక గిన్నె తీసుకొని అందులో శెనగపిండి, బియ్యంపిండి, పసుపు, బేకింగ్ సోడా, ఉప్పు వేసి కొద్దిగా నీళ్ల పోసి జారుగా కలిపి పక్కన పెట్టుకోవాలి. తర్వాత పాన్ తీసుకొని అందులో నూనె వేసి జీలకర్ర, కరివేపాకు వేసి చిటపటలాడాక, ఉల్లిపాయ ముక్కలు వేసి మరో రెండు నిమిషాలు వేయించాలి. ఇప్పుడు అందులోఉడికించి పొట్టు తీసి చిదిమి పెట్టుకొన్న ఆలుగడ్డ, కారం, ఉప్పు, కొత్తిమీర తురుము, నిమ్మరసం వేసి బాగా మిక్స్ చేయాలి. ఇప్పుడు బజ్జీమిర్చీలను పొడవుగా ఒక్క ప్రక్క మాత్రమే చీరాలి. గింజలను తొలగించి పక్కన పెట్టుకోవాలి. తర్వాత బంగాళదుంప మిశ్రమాన్ని మిర్చీలో కూరాలి. స్టౌ మీద పాన్ పెట్టి అందులో నూనె వేసి వేడి అయ్యాక ముందుగా కలిపి పెట్టుకొన్న జారుడు పిండి మిశ్రమంలో బంగాళదుంప స్టఫ్ మిర్చీని ముంచి కాగుతున్న నూనెలో వేయాలి. వీటిని బంగారురంగు వచ్చేంత వరకూ బాగా ఫ్రై చేసి వేడి వేడిగా సర్వ్ చేయాలి.

ప్రసవానంతర అధిక రక్తస్రావం

హెల్త్

ప్రసవానంతరం అధిక రక్తస్రావం అనేది శిశు జననం తరువాత మొదటి 24 గంటల్లో 500 ఎంఎల్ లేదా 1,000 ఎంఎల్ కంటే ఎక్కువ రక్తం కోల్పోయే పరిస్థితి. ప్రసవానంతర రక్తస్రావానికి ముఖ్య కారణంగా గర్భాశయం సంకోచించకపోవడం. ప్రసవానంతరం మహిళల్లో కలిగే మరణాలకు ప్రధాన కారణం కూడా అధిక రక్తస్రావం.



అధిక రక్తస్రావానికి కారణాలు

- గర్భస్థ సమయంలో గర్భాశయ గోడల నుండి మావి ముందుగానే వేరుబడటం.
- గర్భస్థ సమయంలో మావి గర్భాశయ ముఖ ద్వారంలోనికి ప్రవేశించడం
- గర్భాశయం ఎక్కువగా వ్యాకోచించడం
- గర్భిణీ సమయంలో ఎక్కువగా వచ్చే రక్తపోటు
- ఎక్కువ మంది పిల్లలకు జన్మనివ్వడం
- ప్రసవం జరిగే సమయం మొదటి దశ 14–20 గంటలు దాటితే అది పీపీహెచ్‌కు దారి తీస్తుంది.
- గర్భాశయానికి సోకే ఇన్‌ఫెక్షన్స్
- ఊబకాయం
- సాధారణ ప్రసవం కోసం ఉపయోగించే మందులు
- నెలలు నిండకుండా ప్రసవం చేయడానికి ఉపయోగించే మందులు
- పరికరాల ద్వారా చేసే ప్రసవం
- గర్భాశయానికి రక్త సరఫరా చేసే రక్తనాళానానికి రప్చర్ (పగిలిపోతే) అయితే.
- గర్భాశయంలో రక్తం గడ్డ కట్టుకు పోవడం
- ప్రసవానంతరం మావి గర్భాశయంలో ఉండిపోవడం.

లక్షణాలు

ప్రసవానంతర అధిక రక్తస్రావం ఒక్కో స్త్రీలో ఒక్కో విధంగా లక్షణాలను చూపిస్తుంది. సాధారణంగా ఈ క్రింది లక్షణాలు అందరిలో కనిపిస్తాయి.

- అధిక రక్తస్రావం
- రక్తపీడనం తగ్గడం
- ఎక్కువగా గుండె కొట్టుకోవడం
- ఎర్ర రక్త కణాల సంఖ్య తగ్గిపోవడం
- యోని భాగంలో వాపు, నొప్పి రావడం

రెండు రకాలు

మొదటిది ప్రవాసనంతరం 24 గంటల లోపు జరుగుతుంది. దీన్ని ఎర్లీ పీపీహెచ్ అంటారు. రెండవది ప్రసవం అయిన తరువాత 24 గంటల నుండి 6 వారాల వరకు అయ్యే అధిక రక్తస్రావాన్ని లేట్ పీపీహెచ్ అంటారు. ఎర్లీ పీపీహెచ్ రకం ద్వారా ప్రసవానంతరం తల్లుల్లో ఎక్కువగా మరణాలకు దారి తీస్తుంది.

అధిక రక్తస్రావానికి కారణాలను బట్టి చికిత్స ఉంటుంది. గర్భాశయ గోడల టోన్ సరిగ్గా లేకపోతే మర్ధన ఇవ్వాలి. యుటేరిన్ మసాజ్ ఇచ్చేటప్పుడు బ్లాడర్‌ను ఖాళీ చేయాలి. దీనితో ప్రభావవంతంగా రక్తస్రావాన్ని నియంత్రించవచ్చు.

ఔషధాలు

అధిక రక్తస్రావం నియంత్రించడానికి ఔషధాలను విడిగా లేదా కాంబినేషన్‌లో లేదా కొన్ని సార్లు నాలుగు రకాల ఔషధాలను కలిపి రోగికి వాడుతారు. ఆక్సిటోసిన్ ఇంజక్షన్, ఎర్గోమెట్రిన్, మీసోప్రోస్టాల్, ప్రోస్టాగ్లాండిన్ ఔషధాలను వాడుతారు. ఇందులో ప్రోస్టాగ్లాండిన్ గ్రూపునకు చెందిన ఔషధాలు దుష్ప్రభావం చూపిస్తాయి. అందువల్ల ఈ మందులను అస్తమా ఉన్నవారికి, గర్భిణీ సమయంలో అధిక రక్తపోటు ఉన్న వారికి ఇవ్వరు. జననోత్పత్తి అవయ వాలను పరీక్షించి అవసరమైన ప్రెషర్ ఉపయోగించి అధిక రక్తస్రావాన్ని కంట్రోల్ చెయ్యాలి. శరీరంలో నుండి ఫ్లూయిడ్స్ తగ్గి ఉన్నప్పుడు బ్లడ్ ప్రెషర్ తగ్గి రోగి షాక్‌లోనికి వెళ్లే ప్రమాదం ఉంటుంది. బ్లడ్ లాస్‌ను మానిటర్ చేయాలి. బ్లీడింగ్‌లో ఏవైనా క్లాట్స్ ఉన్నట్లైతే వైద్యుని సమక్షంలో చికిత్స కొనసాగించాలి.

గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- గర్భిణీలు క్రమం తప్పకుండా హాస్పిటల్‌కు వెళ్లాలి.
- గర్భధారణ సమయంలో సమతుల్య ఆహారం తీసుకోవాలి.
- ఆహారపు అలవాట్లు మార్చుకోవాలి. ఆహారంలో ఐరన్ ఎక్కువగా ఉండే పండ్లు, కూరగాయలు తినాలి.
- గర్భధారణ సమయంలో ఒక వేళ ప్లసెంటా ప్రేరియా (మావి. అంటే గర్భాశయం క్రిందికి వచ్చు స్థితి ఉన్నట్లయితే కాళ్లు ఎత్తులో పెట్టుకొని రెస్ట్ తీసుకోవాలి.
- ఎక్కువ కాన్పులు ముందే జరిగినట్లయితే వైద్యుల పర్యవేక్షణలోనే ప్రసవం దాల్చాలి.
- గర్భిణీ సమయంలో రక్త పీడనం అధికంగా ఉన్నట్లయితే ఆహారంలో సోడియం (ఉప్పు)ను తగ్గించి వైద్యుల సలహా మేరకు మందులు వాడాలి.
- గర్భధారణ సమయంలో ఏవైనా ఇన్‌ఫెక్షన్స్ ఉన్నట్లైతే వైద్యుల వద్దకు వెళ్లి చికిత్స తీసుకోవాలి.
- అధిక రక్తస్రావం బారిన పడే అవకాశం ఉన్న వారు తప్పనిసరిగా హాస్పిటల్‌లో మాత్రమే ప్రసవించాలి.
- అధిక బరువుతో బాధపడుతున్న వారు గర్భం దాల్చక ముందే బరువును తగ్గించుకొని నియంత్రణలో పెట్టుకోవాలి. ప్రసవించే ముందు వచ్చే నొప్పులను బలవంతంగా తగ్గించడానికి మందులను వాడకూడదు.
- వీటిని పాటించడం ద్వారా గర్భధారణ సమయంలోనే అధిక రక్తస్రావాన్ని నియంత్రించ వచ్చు.



ఎస్. జ్యోతిశివకుమార్
నర్స్ ఎడ్యుకేటర్
ప్రతిమా హాస్పిటల్, కెపీహెచ్‌బీ,
హైదరాబాద్

పక్షవాతం – లక్షణాలు

పక్షవాతంనాడీ వ్యవస్థకు సంబంధించిన వ్యాధి. శరీరములోని వివిధ అవయవాలు ప్రయత్నపూర్వక చలనాలను కోల్పోయే రుగ్మతను 'పక్షవాతము' (Paralysis) అంటారు. శరీరం బిగుసుకుపోవడం, మూతి వంకర తిరిగి పోవడం, కాళ్లు చేతులు మెలితిరిగి పోవడం, గుండె కూడా పనిచేయకపోవడం ఇలా శరీరంలో ప్రతి అవయవంపై పక్షవాత ప్రభావం ఉంటుంది. ప్రపంచంలో ప్రతి ఆరుగురిలో ఒకరికి వారి జీవిత కాలంలో పక్షవాతం వస్తోంది. ప్రతి ఆరు సెకెండ్లకు ఒకరు పక్షవాతంతో మృతి చెందుతున్నారు. మన దేశంలోనూ ఈ వ్యాధి వల్ల రోజుకు రెండు వేల మంది చనిపోతున్నారు. కేవలం 10 శాతం మందికే పక్షవాతంపై



అవగాహన ఉంది. దీని వల్ల సగానికి పైగా తమ పని కూడా చేసుకోలేనంతగా అంగవైకల్యానికి గురవుతున్నారు. పక్షవాతం పై ప్రజల్లో అవగాహన పెంచడానికి ప్రపంచవ్యాప్తంగా అక్టోబరు 29న వరల్ స్ట్రోక్ డేను నిర్వహిస్తున్నారు. గతంలో ఈ వ్యాధి వృద్ధుల్లోనే కనిపించేది. ప్రస్తుతం పక్షవాతం కేసుల్లో 25 నుంచి 30 శాతం వరకు చిన్నవయసు వారుంటున్నారు. అధికరక్తపోటు, మధుమేహ వ్యాధి, ధూమపానం,మద్యపానం, అధిక కొలెస్ట్రాల్, గుండె జబ్బులు, ఊబకాయం ఉన్నవారికి పక్షవాతం రావడానికి ఎక్కువ అవకాశం ఉంది. కళ్ళు తిరగటం, తాత్కాలికంగా దృష్టి మందగించడం, లేదా రెండుగా కనిపించడం, కాళ్ళూ, చేతులు ఉన్నట్లుండి బలహీనంగా అవడం, మాటల్లో తడబాటు వంటివన్నీ పక్షవాతానికి ముందస్తు సంకేతాలు. ఈ లక్షణాలు కనిపించిన వెంటనే కనీసం గంట లోపు స్ట్రోక్ యూనిట్ సౌకర్యం ఉన్న వైద్యశాలకు తీసుకు రాగలిగితే వారికి త్రాంబోలైటిక్ థెరపీ ద్వారా రక్తప్రసరణ పునరుద్ధరించి, మెదడు ఎక్కువగా దెబ్బతినకుండా కాపాడ వచ్చు. అయితే దురదృష్టవశాత్తు ఈ వ్యాధిపై అవగాహన లేకపోవడం వల్ల 10 శాతం మంది కూడా గంటలోపు ఆసుపత్రికి రావడం లేదు. కొన్ని వ్యాధుల్లో లక్షణాలు ముందే బయటపడతాయి. వాటిని గుర్తించి త్వరగా చికిత్స తీసుకోగలిగితే నష్టాన్ని నివారించడానికి సాధ్యమవుతుంది. అలాంటి సమస్యల్లో ముఖ్యమైనది పక్షవాతం (స్ట్రోక్). పక్షవాతానికి సంబంధించిన లక్షణాలు కనిపించినపుడు మొదటి మూడు గంటల్లో ఆసుపత్రికి చేరుకోగలిగితే మెదడుకు నష్టం జరగకుండా కాపాడుకోవచ్చు.

లక్షణాలు

- మెదడుకు రక్తసరఫరాలో ఆటంకం ఏర్పడినపుడు కొన్ని లక్షణాలు బయటపడతాయి. ఈ లక్షణాల సమూహాన్ని కలిపి స్ట్రోక్ అని పిలుస్తారు. మెదడులోని రక్తనాళాల్లో క్లాట్ ఏర్పడటం మూలంగా రక్తసరఫరాకు ఆటంకం ఏర్పడుతుంది.
  రక్తసరఫరా తగ్గడమే కారణం స్ట్రోక్ వచ్చిన వారిలో మెదడుకు రక్తం సరఫరా తగ్గడం వల్ల సమస్య ఉత్పన్నమవుతుంది. రక్తం సరఫరా తగ్గడం వల్ల మెదడుకు ఆక్సిజన్ అందదు. ఫలితంగా మెదడు నుంచి సంకేతాలు అందక కొన్ని అవయవాలు పనిచేయడం మానేస్తాయి.
- తిమ్మిర్లు రావడం, ఒక కాలు, చేతిలో శక్తి తక్కువ అయినట్లు అనిపించడం, శరీరంలో ఒకవైపు ఈ లక్షణాలు కనిపించడం జరుగుతుంది.
- మాట్లాడలేకపోతారు. ఇతరులు చెప్పింది అర్థం చేసుకోలేకపోతారు. చూపు మసకబారుతుంది. నడవాలని లేచినపుడు బ్యాలెన్స్ తప్పినట్టు అవుతుంది. తీవ్రమైన తలనొప్పి మొదలవుతుంది.
- 45 ఏళ్లు పైబడిన వారిలో రిస్క్ ఇంకా ఎక్కువగా ఉంటుంది. 55 ఏళ్లు పైబడిన స్త్రీలలో రిస్క్ మరింత ఎక్కువ.

ఎవరిలో రిస్క్ ఎక్కువ

కుటుంబ చరిత్ర: తల్లిదండ్రులు, అన్నాచెల్లెళ్లు, తాతయ్య, నానమ్మలో ఎవరై నా స్ట్రోక్ బారినపడి నట్లయితే పిల్లలకు వచ్చే అవకాశాలు ఎక్కువే ఉంటాయి.

ఒకవేళ తండ్రి లేక అన్న 55 ఏళ్లు పైబడకముందే, తల్లి లేక చెల్లె 65 ఏళ్లు పైబడక ముందే హార్ట్‌ఎటాక్ బారినపడినట్లయితే పిల్లలకు రిస్క్ ఎక్కువే ఉంటుంది.



చంద్రకళ. వి
అసోసియేట్ ప్రొఫెసర్
జెఎంజె కాలేజ్ ఆఫ్ నర్సింగ్,
హైదరాబాద్

(సశేషం)



యాత్రకు ఎన్ – కన్వెన్షన్ సిద్ధం

వైయస్సార్ జీవితంలోని కీలక ఘట్టమైన పాదయాత్ర నేపథ్యంలో తెరకెక్కుతున్న 'యాత్ర' ఫిబ్రవరి 8న రిలీజ్ కి రెడీ అవుతోంది. మమ్ముట్టి ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రానికి ఆనందో బ్రహ్మ ఫేం మహి.వి.రాఘవ్ దర్శకత్వం వహించారు. శివ మేక సమర్పణలో విజయ్ చిల్లా, శశి దేవిరెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇదివరకూ బీచ్ సొగసుల విశాఖ నగరంలో యాత్ర ప్రమోషనల్ ఈవెంట్ ఘనంగా జరిగిన సంగతి తెలిసిందే. ఊక వేస్తే రాలనంత మంది అభిమానులు ఈ వేడుకకు విచ్చేసారు. ప్రస్తుతం కింగ్ నాగార్జున ఎన్ కన్వెన్షన్ (హైదరాబాద్)లో ఫిబ్రవరి1న 'యాత్ర' ప్రీరిలీజ్ వేడుకకు ఏర్పాట్లు సాగుతున్నాయి. ఈ ఈవెంట్ లో జగన్ అభిమానులు, వైసీపీ కార్యకర్తలు భారీగా పాల్గొంటారట. 'యాత్ర' చిత్రం గత ఏడాది డిసెంబర్ లో రిలీజ్ కావాల్సి ఉన్నా రకరకాల కారణాలతో వాయిదా పడింది.

జనవరిలో సంక్రాంతి కానుకగా రిలీజ్ చేయాలని భావించినా థియేటర్ల సమస్యతో రిలీజ్ చేయలేదు. ప్రస్తుతం ఫిబ్రవరిలో అన్ని అంకాల్ని దాటుకుని రిలీజ్‌కి రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో వైయస్సార్ అభిమానుల్లో .. వైయస్ కుటుంబ అభిమానుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. బయోపిక్‌ల ట్రెండ్‌లో ఇటీవల రిలీజైన ఎన్టీఆర్ బయోపిక్ 'కథానాయకుడు' ఫెయిల్యూర్ నేపథ్యంలో 'యాత్ర' ఎలాంటి రిజల్ట్ అందుకోనుందో అంటూ ఆసక్తిగా వేచి చూస్తున్నారంతా. సావిత్రి బయోపిక్ 'మహానటి' రిజల్ట్‌ని ప్రతిబింబించడంలో 'యాత్ర' సఫలమవుతుందా? అన్న ఆసక్తి కర చర్చ సాగుతోంది.



దర్శకరత్న విగ్రహావిష్కరణ


దర్శకరత్న కీ.శే.డా.దాసరి నారాయణ రావు విగ్రహాన్ని ఆయన స్వస్థలం పాలకొల్లులో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నటుడు, రాజమండ్రి ఎంపీ మురళీమోహన్, నటుడు నిర్మాత మంచు మోహన్ బాబు పాల్గొన్నారు. పాలకొల్లులోని దాసరి అభిమానులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి విచ్చేశారు. దాదాపు 150 సినిమాలకు దర్శకుడిగా, 300 పైగా చిత్రాలకు రకరకాల విభాగాల్లో అనుబంధం ఉన్న వాడిగా, 53 చిత్రాల నిర్మాతగా దాసరి చరిత్ర ఎంతో గొప్పది.

ఆయనకు ప్రపంచవ్యాప్తంగా అభిమానులు ఉన్నారు. ఒక సామాన్యుడు అసామాన్యంగా ఎదిగిన చరిత్రకు అతడు సాక్ష్యం. నటుడిగా, నిర్మాతగా, దర్శక రచయితగా, రాజకీయ నాయకుడిగా బహుముఖ ప్రజ్ఞాశాలిగా నిరూపించుకున్నారు. 4 మే 1942లో పాలకొల్లులో జన్మించారు. 30 మే 2017 (వయసు 75) లో నిర్యాణం చెందారు. ఆయన శిష్య వర్గాల్లో ఎందరో ప్రముఖులు ఉన్నారు. పరిశ్రమకు ఎందరో కథానాయకుల్ని పరిచయం చేశారు. ఎందరో ఆర్టిస్టులకు లైఫ్‌ని ఇచ్చారు. అందుకే ఆయన విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులతో పాటు కార్మికులు పాల్గొన్నారు. దాసరి బయోపిక్ గురించిన చేయకపోవడం ఇటీవల విమర్శలకు తావిస్తున్న సంగతి తెలిసిందే.



వాల్మీకి రహస్యం?

ఫిదా', 'తొలిప్రేమ', 'అంతరిక్షం', 'ఎఫ్2' వంటి విభిన్న చిత్రాలతో ఘనవిజయాలు అందుకున్న మెగాప్రిన్స్ వరుణ్‌తేజ్ హీరోగా 14 రీల్స్ ప్లస్ పతాకంపై హరీష్ శంకర్ దర్శకత్వంలో రామ్ ఆచంట, గోపీ ఆచంట నిర్మిస్తున్న భారీ చిత్రం 'వాల్మీకి'. హైదరాబాద్– రామానాయుడు స్టూడియోస్‌లో ఈ సినిమా ప్రారంభమైంది. వరుణ్ పై చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి నిహారిక కొణిదెల క్లాప్ నివ్వగా, రామ్ బొబ్బ కెమెరా స్విచ్చాన్ చేశారు. సెన్సేషనల్ డైరెక్టర్ వి.వి.వినాయక్ తొలి సన్నివేశానికి దర్శకత్వం వహించారు. సుకుమార్ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వాల్మీకి అనే టైటిల్‌కి తగ్గట్టే ఈ సినిమా కథాంశం ఆసక్తిగా ఉంటుందని తెలుస్తోంది. ఒక దొంగ జీవితంలో పరివర్తనకు సంబంధించిన కథాంశమిదని చెబుతున్నారు. ఈ చిత్రానికి సంగీతం: రాక్‌స్టార్ దేవిశ్రీప్రసాద్, కెమెరా: అయనంకా బోస్, కథ: కార్తీక్ సుబ్బరాజ్, స్క్రీన్‌ప్లే: మధు, చైతన్య, ఆర్ట్: అవినాష్ కొల్ల, ఎడిటింగ్: ఛోటా కె.ప్రసాద్, ఫైట్స్: రామ్‌లక్ష్మణ్, ఎగ్జిక్యూటివ్ నిర్మాత: హరీష్ కట్టా, నిర్మాతలు: రామ్ ఆచంట, గోపీ ఆచంట, మాటలుదర్శకత్వం: హరీష్ శంకర్.



వజ్ర కవచధర గోవింద

అతని పేరు గోవిందు. ఫన్నీ దొంగ. అతనికో లక్ష్యం ఉంటుంది. ఆ లక్ష్య సాధన కోసం ఏం చేశాడన్నది తెలుసుకోవాలంటే 'వజ్ర కవచధర గోవింద' సినిమా చూడాల్సిందే. స్టార్ కమెడియన్ సప్తగిరి ఫన్నీ దొంగగా నటిస్తున్న ఈ సినిమాకు అరుణ్ పవార్ దర్శకత్వం వహిస్తున్నారు. శివ శివమ్ ఫిలిమ్స్ పతాకంపై నరేంద్ర యెడల, జీవీఎన్ రెడ్డి ఈ చిత్రాన్నినిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదలైంది. దర్శకుడు అరుణ్ పవార్ మాట్లాడుతూ –నా దర్శకత్వంలో సప్తగిరి ఎక్స్ ప్రెస్ పెద్ద విజయం సాధించింది. తాజా చిత్రం సక్సెస్ కావాలనే తపనతో కృషి చేస్తున్నాం. సినిమా చాలా బాగా వస్తోంది. సప్తగిరి నుంచి ప్రేక్షకులు ఏం ఆశిస్తారో, ఆ అంశాలన్నీ మా సినిమాలో ఉంటాయి. సప్తగిరి వ్యావహారిక శైలికి బాగా సూటయ్యే కథ ఇది. కడుపుబ్బా నవ్వించే అంశాలతోపాటు, మంచి యాక్షన్, ఎమోషన్, ఇతర వాణిజ్య అంశాలు మెండుగా ఉంటాయి" అని అన్నారు. నిర్మాతలు మాట్లాడుతూ –80 శాతం షూటింగ్ పూర్తయింది. మిగిలిన సన్నివేశాలను కర్ణాటక లోని ఒక గుడిలో తెరకెక్కిస్తాం. మా చిత్రానికి చాలా కీలకమైన ఎపిసోడ్స్ ని 10 రోజుల పాటు ఈ దేవాలయంలో చిత్రీకరిస్తాం. చక్కని యాక్షన్ చిత్రమిది' అని తెలిపారు. వైభవీ జోషీ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో అర్చనా వేద, టెంపర్ వంశీ, అప్పారావు, అవినాష్, రాజేంద్ర జాన్ కొట్టోలి, వీరేన్ తంబిదొరై తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు . ఈ చిత్రానికి కథ: జి టి ఆర్ మహేంద్ర, సంగీతం: విజయ్ బుల్గానిన్, కెమెరా: ప్రవీణ్ వనమాలి, ఎడిటింగ్: కిషోర్ మద్దాలి, ఎగ్జిక్యూటివ్ నిర్మాత: సలాన బాలగోపాలరావు, స్క్రీన్ ప్లే దర్శకత్వం: అరుణ్ పవార్.



అభినవ సీత

తేజ దర్శకత్వంలో బెల్లంకొండ శ్రీనివాస్, కాజల్ జంటగా కొత్త చిత్రం రూపుదిద్దుకుంటోంది. ఈ సినిమాకు సీత అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ చివరి దశకు చేరుకుంది. ఈ సినిమా లోగోను కూడా విడుదల చేశారు. సీత టైటిల్ లోగో డిజైన్ ఆసక్తికరం. రామబ్రహ్మం సుంకర నిర్మిస్తోన్న ఈ సినిమాను వేసవి సెలవుల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. కాజల్ తొలిసారిగా చేస్తోన్న లేడీ ఓరియంటెడ్ చిత్రమిదని నిర్మాతలు తెలిపారు.

60 ప్లస్ బేబి



టాలీవుడ్ అందాల రాణి సమంత.. ప్రస్తుతం హబ్బీ నాగచైతన్యతో మజిలీ అనే సినిమాలో నటిస్తోంది. ఈ సినిమా తర్వాత సమంత తమిళ హిట్ మూవీ 96 రీమేక్‌లో నటించేందుకు సిద్ధమవుతుంది. ఇటీవల నటనకు ప్రాధాన్యమున్న పాత్రల్లో కనిపించే సమంత నందినీ రెడ్డితో బేబీ అనే సినిమా చేయనున్నారు.

అయితే ఈ సినిమా టైటిల్‌లో ఓ చిన్న మార్పు వుంటుందని సినీ యూనిట్ వెల్లడించింది. కొరియన్ మూవీ 'మిస్ గ్రానీ'కి ఇది రీమేక్. యంగ్‌గా కనిపించడానికి తాపత్రయపడే వృద్ధురాలి పాత్రలో సమంత కనిపించనుంది.

అందుకే ఈ సినిమాకు 'ఓ బేబీ' అనే టైటిల్ అనుకున్నారు. ఎంత సక్కంగున్నావే అనేది ట్యాగ్ లైన్. ఈ ట్యాగ్ లైన్‌లో ఎలాంటి మార్పు లేకపోయినా ఓ బేబీ అనే టైటిల్‌ను బేబీ అని మారుస్తున్నారట.

మజ్ను ఊహకు మించాడు! –వెంకీ అట్లూరి



తొలిప్రేమ ఫేం వెంకీ అట్లూరి దర్శకత్వంలో అఖిల్ అక్కినేని హీరోగా తెరకెక్కిన రొమాంటిక్ ఎంటర్‌టైనర్ 'మిస్టర్ మజ్ను'. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ఎల్ఎల్‌పి పతాకంపై బివిఎస్ఎన్ ప్రసాద్ నిర్మించిన ఈ చిత్రం జనవరి 25న ప్రపంచ వ్యాప్తంగా విడుదలై హిట్ టాక్‌తో విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు వెంకీ అట్లూరి చెప్పిన ఆసక్తికర సంగతులివి..

'తొలిప్రేమ'తో తొలి హిట్.. 'మిస్టర్ మజ్ను'తో మలి హిట్ కొట్టారు. దీనిపై మీ స్పందన?

చాలా సంతోషంగా ఉంది. తొలి ఆట ఖతార్‌లో పడింది. అక్కడ బావుందని టాక్ రావడంతో నాకు రిలాక్స్‌డ్ గా అనిపించింది. నేను థియేటర్‌కి వెళ్లి సినిమా చూడొచ్చనని పించింది. క్లారిటీ వచ్చిన తర్వాత ఆడియెన్స్ కేరింతల మధ్య సింగిల్ థియేటర్‌లో సినిమా చూశాను. చాలా బాగా అనిపించింది.

రియల్ లైఫ్‌లో మీరే మిస్టర్ మజ్ను అని అఖిల్ అన్నారు..!

చాలా మంది అలా ఉండలేరు. లార్జర్ దేన్ లైఫ్ కదా. అలాంటి ధైర్యం నాకు లేదు.

ఈ కథకు స్ఫూర్తి?

'ప్రేమనగర్' స్ఫూర్తితో అఖిల్ పాత్రను డిజైన్ చేసుకున్నాను.

మజ్ను అంటే విషాదాంతం కదా? 'మిస్టర్ మజ్ను'లో ప్లేబోయ్ ఎలా?

మజ్ను అంటే టచ్ చేయలేనివాడు(చామర్).. తనో కవి. ఆయన జీవితం చివరకు విషాదంతో ముగిసింది. కానీ మన సినిమా విషయానికి వచ్చేసరికి అఖిల్ చేసిన విక్కీ పాత్ర కూడా చామర్. పాత్రలో చిన్న నాటీని యాడ్ చేయడానికి, విషాదంగా ఉండదు అని చెప్పడానికే టైటిల్ ముందు మిస్టర్ అని ఫిక్స్ చేశాం.

అఖిల్ కోసం చాలా రోజులు వెయిట్ చేశారా?

అఖిల్ రెండు సినిమాలతో బిజీగా ఉండటం.. నేను 'తొలిప్రేమ'తో బిజీగా ఉండటం.. అలా ఇద్దరికీ కుదిరింది. తొందరగానే, సినిమాను ట్రాక్ లోకి తెచ్చాం. అంతగా ఏమీ వెయిట్ చేయలేదు. ప్రకృతి అలా మాకు సాయం చేసింది.

దిల్‌రాజు కథలో సాయం చేశారా?

ఈ కథను ముందుగా దిల్‌రాజు విన్నారు. కాస్త అనుభవం వచ్చిన తర్వాత ఈ సినిమా చేస్తే బావుంటుందని అన్నారు. అలాగే ఈ సినిమా కుదిరింది. కథాపరంగా కూడా కొన్ని ఇన్‌పుట్స్ ఇచ్చారు. ఆయన మంచి జడ్జ్. అందుకనే ఆయన సలహాలు తీసుకుంటూ ఉంటాను.

మిమ్మల్ని నమ్మిన వాళ్ల మాట?

నన్ను నమ్మిన వాళ్లలో అఖిల్, ప్రసాద్ గారు.. అలాగే టీంలో థమన్, జార్జ్ అందరూ సినిమాను నమ్మారు. నాగార్జున ఈ సినిమాకు తొలి ఆడియెన్. ఆయన కథ విన్న తర్వాత మళ్లీ ఎప్పుడూ సినిమా గురించి ఏమీ అడగలేదు. సినిమా పూర్తయిన తర్వాత ఆయన సినిమా చూపించమని అన్నారు. చూసిన తర్వాత రిలాక్స్‌డ్ గా ముందుకు వెళ్ళండి అని అన్నారాయన. ఓ సీన్ విషయంలో ఆయన సలహా సాయమైంది.

అక్కినేని ఫ్యాన్ కదా.. నాగార్జున కోసం కథ రాశారా?

ప్రత్యేంతా కథలేం రాయలేదు కానీ.. అక్కినేని అభిమానిగా నాగార్జున నటించిన గీతాంజలి, శివ, అన్నమయ్య సినిమాలను బాగా ఇష్టపడతాను.

పైరసీ సీన్ ఎందుకు?

నిద్రాహారాలు మాని సినిమాలు తీస్తాం. ఇంత కష్టపడి సినిమా తీస్తే.. పొద్దున మూడు గంటలకు ఓ లింక్‌లో సినిమా చూసేయమని ఉంటుంది. ఇది బాధగానే ఉంటుంది.. అదెప్పుడూ మనసుకి చివ్వుక్కున అనిపించే అంశమే. దాన్ని సీరియస్‌గా కాకుండా కామెడీ కోణంలో చూపించాను.

మీలోని నటుడు.. దర్శకుడు.. ఎవరు బెస్ట్?

నేను నటుడిని కాను. స్నేహగీతం చిత్రానికి డైలాగ్స్ రాసేటప్పుడు ఒక్కొక్క సీన్‌కి 6–7 వెర్షన్స్ డైలాగ్స్ రాసినా ఇబ్బంది అనిపించలేదు. నటుడిగా ఒక్క టేక్‌కి వెళ్లగానే.. తలనొప్పిగా అనిపించేది.

రైటర్ కం డైరెక్టర్‌లలో ఎవరు ఇష్టం?

త్రివిక్రమ్ ఇష్టం. అలాగే మణిరత్నం స్ఫూర్తి. మణిరత్నం సినిమాలు సింపుల్‌గా ఉంటాయి. అలాగే త్రివిక్రమ్.. వీరి స్ఫూర్తితోనే రచయితగా.. ఆ తర్వాత దర్శకుడిగా చేస్తున్నా.

మజ్నుగా అఖిల్ ఎంత వరకు న్యాయం చేశారు?

నేను అనుకున్న దాని కన్నా 50 శాతం ఎక్కువే చేశాడని అనుకుంటున్నాను. తనకెకప్పుడూ ఇలా చేయాలని నేనెప్పుడూ చెప్పలేదు. సీన్‌లో ఎమోషన్ ఏంటి? అని అడిగి దాని ప్రకారం చేసుకుంటూ వెళ్లిపోయేవాడు. తన నటన నా ఊహ కన్నా ఓ స్టెప్ బాగానే ఉండేది. ఈ చిత్రంలో తమన్ సంగీతం, రీరికార్డింగ్ పెద్ద ప్లస్. నిర్మాతలు బాపినీడు, బివిఎస్ఎన్ ఎంతో సన్నిహితులు అయిపోయారు.

ఎన్టీఆర్‌తో సినిమా ఎప్పుడు?

ఆయనతో తప్పకుండా సినిమా చేయాలని నాకూ ఉంది. అయితే అంత పెద్ద స్థాయి ఉన్న నటుడితో సినిమా అంటే అన్నీ పక్కాగా కుదరాలి.


మంచి కథ, కుదరాలి. ఇంకాస్త అనుభవం రావాలి. అన్నీ కుదిరితే ఆయనతో తప్పకుండా సినిమా చేస్తాను. రెండు, మూడు కథలను సిద్ధం చేస్తున్నాను. మైత్రీ మూవీస్‌కి కమిట్‌మెంట్ ఉంది.

ఈ 2 మనసులు టీజర్



శేఖర్ మూవీస్ బ్యానర్ పై చంద్రశేఖర్ ఎస్.నిర్మించిన చిత్రం 'ఈ2మనసులు'. ఆది పినిశెట్టి దర్శకత్వం వహిస్తున్నారు. రవిచంద్ర, సుమయ కథానాయకులుగా పరిచమవుతున్నారు. 70శాతం పూర్తయింది. చివరి షెడ్యూల్ ఫిబ్రవరిలో పూర్తి చేస్తాం. వేసవిలో రిలీజ్ చేస్తాం. తాజాగా టీజర్ – సాంగ్ ను విడుదల చేశారు. దర్శకుడు మాట్లాడుతూ... సత్య స్క్రిప్ట్ విషయంలో చాలా సపోర్ట్ చేశారు. అవకాశం ఇచ్చిన నిర్మాతకు రుణపడి ఉంటాము. ఇది ఒక లవ్ స్టోరీ. అందరికీ తప్పకుండా నచ్చుతుంది" అన్నారు. నిర్మాత మాట్లాడుతూ... ఈ చిత్రంలో నటీనటులు, టెక్నీషియన్లు అందరూ కొత్తవాళ్ళు అయినా సినిమా చాలా బాగా వచ్చింది. మీ ఆశీస్సులు కావాలి అని అన్నారు. హీరో మాట్లాడుతూ... ఇటీవల ప్రేమకథా చిత్రాలకు భిన్నమైన చిత్రమిది అన్నారు.

నన్ను క్షమించండి..



శ్రీదేవి ప్రసన్న మూవీస్ బ్యానర్ పై దర్శకుడు రాఘవ్ ఓంకార్ శశిధర్ రూపొందించిన షార్ట్ ఫిలిం 'నన్ను క్షమించండి'. గతంలో ఇదే బ్యానర్ పై రాఘవ్ ఓంకార్ శశిధర్ దర్శకత్వం వహించిన 'లడ్డు' ఏ స్వీట్ మెమరీ మంచి ప్రేక్షకాదరణతో పాటు 28 ఇంటర్నేషనల్ అవార్డులు, 3 కేటగిరీల్లో 4 నంది పురస్కారాలు లభించాయి. పి.కృష్ణకాంత్, రాఘవ్ ఓంకార్ శశిధర్ సంయుక్తంగా నిర్మించిన ఈ లఘు చిత్రానికి సునీల్ కశ్యప్ సంగీతాన్ని అందించగా... శేఖర్ గంగనమోని సినిమాటోగ్రఫి అందించారు. ప్రీమియర్ షో ప్రసాద్ ల్యాబ్స్‌లో గ్రాండ్‌గా జరిగింది. పి.కృష్ణకాంత్, రవి వర్మ, సుధీర్ బాబు, అస్మిత, గిరిధర్, తాగుబోతు రమేష్, కర్రా నాగేష్, యు. ఏడుకొండలు, డా.శ్రీనివాసరావు పసుపులేటి, చాణక్య, మాధవి దండా, బాలు నాయుడు, చందన్, పాల్గొన్నారు.

మొటిమలను తగ్గించుకునేందుకు..



మొటిమలు ఎక్కువగా ఆయిల్ ఫుడ్ తినేవారిలో వస్తాయి. కాబట్టీ అయిల్ ఫుడ్‌ను వీలైనంత వరకూ తగ్గించుకుంటు మంచిది. మొటిమలు ఉన్నవారు వాటిని సూది, పిన్నీసు వంటి వాటితో పొడుస్తుంటారు.ఇలా చేయడం వల్ల దీనిలో ఉండే బ్యాక్టీరియా ముఖంలోని ఇతర ప్రాంతాలకు విస్తరిస్తుంది. మొటిమలు వాచి నొప్పి పెడుతుంటే ఐస్ క్యూబ్‌ను రుద్దుతుంటే కొంచెం ఉపశమనం కలుగుతుంది.

- మొటిమలు బాధిస్తుంటే కొంచెం నిటీలో దాల్చిన చెక్క పొడి వేసి మెత్తగా పెస్ట్‌లా చేసుకుని ముఖానికి పట్టిస్తే మొటిమలు తగ్గుముహం పడతాయి.
- మొటిమలు ఎక్కువగా ఉన్నవారు మాంసాహారాన్ని తగ్గించుకోవాలి. నీటిని ఎక్కువగా తాగడం వల్ల మొటిమలు తగ్గుపోతాయి.
- టమోటా రసాన్ని మొటిమల మీద రాసుకుంటే ఫలితం కనిపిస్తుంది.
- కొంచెం నిమ్మరసంలో వేపాకు పొడి వేసి బాగా కలుపుకుని మొటిమల మీద రాస్తే మొటిమల నుండి విముక్తి పొందవచ్చు.
- మొటిమలు ఉన్న చోట తెల్ల ఉల్లిపాయ రసం తీసి దానిలో కొంచెం తేనె, చిటికెడు ఉప్పు కలిపి పేస్ట్ చేసుకుని అప్లై చేస్తే మొటిమలు తగ్గుతాయి.

చిన్నారుల ఫిర్యాదులకు విలువివ్వండి..



చిన్న పిల్లలు వచ్చీ రాని మాటలతో, అర్థం కాని బాధలేంటో చెప్తుంటారు. పెద్దలు ఆ మాటలను టైమ్‌లేదనో, బిజీగా ఉన్నాననో పట్టించుకోరు. కానీ అలా అనుకునే చిన్న ఆలోచనే వారి వ్యక్తిత్వాన్ని దెబ్బ తీస్తుంది. పేరెంట్స్ నుండి పిల్లలకు నమ్మకం కలగాలంటే, వారు చెప్పేది ఏదయినా సరే విని తీరాలి. లేదా చిన్న పరిణామాలు ఎంతకు దారి తీస్తాయో ఊహించలేము.

పిల్లలు చెప్పే ఇబ్బందులు పెద్దలుగా పెద్ద సమస్యగా అనిపించకపోవచ్చు. కానీ వారికి అదే పెద్ద సమస్య. చిన్న మనసుకు పెద్దగా అనిపించే విషయాలను తెలుసుకునేందుకు ప్రయత్నం చేయాలే గానీ విసుగ్గా చిన్న విషయాలే అని పట్టించుకోవడం మానకండి. వారి మాటలకు విలువ ఇచ్చి, అందుకు తగిన పరిష్కారాలను చెప్పేందుకు ప్రయత్నించండి. మరి అలాంటి కొన్ని విషయాలలో పిల్లలు ఎలా రియాక్ట్ అవుతారో తెలుసుకుందాం..

పట్టించుకోకపోతే.. ఆందోళనే..

పిల్లల విషయంలో తల్లిదండ్రులు ప్రతి చిన్న అంశాన్ని ఎంతో సునిశితంగా గమనించాల్సి వుంటుంది. ఆ ఏముంది? మామూలే కదా అని పెద్దవాళ్ళు తీసిపారేసే విషయాలు పిల్లలకి పెద్ద సమస్యలుగా కనిపిస్తాయి. వాటిని పదే పదే చెబుతుంటారు దానికి పెద్దవాళ్ళు ఉరికే సతాయించకంటూ విసుక్కుంటారు. ఇలా ఓ రెండు మూడు సార్లు జరిగాక ఇక పిల్లలు తల్లిదండ్రులుతో ఏ విషయాలు చెప్పరు. ఇక్కడితో పెద్దవాళ్ళ సమస్య తీరిపోతుంది. కానీ మరి పిల్లలకు ఆ సమస్య ఇంకా పెద్దదైతుంది. తనకి తానుగా దానిని ఎదుర్కోవాలి. ఎలా? అనే ప్రశ్న పిల్లల వ్యక్తిత్వంపై రకరకాల ప్రభావాన్ని చూపిస్తుంది. కొంత మందిలో ధైర్యాన్ని, మొండితనాన్ని కలిగిస్తే, మరికొందరిలో అధైర్యాన్ని, భయాన్ని కలిగిస్తూ ఆందోళనకు గురవుతుంటారు.

వారి సైడ్ నుంచి ఆలోచిస్తే..

పిల్లలున్న ప్రతీ ఇంట్లో అమ్మలు సాధారణంగా ఎన్నో ఫిర్యాదులను వింటుంటారు. పక్కపిల్లాడు కొట్టాడనో, పుస్తకం చింపాడనో, స్నేహితులు ఆడించుకోవడం లేదనో, పిల్లలు తనని ఏడిపిస్తున్నారనో, ఇలా ఎన్నో రకాలుగా ఉంటాయి పిల్లల ఫిర్యాదులు. ఇవన్నీ విన్నప్పుడు కామనే కదా అని పట్టించుకోరు. ఆ ఏముంది పిల్లలు, పిల్లలు చూసుకుంటారు. చిన్నతనంలో ఇవన్ని మామూలే అని కొట్టిపారేసి ఊరికే అందరి మీద చాడీలు చెప్పకంటూ కొంతమంది తల్లిదండ్రులు పిల్లల మాటల్ని తేలికగా తీసుకుంటే, మరికొందరు ఇలా చెయ్యి, అలా చెయ్యి అంటూ ఎదురుతిరగమని సలహాలిస్తారు. మరికొందరు వాళ్ళే స్వయంగా రంగంలోకి దిగి ఏడ్పించే పిల్లలని బెదిరిస్తారు. ఈ రియాక్షన్స్ అన్ని పెద్దల స్థాయిలో తెలుసుకునే నిర్ణయాలే కానీ పిల్లల వైపు నుంచి ఆలోచిస్తే! అసలు వాళ్ళు ఈ సమస్యకి పరిష్కారం ఏమనుకుంటున్నారు! మన దగ్గర నుంచి వాళ్ళేం ఆశిస్తున్నారు? వాళ్లకేం కావాలి? అని ఎవరైనా అడుగుతారా? అడగరు. అక్కడే అసలు సమస్య మొదలవుతుంది. అడిగి వాళ్లకేం కావాలో తెలుసుకొని సమస్యని చిన్న స్థాయిలోనే పరిష్కరించాలి.

ప్రతీ విషయాన్ని పెద్దలే గమనించాలి..

పిల్లలు చెప్పే సమస్యలు చాలా చిన్నవిగా, అసలు సమస్యలే కానట్టుగా కనిపిస్తాయి. కానీ వాటిని ఎలా ఎదుర్కోవాలో, పక్కపిల్లాడు తనని ఏడిపిస్తుంటే, ఆ ఉడుకు తనాన్ని ఎలా దాచుకోవాలో, తనని బెదిరించే పిల్లల నుంచి భయపడకుండా ఉండటం ఎలాగో వాళ్లకి తెలీదు. దాంతో ఆ ఒత్తిడంతా వారి వ్యక్తిత్వంపై పడుతుంది. వాళ్ళ ప్రవర్తనలో మార్పులు కనిపిస్తే, వయసుతో పాటు వచ్చే మార్పులనుకుని తేలికగా తీసుకోకూడదు. పిల్లలు వారి సమస్యలకి తోచినట్టుగా పరిష్కారాలు వెదుక్కునే తీరులో భాగమని గుర్తించండి. ప్రతీ రియాక్షన్‌కి ముందు ఓ యాక్షన్ లాగా పిల్లల ప్రవర్తనలో వచ్చే ప్రతీ మార్పుకి ఓ కారణం వుంటుంది. అది గమనించాల్సిన భాద్యత తల్లిదండ్రులదే అంటారు చైల్డ్ సైకాలజిస్టులు.

దేనినీ కొట్టిపారేయకండి..

పిల్లలు ఏవైనా ఫిర్యాదులు చేసినపుడు తల్లిదండ్రులుగా ఏం చేయాలనేదానికి... చైల్డ్ సైకాలజిస్టులు ఏమంటున్నారంటే ముందు పిల్లలు చెప్పే ఏ విషయాన్ని అయినా కొట్టి పారేయకుండా వినాలి. పిల్లలు చెప్పేవి వింటామన్న నమ్మకాన్ని వాళ్లకి కలిగించాలి. అది వాళ్లలోని భయాన్ని తొలగించి ధైర్యాన్ని ఇస్తుంది. తర్వాత ఏం చేద్దాం అనే ప్రశ్నకు వాళ్ళనుండే రకరకాల సమాధానాలు వస్తాయి. అప్పుడు ప్రశాంతంగా వినాలి. అ తర్వాత ఈ సారికి ఇలా చేద్దాం అంటూ మీరేమనుకుంటున్నారో చెప్పాలి. వినటానికి ఇదంతా సిల్లీగా అనిపించినా పేరెంటింగ్ అంటే ఇదే అంటున్నారు సైకాలజిస్టులు.



బరువు తగ్గాలా.. అయితే వీటికి దూరంగా..



స్నాక్స్ టైమ్‌లో ఏదో ఒకటి తినడం అందరూ చేసే పనే. కానీ చిన్నదే కదా.. ఎప్పుడో ఒక్కసారి తింటే ఏం కాదు అనుకుంటే పప్పులో కాలేసినట్టే. ఎందుకంటే వీటిలోని కాలరీలు బరువుని ఈజీగా పెంచేస్తాయి. కాబట్టి వీటికి దూరంగా ఉండడమే మంచిది. స్లిమ్‌గా ఉండే వారు వీటి జోలికి పోకండి. ఫ్యాట్‌గా ఉన్నవాళ్లు దూరంగా ఉంటేనే మంచిది. లేదా అధిక బరువుతో సమస్యలను కొని తెచ్చుకున్నట్లే అవుతుంది.

చిన్న స్వీట్ ముక్కే కదా అని నోట్లో వేసుకుంటే, దాన్ని ప్రభావం ఒంటి మీద పడకుండా ఉండాలంటే దాదాపు గంట సేపు నడవాలి. దాని వల్ల ఏర్పడే కొవ్వును కరిగించాలి. కాని కొన్ని ఆహార పదార్థాల వల్ల ఎక్కువగా బరువు పెరిగిపోతారు. అవేంటో చూసేయండి.

ఆలూ చిప్స్..



బరువు పెరుగుదల మనసును స్థిమితంగా ఉండదు. కొంత మందిపై జరిపిన పరిశోధనలో, బంగాళదుంప చిప్స్ తింటే త్వరగా బరువును పెరుగుతారట. ఐస్ క్రీమ్, సోడాలు కూడా వెంటనే బరువుని పెంచేస్తాయి.

ఫ్రైడ్ రైస్..



ఎక్కువగా ఫ్రైడ్ రైస్ తీసుకున్న వారిలో ఫ్యాట్ పెరిగే అవకాశం ఉంటుంది. ఈ ఫ్రైడ్ రైస్ 550 క్యాలరీలను, 259 గ్రాముల ఫాట్‌లను కలిగి ఉంటాయి. కాబట్టి వీటిని ఎక్కువగా తినటం వలన సులువుగా బరువు పెరిగే అవకాశాలున్నాయి. ఎదిగే వయసులో ఉన్న వారు రోజులో 65 గ్రాముల ఫ్యాట్‌ను మాత్రమే తీసుకోవడం మంచిది. అంతకు మించి తీసుకుంటే, బరువుతో పాటు అనారోగ్య సమస్యలు కూడా పెరుగుతాయి.

వెజ్ బర్గర్..



తీసుకునే ఆహారాలను బట్టి, శరీరం కాలరీల సంఖ్య మీద ఆధారపడి ఉంటుంది. ఆహారంలో వెజ్ బర్గర్‌లను చేర్చుకోవడం వల్ల దాదాపు 1000 కాలరీలను పొందుతారు. వీటిలో వేసే చీస్‌తో కలిపిన కూరగాయలు రుచితో పాటు కాలరీలను ఎక్కువగా అందిస్తాయి. కాబట్టి బర్గర్‌లు తినడాన్ని తగ్గించుకోవడం మంచిది. బరువు తగ్గాలి అనుకునే వారు వీటికి దూరంగా ఉండడమే మంచిది.

ఇంట్లో పెంచుకోగలిగే ప్లాంట్స్..



మొక్కలపై అందరికీ మక్కువ ఎక్కువే ఉంటుంది. అన్ని మొక్కలనూ పెంచడం కుదరకపోయినా, కొన్నింటినైనా పెంచాలనుకుంటారు చాలామంది. వాటిలో కొన్ని ఇంటి అందాన్ని పెంచేవి, కూరగాయల మొక్కలు, పువ్వులు ఇలా కొద్ది పాటి సమయంలో పెంచేవాటిని ఎంచుకోవాలనుకునేవారికి ఈ మొక్కలు బెస్ట్ ఆప్షన్. ఈజీగా కుండీల్లోనే శ్రమ లేకుండా, పెంచేందుకు వీలుగా ఉండే మొక్కలు. పెరడు లేకపోయినా అందమైన మొక్కలని ఇంట్లోనే తోటలాగా పెంచుకోవచ్చు. అపార్ట్మెంట్‌లలో ఉండేవాళ్లకు కుండీలలో తోటలు పెంచడం సరైన మార్గం. పాట్స్ ఏ శైలికైనా నప్పే చాలా రంగులు, రూపాల్లో, సైజుల్లో లభిస్తాయి. పూలకు, కూరలకు, మూలికలకు వేర్వేరుగా పెంచేందుకు వీలుగా ఉండే పాట్స్‌ని ఎంచుకోవాలి. అయితే కొద్ది సమయంలోనే పెంచగలిగే మొక్కలేంటో తెలుసుకుందాం..

తులసి



తులసి మొక్క పవిత్రత తెలిసిందే. అన్ని కాలాల్లోనూ చక్కగా ఎదుగుతుంది. ఈ మొక్కను గాలి తగిలే ప్రదేశంలో ఉంచాలి. ఉదయం సాయంత్రం నీరు తప్పకుండా పోయాలి. మట్టి చెట్టుకు సరిపడా ఉండేలా చూసుకోవాలి.

ఇంపెటిన్స్

ఇంపెటిన్స్ మొక్కలను పెంచడం తేలిక. ఇవి రకరకాల రంగుల్లో దొరుకుతాయి. వీటిని తక్కువ మట్టి గల కుండీలలో పెంచుకోవాలి. వీటికి మట్టి తక్కువగా ఉండేలా చూసుకోవాలి. నీటిని ఎక్కువ తీసుకుంటాయి. నిత్యం నీళ్ళు పోసి వారానికి ఒకసారి పోషకాలను అందివ్వండి.



బెగోనియాస్

బెగోనియాస్ మామూలుగా తెలుపు, గులాబి, పసుపు, ఎరుపు వర్ణాల్లో దొరుకుతుంది. కానీ ఆకర్షణీయమైన పూలు, ఆకులు వుండడం వల్ల చాలా రకాల హైబ్రీడ్‌లను కూడా పెంచుతున్నారు. బెగోనియాస్‌ను అన్ని రకాల వాతావరణాల్లోనూ ఏడాది పొడవునా పెంచుకోవచ్చు.



బంతిపూలు



బంతిపూలు విత్తిన నాటి నుంచి 4౦ రోజులకు అలా పూటు పూస్తాయి. వాటిని మార్చి చివరలో గానీ, ఏప్రిల్ మొదట్లో గానీ ఇంటి లోపల విత్తి, మంచు వాతావరణం తగ్గాక బయట పెట్టుకోవచ్చు. మట్టిలో తేమ వుండాలి గానీ తడిగా వుండకూడదు. రోజు పువ్వులు పూయాలంటే రాలిన పూలను తీసేస్తుండాలి.

ఆకుకూరలు



కుండీలలోనూ ఆకుకూరలను పెంచేయొచ్చు. ఇంట్లోనే పెంచుకుంటే ఎప్పుడూ చేతినిండా తాజాగా, అవసరమైనప్పుడల్లా అక్కరకు వస్తాయి. ఆకుకూరలకు చల్లటి వాతావరణం కావాలి. ఆరు నుంచి ఎనిమిది అంగుళాల లోతు వరకు మట్టిని అందివ్వాలి.

కారెట్



సలాడ్‌లు, సూపులు, రసాలు, కేకులు, కూరల్లో, నేరుగానూ వీటికి తినే వీలుంటుంది. కాబట్టి వీటిని ఇంట్లో పెంచుకోవడమే మంచిది. చాలా రకాల వంటకాల్లో ఉపయోగిస్తుంటారు. మొక్క వేరులో వుండే ఈ కూరగాయకు కేవలం 10 అంగుళాల లోతైన మట్టి, పదంగుళాల విస్తీర్ణం చాలు. ఇక హాయిగా పెరిగేస్తాయి.

జలపెనో పెప్పర్స్



కేవలం 2 నుంచి 3అంగుళాల సైజ్ వుండే చిన్న రకం మిరపకాయలను జలపెనో పెప్పర్స్ అంటారు. వీటిని పచ్చగా ఉండగానే తినేస్తారు. అప్పుడప్పుడు దీన్ని ఎర్రగా పండేదాకా ఉంచుతారు. ఎలాంటి మిరప రకానికైనా 16అంగుళాల లోతు, సరిపడ మట్టి కావాల్సి వస్తుంది. వీటిని కారానికి ప్రత్యామ్నాయంగా వాడుతారు కాబట్టి, అన్నిరకాల వంటకాల్లోనూ ఉపయోగించుకోవచ్చు.

టమాటో



ఈ చెట్టు అందరికీ తెలిసిందే. పొట్టి రకం టమాటోలకైతే కేవలం 12 అంగుళాల లోతు, అందుకు సరిపడ మట్టి. సాధారణ రకాలకైతే 24 అంగుళాల లోతు అలాగే మట్టి కాస్త ఎక్కువ అవసరమవుతుంది. కావలసిన రకం ఎంచుకుని పెంచేయండి.

రోజ్ మేరీ



రోజ్ మేరీని మిగతా మూలికలతో కలపకుండా విడిగా కుండీలో ఉంచాలి. ఎందుకంటే నీళ్ళలో వుండడం కంటే, నీళ్ళు పోయడానికి వీలుగా వుండేలా మట్టిలో ఉండడడానికే ఈ మొక్క ఇష్టపడుతుంది. ఇది త్వరగా ఎండిపోతుంది. శీతాకాలంలో నీరును పోస్తూ, అలాగే ఎండ పడేట్లుగా కిటికీ పక్కకి జరిపి కూడా పెట్టుకోవచ్చు.



కోడిగుడ్లు రిటైల్ ధర (100కు)

హైదరాబాద్	402	విజయవాడ	417
ముంబయి	457	ఢిల్లీ	430
చెన్నై	430	బెంగళూరు	420



బ్రాయిలర్ చికెన్ ఫామ్‌గేట్ ధర (కిలో) రూ.

హైదరాబాద్	115	ఢిల్లీ	130
కరీంనగర్	115	ముంబయి	125
వరంగల్	120	చెన్నై	135

సెన్సెక్స్ –169.56
36,025



నిఫ్టీ –69.25
10,780



రూపాయి
₹71.17
(ఒక అమెరికా డాలర్‌కు)



పసిడి
32,782.50
(హైదరాబాద్‌లో) 24 క్యా..10 గ్రాములకు/(రూ.)లలో



దేశీయ మార్కెట్‌లో జియో ఫోన్ మార్కెట్లో రారాజు

- 21శాతం హ్యాండ్ సెట్ మార్కెట్ సొంతం చేసుకున్న జియో

ముంబయి: విశ్లేషకుల అంచనాలను తలకిందులు చేస్తూ రిలయన్స్ జియో ఫోన్ దేశీయ మార్కెట్‌లో అద్భుతంగా రాణించింది. 2018లో 21 శాతం హ్యాండ్ సెట్ మార్కెట్ ను సొంతం చేసుకుంది. గత సంవత్సరం 290 మిలియన్ల జియో ఫోన్లు అమ్ముడయ్యాయి. ఒక భారత బ్రాండ్ అమ్మకాల్లో ముందు వరసలో నిలవడం ఇదే మొదటి సారి. మీడియా కథనాల ఆధారంగా..2018లో జియో ఫోన్ 38 శాతం ఫీచర్ ఫోన్ మార్కెట్ వాటాను సొంతం చేసుకుంది. 2017 చివర్లో మార్కెట్లోకి అడుగుపెట్టిన జియో, కొత్త కొత్త మార్పులతో మార్కెట్ గతినే మార్చివేసింది. డేటా ధరల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన రిలయన్స్ జియో..ఇంటర్నెట్‌ను అందరికి అందుబాటులోకి తీసుకువచ్చింది. అలాగే ఫీచర్ ఫోన్ల మీద ఆసక్తి కోల్పోయిన సమయంలో జియో ఫోన్..స్మార్ట్ ఫీచర్ ఫోన్‌గా వచ్చి భారతీయ వినియోగదారులను ఎక్కువగా ఆకట్టుకుంది. రిలయన్స్ జియో, జియో ఫోన్ కలిసి కాలింగ్ రేట్లను చాలా తక్కువ ధరకే అందిస్తుండటంతో వినియోగదారులు ఈ ఫోన్‌ను సెకండరీ డివైజ్‌గా ఎంచుకుంటున్నారు. ఈ ఫీచర్ ఫోన్ మార్కెట్ 2018లో స్మార్ట్ ఫోన్ మార్కెట్ కంటే వేగంగా వృద్ధి చెందింది. 'భారత్‌లో స్మార్ట్ ఫోన్‌ల వినియోగం విస్తృతంగా పెరుగుతున్నప్పటికీ, ఎక్కువ మంది ప్రజానీకానికి ఫీచర్ ఫోన్‌ల సరైనవే' అని ఓ విశ్లేషకుడు అభిప్రాయపడ్డారు. జియో,సామ్‌సంగ్, ఐటెల్, నోకియా హెచ్‌ఎండీ, లావా ఫీచర్ ఫోన్ మార్కెట్‌లో 72 శాతం వాటాను ఆక్రమించాయి. స్మార్ట్ ఫోన్ మార్కెట్‌లో చైనీస్ దిగ్గజం షియోమీ(28 శాతం) రారాజుగా వెలుగొందుతుండగా, సామ్‌సంగ్ (24శాతం), వివో(10 శాతం), ఒప్పో(8శాతం), మైక్రోమ్యాక్స్(5 శాతం) తరవాతి స్థానాల్లో నిలిచాయి. గత సంవత్సరం రికార్డులను బద్దలు కొడుతూ 2018లో 135 మిలియన్ల ఫోన్‌లు అమ్ముడయ్యాయి. చైనా తరవాత భారత్‌దే..అతిపెద్ద స్మార్ట్ ఫోన్ మార్కెట్.

విశ్వనగరం దిశగా హైదరాబాద్

కొనసాగుతున్న భారీ ప్రాజెక్టులు



విజయక్రాంతి, హైదరాబాద్: నగరంలోని నిరుపేదల సౌకర్యార్థం 16 మల్టీపర్పస్ ఫంక్షన్ హాళ్లను జీహెచ్‌ఎంసీ నిర్మిస్తోంది. మొత్తం 24,700చదరపు అడుగుల విస్తీర్ణంలో రెండు అంతస్తుల్లో నిర్మించే ఈ మల్టీపర్పస్ ఫంక్షన్ హాళ్ల వల్ల సమావేశాలు, శుభ కార్యాలు, ఇతర సమావేశాలు నిర్వహించుకునే వీలుంది. ప్రస్తుతం రూ. 30.32కోట్లతో 16ఫంక్షన్ హాళ్లకు గానుఐదు పూర్తి కాగా మిగిలినవి పురోగతిలో ఉన్నాయి.

ఫుట్‌ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం: నగరంలో రూ. 3.82కోట్ల వ్యయంతో ఐదు ప్రాంతాల్లో ఫుట్‌ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం చేపట్టడం జరిగింది. టిప్పుఖాన్ బ్రిడ్జి, సరోజినిదేవి ఆసుపత్రి, మహావీర్ ఆసుపత్రి, కేర్ ఆసుపత్రి, గ్రీన్ లాండ్స్ గెస్ట్ హౌస్ వద్ద ఈ ఫుట్‌ఓవర్ బ్రిడ్జిల నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయి.

63 చెరువుల అభివృద్ధి: జీహెచ్‌ఎంసీ పరిధిలో ప్రస్తుతం 165 చెరువులున్నాయి. వీటిలో ఎన్నో చెరువులు మురికినీటి కుంటలుగా మారి, కబ్జాలకు గురవుతున్నాయి. ఈ చెరువుల పరిరక్షణకు జీహెచ్‌ఎంసీ ప్రణాళికలు సిద్ధం చేసింది. దీనిలో భాగంగా చెరువులలో ఆక్రమణలను తొలగించి వాటిని మంచి పర్యాటక స్థలాలుగా అభివృద్ధి చేసి, చిన్న పిల్లలకు ఆట వస్తువులు, బోటింగ్, వాకింగ్‌వే, క్రీడా స్థలం తదితర సౌకర్యాలను కల్పించే పనులు పురోగతిలో ఉన్నాయి. 63 చెరువులను రూ. 94.17కోట్ల వ్యయంతో చేపట్టగా వీటిలో 50 చెరువుల్లో అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నాయి.

30 గణేష్ నిమజ్జన కొలనుల నిర్మాణం : నగరంలోని చెరువులు గణేష్ విగ్రహాల నిమజ్జనం వల్ల కాలుష్యానికి గురవుతున్నాయి. కాలుష్య నివారణకు రూ. 27.81కోట్ల వ్యయంతో 30 చెరువుల్లో ప్రత్యేకంగా గణేష్ నిమజ్జన కొలనుల నిర్మాణాన్ని చేపట్టింది. వీటిలో 13పూర్తికాగా మిగిలినవి పురోగతిలో ఉన్నాయి.

దేశంలోనే అత్యాధునిక జంతు వధశాలలు: దేశంలోనే అత్యంత ఆధునిక, మెకనైజ్డ్ జంతు వధశాలలను నాలుగు ప్రాంతాల్లో ఏర్పాటు చేసింది. అంబర్‌పేట్, గౌలిపుర, న్యూబోయిగూడలో ఈ ఆధునిక జంతు వధశాలలు ఏర్పాటు చేయడంతో పాటు రూ. 70కోట్లతో చెంగిచర్లలో కామన్ రెండరింగ్ ప్లాంట్‌ను జీహెచ్‌ఎంసీ నిర్మించింది.

జిమ్నాసియాల ఏర్పాటు: నగర యువతలో క్రీడల పట్ల ఆసక్తి కల్పించడం, శారీరక దృఢత్వం పెంపొందించడానికి గాను జిమ్నాసియాలను ఏర్పాటు చేసింది. ఎక్కడైతే 1000 చ.అ. విస్తీర్ణం కలిగిన భవనం అందుబాటులో ఉంటే అక్కడ ఈ జిమ్నాసియాలకు ఏర్పాటు చేశారు. రూ. 45.13కోట్ల వ్యయంతో 14 స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లు, స్విమ్మింగ్‌పూల్స్, స్టేడియాలను నిర్మించారు.

పేద ఒలంపియన్లకు ఆర్థిక సహాయం : గతంలో ఒలంపిక్, ఆసియా క్రీడలు, ఇతర అంతర్జాతీయ క్రీడల్లో పాల్గొని రాష్ట్రానికి పేరుతెచ్చిన 60సంవత్సరాలకు పై బడ్డ హైదరాబాద్‌లోని క్రీడాకారులను ఆర్థిక సహాయం జీహెచ్‌ఎంసీ అందజేస్తోంది. నిరుపేద స్థితిలో ఉన్న 8 మంది మాజీ జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను గుర్తించి, వీరిలో 6మందికి ఒకొక్కరికి నెలకు రూ. 10వేల చొప్పున, మరో ఇద్దరికి నెలకు రూ. 7,500ల చొప్పున సంవత్సరం పాటు అందిస్తోంది.

రూ. 13 కోట్లతో ఫిష్ మార్కెట్ల నిర్మాణం: నాలుగు ప్రాంతాల్లో రూ. 13 కోట్ల వ్యయంతో ఫిష్ మార్కెట్ల నిర్మాణాన్ని జీహెచ్‌ఎంసీ చేపట్టింది. కూకట్‌పల్లి, బేగంబజార్, నాచారం, చిలుకలగూడలో ఈ ఫిష్ మార్కెట్లను చేపట్టగా నాచారంలో ఫిష్ మార్కెట్ నిర్మాణం పురోగతిలో ఉండగా కూకట్‌పల్లి, బేగంబజార్, చిలుకలగూడలు టెండర్ స్థాయిలో ఉన్నాయి.

12గ్రామాలకు రూ. 4.61కోట్లతో త్రాగునీరు: గ్రేటర్ హైదరాబాద్లో ఉత్పత్తి అయ్యే చెత్తను తరలించే జవహర్ నగర్‌తో పాటు 12గ్రామాలకు సురక్షిత మంచినీటి సరఫరా అందించేందుకు రూ.4.61కోట్లను జీహెచ్‌ఎంసీ విడుదల చేసింది. వీటిలో రూ. 3.46కోట్లు మంచినీటి సరఫరాకు, రూ. 1.15 కోట్లు 200ఎంఎం వాటర్ సప్లై పైపు లైన్ల కు కేటాయించారు.

వ్యర్థాల శుద్ధికి రూ. 1.86కోట్లు : గత దశాబ్దంన్నర కాలంగా హైదరాబాద్‌లోని చెత్తను తరలించే జవహర్ నగర్ డంప్‌యార్డ్‌లో పేరుకున్న 6.50లక్షల టన్నుల చెత్త ద్వారా ప్రతి రోజు ఉత్పత్తి అయ్యే కాలుష్యభరితమైన ద్రవాలు (లీచెట్)లను శుద్ధిచేయడానికి రూ. 1.86కోట్ల వ్యయంతో ప్రత్యేకంగా ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేశాం. దీని ద్వారా పరిసర గ్రామాల్లోని చెరువులు, భూగర్భ జలాలు కాలుష్యబారిన పడకుండా ఉన్నాయి.

భవన నిర్మాణ వ్యర్థాల రీసైక్లింగ్ ప్లాంట్ల ఏర్పాటు: న్యూఢిల్లీ, నాగ్‌పూర్ నగరాల అనంతరం కేవలం హైదరాబాద్ నగరంలోనే భవన నిర్మాణ వ్యర్థాల రీసైక్లింగ్ ప్లాంట్లను రెండు ప్రాంతాల్లో ఏర్పాటు చేసే ప్రక్రియ పురోగతిలో ఉంది. నగరంలో తీవ్ర సమస్యగా మారిన భవన నిర్మాణ వ్యర్థాలను రీసైక్లింగ్ చేయడం ద్వారా ఇటుకలు, పేవర్ బ్లాక్లు, ఇసుక, కంకర విడిగా చేయడంతో పాటు నిర్మాణాలకు అవసరమయ్యే మెటీరియల్ తయారీ చేయడానికి ఫతుల్లాగూడ, జీడిమెట్లలో ఈ ప్లాంట్లు ఏర్పాటు కానున్నాయి.

ఈ లైబ్రరీల ఏర్పాటు: నగర ప్రజల్లో పఠనాసక్తిని రేకెత్తించడం, యువతకు పోటీ పరీక్షలకు కావాల్సిన సమాచారం అందించడానికి గాను కాలనీలు, కమ్యూనిటీ హాళ్లలో ఈ లైబ్రరీలను ఏర్పాటు చేసింది. ఈలైబ్రరీలో కంప్యూటర్లు, ఫర్నీచర్, పుస్తకాలు, పత్రికలను ఏర్పాటుచేసి సంబంధిత కాలనీల సంక్షేమ సంఘాలకు వీటి నిర్వహణా బాధ్యతలను అప్పగించారు. అందజేసేందుకు ప్రణాళికలు రూపొందించారు.

ఇ-ఆఫీస్ నిర్వహణ : జీహెచ్‌ఎంసీలో 2014 నవంబర్ 5వ తేదీన ప్రారంభించిన ఈ–ఆఫీస్ జాతీయ స్థాయిలో ఈ– గవర్నెన్స్ కార్యక్రమానికి ప్రధాన భాగస్వామిగా మారింది. జీహెచ్‌ఎంసీలోని అన్ని రకాల ఫైళ్లు ఎల్రక్టానిక్ రూపంలో నిర్వహించడం జరుగుతుంది. ప్రతి ఫైల్ మూమెంట్‌ను స్పష్టంగా తెలుసుకునే అవకాశం కూడా ఈ– ఆఫీస్ ద్వారా ప్రత్యేక వెసులుబాటు ఉంది.

స్మశాన వాటికల అభివృద్ధి: నగరంలోని 24 శ్మశానవాటికలను రూ. 24.13కోట్ల వ్యయంతో అభివృద్ధి చేపట్టడం జరిగింది. వీటిలో ఇప్పటికే పది పనులు పూర్తికాగా మరో 14 పురోగతిలో ఉన్నాయి.



ప్రభుత్వరంగ బ్యాంకింగ్ వ్యవస్థ బలోపేతానికి రంగంలోకి కేంద్రం

- నేడు ప్రతినిధులతో భేటీ కానున్న
- ఆర్థిక శాఖ ఇన్‌చార్జి మంత్రి పీయూష్ గోయల్

ఢిల్లీ: బ్యాంకింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించేందుకు సోమవారం పీఎస్‌బీ (ప్రభుత్వ రంగం బ్యాంకులు)లతో ఇన్‌చార్జి ఆర్థిక మంత్రి పీయూష్ గోయల్ సమావేశం కానున్నారు. సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతుండటం, మధ్యంతర బడ్జెట్‌కు కేవలం మూడు రోజుల ముందు ఈ సమావేశం జరుగుతుండటం ఇప్పుడు ప్రాధాన్యం సంతరించుకుంది. రోజంతా జరిగే ఈ సమావేశానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్ హాజరు కానున్నారు. ఎంఎస్ఎంఈ (మధ్య, సూక్ష్మ తరహా పరిశ్రమలు)లకు రుణాల మంజూరు, మొండి బకాయిల సమస్య, బ్యాంకుల ఆర్థిక పరిస్థితి వంటి అంశాలపై మంత్రి చర్చించనున్నారు. అంతే కాకుండా ప్రభుత్వ పథకాల అమలు తీరు, గడిచిన తొమ్మిది నెలల దేశ ఆర్థిక స్థితి గురించి సమీక్షించనున్నారు. ఖుత్వం తీసుకున్న చర్యల వల్ల పీఎస్‌బీలు మార్చి 2018 నాటికి రూ. 23,000 కోట్ల మొండి బకాయిలను రికవరీ చేయగలిగాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి అర్ధ భాగం ముగిసే సరికి రికార్డు స్థాయిలో రూ. 60,700 కోట్ల మొండి బకాయిలను వసూలు చేశాయి. అంతకు ముందు గోయల్ వంద రోజులపాటు ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు పంజాబ్ నేషనల్ బ్యాంకు నాన్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ సునీల్ మెహతా నేతృత్వంలో సమస్యాత్మకంగా పరిణమించిన బకాయిలను వేగంగా వసూలు చేసేందుకు ఉన్న మార్గాలను అన్వేషించేందుకు కమిటీని నియమించారు. అయితే ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ అనారోగ్యం తో అమెరికాలో చికిత్స పొందుతున్న కారణంగా పీయూష్ గోయల్ ఆర్థిక మంత్రిగా అదనపు బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే.

ఎయిర్‌టెల్ నుంచి మళ్లీ వచ్చేసిన రూ.100 ప్లాన్

ఢిల్లీ: దేశంలోని అతిపెద్ద టెలికం కంపెనీ అయిన భారతీ ఎయిర్‌టెల్ రూ.100, రూ.500 రీచార్జ్ ప్యాక్‌లను మళ్లీ తీసుకొచ్చింది. 28 రోజుల కాలపరిమితి కలిగిన ఈ ప్యాక్‌లకు లైఫ్‌టైమ్ యాక్టివేషన్ ఉంది. ఇప్పుడీ రెండు ప్యాక్‌లు అందుబాటులో ఉన్నాయి. అయితే, ఈ ప్యాక్‌లు దేశ వ్యాప్తంగా అందరికీ అందుబాటులో ఉన్నవీ లేనిదీ తెలియరాలేదు. రూ.100 ప్యాక్‌లో రూ.81.75 టాక్‌టైమ్ లభిస్తుంది. అవుట్ గోయింగ్ కాల్స్ కాలపరిమితి 28 రోజులు. రూ.500 రీచార్జ్ ప్యాక్‌లో రూ.420.73 టాక్ టైమ్ లభిస్తుంది. 28 రోజుల కాలపరిమితి, లైఫ్ టైమ్ యాక్టివేషన్ లభిస్తుంది.

స్పోర్ట్స



జాతి వివక్ష వ్యాఖ్యలపై ఐసీసీ సీరియస్

- పాక్ కెప్టెన్ సర్ఫరాజ్‌పై నాలుగు మ్యాచ్‌ల నిషేధం
- షోయబ్ మాలిక్‌కు కెప్టెన్సీని అప్పగించిన పీసీబీ

లండన్: సౌతాఫ్రికా క్రికెటర్ ఆండిలే ఫెహ్లుక్వాయోపై జాతి వివక్ష వ్యాఖ్యలు చేసిన పాకిస్థాన్ కెప్టెన్ సర్ఫరాజ్ అహ్మద్‌పై సస్పెన్షన్ వేటు పడింది. నాలుగు మ్యాచ్‌ల నిషేధం విధిస్తూ.. ఐసీసీ క్రమశిక్షణా సంఘం చర్యలు తీసుకుంది. ఈ నెల 19న దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో మ్యాచ్ సందర్భంగా.. ఆండిలే బ్యాటింగ్ చేస్తుండగా సర్ఫరాజ్ వివాదస్పద వ్యాఖ్యలు చేశాడు. "అరేయ్ నల్లోడా.. మీ అమ్మ ఎక్కడుంది.. నీకోసం ఏమని ప్రార్థించమన్నావు" అంటూ అభ్యంతరకర పదజాలాన్ని ఉపయోగించాడు. ఇదంతా స్టంప్స్ దగ్గరున్న మైక్‌లో రికార్డైంది. ఇవి బయటకు రావడంతో పెద్ద దుమారమే చెలరేగింది. తర్వాత తన తప్పు తెలుసుకున్న సర్ఫరాజ్ బహిరంగా క్షమాపణలు చెప్పాడు. దీన్ని సీరియస్‌గా తీసుకున్న ఐసీసీ.. సర్ఫరాజ్‌పై నాలుగు మ్యాచ్‌ల నిషేధం విధించింది. అయితే ఈ విషయాన్ని ఐసీసీ గోప్యంగా ఉంచింది. జోహన్నెస్‌బర్గ్‌లో జరుగుతున్న నాలుగో వన్డే టాస్ సందర్భంగా.. సర్ఫరాజ్ స్థానంలో షోయబ్ మాలిక్ రావడంతో అసలు విషయం బయటపడింది. సర్ఫరాజ్ స్థానంలో వికెట్ కీపర్‌గా రిజ్వానాని తీసుకున్నారు. దక్షిణాఫ్రికాతో జరుగుతున్న నాలుగు, ఐదు వన్డేలతోపాటు తొలి రెండు టీ20లకు సర్ఫరాజ్ దూరం కానున్నాడు.

- ఆస్ట్రేలియన్ ఓపెన్ విజేత జకోవిచ్
- ఏడోసారి టైటిల్ గెలుచుకున్న సెర్బియా స్టార్
- ఫెదరర్ రికార్డ్ గల్లంతు

జై..జై..జకోవిచ్



మెల్‌బోర్న్: సెర్బియా టాప్ సీడ్ జకోవిచ్ ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో తిరుగులేని ప్రదర్శనను కనబరిచాడు. ఏడోసారి ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్ గెలుచుకుని సంచలనం సృష్టించాడు. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో టాప్‌సీడ్ జకోవిచ్ 6–3, 6–2, 6–3 తేడాతో 2 వ సీడ్ రఫెల్ నాదల్‌ను మట్టికరిపించాడు.ఏకపక్షంగా సాగిన మ్యాచ్‌లో స్పెయిన్ బుల్ నాదల్‌ను వరుస సెట్లలో చిత్తుగా ఓడించాడు. 2 గంటల 4 నిమిషాల పాటు సాగిన మ్యాచ్‌లో జకోవిచ్, నాదల్‌పై ఆధిపత్యం ప్రదర్శించిన జకోవిచ్ ఈ విజయంతో తన కెరీర్‌లో 15వ గ్రాండ్‌స్లామ్ టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు.. గతంలో రోజర్ ఫెదరర్, రాయ్ ఎమర్సర్‌లు ఆరు టైటిల్స్ సాధించారు. ఈ రికార్డును అధిగమించి అత్యధికంగా ఏడు ఆస్ట్రేలియా ఓపెన్ పురుషుల సింగిల్స్ టైటిల్స్ గెలిచిన క్రీడాకారుడిగా రికార్డు సృష్టించాడు. మ్యాచ్ అనంతరం జకోవిచ్ మాట్లాడుతూ" నేను ఈ ఆస్ట్రేలియన్ ఓపెన్ కోసం 12 నెలలుగా ఎదురుచూశాను, గత ఏడాది తన మోచేతికి శస్త్రచికిత్స జరగడంతో వరల్డ్ టాప్ 20లో చోటు కోల్పోయాను, తిరిగి వింబుల్డన్, యుఎస్ ఓపెన్‌లు సాధించానని" ఆయన అన్నాడు. 2012లో జకోవిచ్, నాదల్ ఆస్ట్రేలియా ఓపెన్‌లో సుమారు 5 గంటల 53 నిమిషాల పాటు జరిగింది. ఇదే లాంగెస్ట్ మ్యాచ్‌గా రికార్డుల్లోకి ఎక్కింది. ఈ మ్యాచ్‌లో జకోవిచ్ విజయం సాధించాడు. ఆదివారం జరిగిన ఫైనల్స్‌లో మళ్లీ గతంలో లాగే మ్యాచ్ జరుగుతుందని అందరూ అభిప్రాయపడ్డారు. కానీ ఈ మ్యాచ్‌లో ఏకపక్షంగా జరిగింది. ఈ మ్యాచ్ ప్రారంభంలో నాదల్ ఆచితూచి ఆడడంతో జకోవిచ్ తన జోరును మరింత పెంచి ఆడాడు. జకోవిచ్ మొదటి నాలుగు సర్వీసులలో ఒక్క పాయింట్ కూడా కోల్పోలేదు. మొదటి సెట్ 36 నిమిషాల పాటు జరిగింది. రెండో సెట్‌లో కూడా జకోవిచ్ తనదైన జోరును కొనసాగించాడు. జకోవిచ్ సర్వీస్‌ను అడ్డుకునేందుకు నాదల్ చాలా ఇబ్బందులు



పడ్డాడు. 5–2తో జకోవిచ్ లీడ్‌లో ఉన్నప్పుడు నాదల్ సర్వీస్‌ను బ్రేక్ చేసి మూడు ఏస్‌లు సాధించాడు. ఈ సెట్‌లో నాదల్ అనవసర తప్పిదాలు జకోవిచ్‌కు కలిసొచ్చింది. మూడో గేమ్‌లో జకోవిచ్ 3–2తో లీడ్‌లో ఉండగా బ్రేక్ పాయింట్‌ను సాధించి నాదల్‌పై పైచేయి సాధించాడు. మ్యాచ్ మొత్తంలో జకోవిచ్ 28



పాయింట్లు సాధించగా నాదల్ 25 పాయింట్లు గెల్చుకున్నాడు. ఈ విజయంతో జకోవిచ్ వరుసగా మూడు గ్రాండ్‌స్లామ్ టైటిల్స్(వింబుల్డన్, యుఎస్, ఆస్ట్రేలియా ఓపెన్)లు గెలుపొందాడు. తదుపరి జరుగబోయే ఫ్రెంచ్ ఓపెన్‌కు సిద్ధం కానున్నాడు. ఈ టైటిల్ కూడా గెలిస్తే రెండుసార్లు నాలుగు మేజర్ టైటిల్స్ గెలిచిన ఆటగాడిగా రికార్డు సాధిస్తాడు. ఈ విజయంతో జకోవిచ్ 15వ గ్రాండ్‌స్లామ్ టైటిల్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ టైటిల్‌తో అమెరికా టెన్నిస్ దిగ్గజం పీట్ సంప్రాస్ (14)ను అధిగమించాడు. ఓవరాల్‌గా 15 గ్రాండ్‌స్లామ్ టైటిల్స్‌తో జకోవిచ్ మూడోస్థానంలో నిలిచాడు. జకోవిచ్ కంటే ముందు 17 గ్రాండ్‌స్లామ్ టైటిల్స్‌తో నాదల్ రెండో స్థానంలో, 20 గ్రాండ్‌స్లామ్ టైటిల్స్‌తో ఫెదరర్ మొదటి స్థానంలో కొనసాగుతున్నాడు.

జకార్తా: ఇండోనేసియా మాస్టర్స్ వరల్ సూపర్500 టోర్నమెంట్ విజేతగా భారత బ్యాడ్మింటన్ స్టార్ సైనా నెహ్వాల్ నిలిచింది. స్పెయిన్ షట్లర్ కరోలినా మారిన్‌తో ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో తలపడిన సైనా నెహ్వాల్.. గేమ్ ముగియకుండానే టైటిల్‌ని ఖాతాలో వేసుకుంది. ఆట ప్రారంభం నుంచి దూకుడు ప్రదర్శించిన కరోలినా.. సైనాపై ఆధిపత్యం ప్రదర్శించింది. ఓ దశలో 7–2తో ఆధిక్యంలో ఉన్న సమయంలో కరోలినా కాలికి గాయం అవడంతో తీవ్ర ఇబ్బందులకు గురయ్యింది. ప్రాథమిక చికిత్స అనంతరం మ్యాచ్ తిరిగి ప్రారంభించిన కరోలినా మరో రెండు పాయింట్లు సాధించన అనంతరం మరోసారి గాయం తిరగబెట్టడంతో ఫైనల్ పోరు నుంచి వైదొలుగుతున్నట్టు ప్రకటించింది. దీంతో టోర్నీ నిర్వాహకులు సైనా నెహ్వాల్‌కు ప్రకటించారు. ఈ టైటిల్ గెలవడంతో ఈ ఏడాది తొలి మాస్టర్స్ టైటిల్‌ను తన ఖాతాలో వేసుకుంది. మలేషియా మాస్టర్స్ సెమీఫైనల్లో సైనా.. కరోలినా చేతిలో ఓడిన విషయం తెలిసిందే. గతేడాది కూడా ఇండోనేసియా మాస్టర్స్ ఫైనల్ చేరిన సైనా తుది పోరులో ఓటమి చవిచూసింది. ఈ సందర్భంగా సైనా మాట్లాడుతూ.."ఈ ఏడాది మాకు చాలా ముఖ్యం. మారిన్ గట్టి పోటీనిచ్చింది. కానీ ఈ మ్యాచ్‌లో ఆమె విషయంలో జరిగింది నిజంగా దురదృష్టకరం. నేను ఇటీవలే గాయం నుంచి కొలుకున్నాను. ఇక్కడ మలేషియాలో ఈ టోర్నమెంట్లో సెమీఫైనల్స్, ఫైనల్స్ ఆడటం ఎంతో సంతోషంగా ఉంది. ఇక నా తర్వాతి టోర్నమెంట్ కోసం మరింత మెరుగ్గా సిద్ధమవుతున్నా. నాకు మద్దతుగా నిలిచిన ఫిజియోలకు, నా అభిమానులకు ధన్యవాదాలు" అని సైనా తెలిపింది.

సూపర్ సైనా..

- ఇండోనేషియా మాస్టర్స్ టోర్నీ విజేతగా సైనా నెహ్వాల్
- గాయం కారణంగా కరోలినా ఔట్
- ఈ ఏడాది తొలి టైటిల్‌ను ఖాతాలో వేసుకున్న సైనా





ఆస్ట్రేలియన్ ఓపెన్ డబుల్స్ హెర్బెట్, నికోలస్‌లదే...

మెల్‌బోర్న్: ఆస్ట్రేలియా ఓపెన్ పురుషుల డబుల్స్ విభాగంలో ఫ్రెంచ్ ద్వయం పైరీ హ్యూగ్స్ హెర్బెట్, నికోలస్ మాహట్‌లు డబుల్స్ టైటిల్‌ను కైవసం చేసుకున్నారు. ఆదివారం జరిగిన డబుల్స్ ఫైనల్స్‌లో 2017 ఛాంపియన్స్ ఫిన్ హెన్రీ కొటినెన్, జాన్ పీర్స్‌ను ఫ్రెంచ్ ద్వయం 6–4, 7–6 ఓడించారు. గంట 38 నిమిషాల పాటు సాగిన ఈ మ్యాచ్ పూర్తి ఏకపక్షంగా సాగింది. హెర్బెట్, నికోలస్‌లు మ్యాచ్ మొత్తం ఆధిపత్యం సాధించారు. ఈ డబుల్స్ ద్వయం యుఎస్ ఓపెన్, వింబుల్డన్, ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్స్ గతంలో సాధించారు. ఈ సంవత్సరం ప్రారంభంలో ఫ్రెంచ్ ద్వయం తొలి టైటిల్‌ను గెలుచుకున్నారు. తొలి సెట్‌లో 4–4 పాయింట్లతో సమంగా ఉన్నప్పుడు హెర్బెట్ , కొటినెన్ సర్వీస్‌ను బ్రేక్ చేశాడు. రెండో సెట్‌లో హెర్బెట్, మహట్‌లు మ్యాచ్‌లో పైచేయి సాధించి వరుస సెట్లను గెలుపొందారు.



Printed and Published By Chilappagari Laxmi Rajam, on behalf of Intercontinental Publications Private Limited, Printed at Intercontinental Publications Private Limited, Survey No .713/P, Dundigal Grama Panchayat, Qutubullapur Mandal, Medchal - Malkajgiri District 500043, Published at Plot No. 1267/A, Road No. 63/A, Jubilee Hills, HYDERABAD-500033, Telangana State. Editor: Chilappagari Laxmi Rajam, RNI NO: TELTEL /2018/75203, Ph: +91 40 2355 6603, Fax No. +91 4023556604, Toll Free: 1800 599 3399.